VISALAANDHRA, VIJAYAWADA-4, Phone 376 • • • Regd No. H-203

విశాలాంధ్ర

సంపుటి 14 సంచిక 282 | విజయవాడ • 29-12-1964 మంగళవారం | 6 పేజీలు 8 పై.

విశాలాంధ్ర
చందా వివరాలు

	ఏజెంటు ద్వారా	పోస్టు ద్వారా
సంవత్సరం	రు. 31 00	రు. 34 00
ఆరు మాసాలు	15: 50	17·00
మూడు మాసాలు	7 75	8.50
ఒక మాసం	2: 65	2 90

కృష్ణలంకలో అగ్నిప్రమాదం

4 యిండ్లు పరుశురామ ప్రీతి

విజయవాడ, డిసెంబరు 28

కృష్ణలంక నాయుడిపేటలో ఈ రోజు మధ్యాహ్నం 2 గంటల సమయంలో అగ్ని ప్రమాదం జరిగి నాల్గు యిండ్లు కాలిపోయాయి. ఒక గేదె కాలిపోయింది.

'కమ్యూనిస్టుపార్టీ ప్రతిష్ట మంటగల్పడానికి విచ్ఛిన్నకులల్లిన కథ'

"డాంగే లేఖల"నబడే వాటిపై పార్టీ సప్తమ మహాసభ ఆమోదించిన తీర్మాన పాఠం

డాంగే సుదీర్ఘరాజకీయ జీవితం నిష్కళంకమైనదని స్పష్టీకరణ

బొంబాయి, డిసెంబరు 27

భారత కమ్యూనిస్టు పార్టీ అధ్యక్షులు శ్రీ ఎస్. ఎ. డాంగేను వ్యక్తిగతంగాను, తద్వారా కమ్యూనిస్టుపార్టీ పేరు ప్రతిష్ఠలను దెబ్బతీయాలన్న దురుద్ధేశంతో పార్టీ విచ్ఛిన్నకులముతా ప్రచారం చేసిన "డాంగే లేఖలు" అనబడేవి యథార్థమైనవికావని వ్యక్తంచేసే ఈ క్రింది తీర్మానాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ సప్తమ మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించింది:

డాంగే 'లేఖల'పై జాతీయసమితి నియమించిన కమిషన్ సమర్పించిన మెజారిటీ, మైనారిటీ వివేదికలను మహాసభ ప్రతినిధులు క్షుణ్ణంగా చర్చించిన అనంతరం పార్టీ జాతీయ సమితి ప్రవేశపెట్టి తీర్మానాన్ని పార్టీ మహాసభ ఏకగ్రీవంగా ధృవీకరించింది.

(దీనికి సంబంధించివార్తను సంగ్రహంగా 'విశాలాంధ్ర'లో రోజుకనే ప్రకటించాము. ఇప్పుడు ఆ తీర్మానం పూర్తిపాఠాన్ని ప్రచురిస్తున్నాము—సం.)

తీర్మాన పాఠం:

1964 మార్చిలో మన పార్టీని చీల్చడానికి సంకల్పించిన విచ్ఛిన్నకులు జాతీయ దారిద్ర్య క్షత్రాలు, భాండాగారాన్ని గాలించి, త్రవ్వి తీసిన "డాంగే లేఖలు" అనబడేవాటిని ఆధారం చేసుకొని, పెద్ద ఎత్తున దుష్ప్రచారం సాగించారు. కామ్రేడ్ ఎస్. ఎ. డాంగే బ్రిటిష్ గూఢచారి లేక ఏజెంట్ అని సూచిస్తూ ఆ లేఖలను "కరెంట్" పత్రికలో ప్రచురించారు.

1964 నవంబర్ 10 వ తేదీన జాతీయ సమితి పార్టీ జాతీయసమితి ఈ ఆరోపణను తీవ్రంగా ఖండించింది. "ఆ లేఖలు నిజమైనవని నిరూపించడానికి తగిన ప్రాథమికాధారాలు కూడా లేవు" అని జాతీయసమితి నాడు తన అభిప్రాయాన్ని వ్యక్తంచేసింది.

అయినప్పటికీ, ఈ "లేఖల" పూర్వాపరాలను విపులంగా పరిశీలించడానికి, అసలు అవి ఎలా బయటపడ్డాయి, ఎవరు వీటిని బయటపడవేయడానికి సంచిపెట్టారు, మున్నగు అంశాలతో సహా ఈ వ్యవహారానికి సంబంధించిన సకల వివరాలను సమగ్రంగా పరిశీలించే నిమిత్తం ఒక కమిషన్ ను నియమించాలని నిర్ణయించింది. ఆ సంఘం తన వివేదికను నెలరోజులలోగా జాతీయ సమితికి సమర్పించాలనికూడా ఆదేశించింది.

కామ్రేడ్స్ ఎస్. వి. ఘాటే; జి. అధికారి; సి. రాజేశ్వరరావు, భూపేష్‌గుప్తా, అచ్యుత మీనన్, సోహన్‌సింగ్‌జోష్, హరేకృష్ణ ముఖర్జీలతో ఆ సంఘాన్ని జాతీయ సమితి నియమించింది.

ఆ సంఘం సకల విషయాలను—ఆ "లేఖల" రూపురేఖలు, వాటిలోని అంశాలు, కైరీ, ఆ లేఖలలో కన్పించే తేదీలు, ఆ లేఖలు కింద తగిన విధంగా, తప్పుడు పద్ధతులలో ఏ విధంగా బయటపెట్టబడినవీ, వివరకర కార్యకర్తలను అప్రతిష్ఠ పాల్జేయడానికి ఆ రోజుల్లో పోర్టర్ లంకు పెట్టింది పేరు అయిన బ్రిటిష్ పోలీసులు అవలంబించిన పద్ధతులు, సరిగ్గా ఆ సమయంలోను, అటు తరువాత కామ్రేడ్ డాంగే రాజకీయ కార్యకలాపాల చరిత్ర వంటి సకల విషయాలను సాకల్యంగా పరిశీలించింది. సత్యమైన అభిప్రాయాన్నిస్తుందని పరిశీలించింది.

ఆ సంఘం తన పరిశీలనలో కేవలం అంశాలను 1964 డిసెంబరు 15 న జరిగిన జాతీయ సమితికి వివేదించింది. ఈ వ్యవహారాన్ని దర్యాప్తు చేయడంలో అనేక చిక్కులు ఎదుర్కొనవలసి రావటంకల్లను, జాతీయ దారిద్ర్య క్షత్రాల భాండాగారంలోని క్షత్రాలను పరిశీలించడానికి అవకాశం లభించకపోవడం వల్లను ఆ సంఘం తన వివేదికను అంతకంటే ముందు సిద్ధం చేయలేక పోయింది.

ఈ కమిటీ వివేదిక ఏకగ్రీవమైనదికాదు. అయిదుగురు సభ్యులు— కామ్రేడ్స్ ఎస్. వి. ఘాటే, జి. అధికారి, సి. రాజేశ్వరరావు, అచ్యుతమీనన్, హరేకృష్ణ ముఖర్జీ— సంతకాలతో మెజారిటీ వివేదిక, కామ్రేడ్స్ భూపేష్‌గుప్తా, సోహన్‌సింగ్ జోష్ సంతకాలతో మైనారిటీ వివేదిక అని రెండు వివేదికలు వెలువడ్డాయి.

(మిగతా 5 వ పేజీలో)

అశ్వాన్ డాం నిర్మాణానికి పూర్తి సహకారం

సోవియట్ పునరుద్ఘాటన

కైరో, డిసెంబరు 27

నిర్ణయించిన కార్యక్రమానుసారం అశ్వాన్ డాం నిర్మాణానికి సోవియట్ చేసిన వాగ్దానాలన్నీ నెరవేర్చుతామని సోవియట్ ఉప ప్రధాని అలెగ్జాండర్ షెలిపిన్ నేడిక్కడ చెప్పారు.

సోవియట్ యూనియన్, ఐక్యఅరబ్ రిపబ్లిక్‌ల మధ్య ఆర్థిక, సాంస్కృతిక సంబంధాలపై ఐక్యఅరబ్ రిపబ్లిక్ జాతీయ శాసనసభలో ఆయన ప్రసంగిస్తూగా పై విధంగా చెప్పారు.

ఐక్య అరబ్ రిపబ్లిక్‌లో వర్ధిల్లుతున్న సోవియట్ ప్రతినిధివర్గానికి షెలిపిన్ నాయకత్వం వహించారు.

గత సెప్టెంబరులో మాస్కోలో ఉభయ దేశాలమధ్య జరిగిన మూడు ఒప్పందాలను జాతీయ శాసనసభ ఆమోదించింది. ఈజిప్టులోని 207,000 ఎకరాలను సాగులోకి తీసుకురావడం పైన ఒకటి, వ్యవసాయ పనిముట్లను సోవియట్ సహకరించడంపైన మరొకటి సాంకేతిక, ఆర్థిక సహకారంపై వేరొకటి మొత్తం మూడు ఒప్పందాలు జరిగాయి.

విద్యారంగంలో ఉన్నత ప్రమాణాల సాధన

ఉపాధ్యాయులపై ఆధారపడి వుందని జకీర్ హుస్సేన్

అహమ్మద్‌నగర్, డిసెంబరు 27

విద్యలో ఉన్నత ప్రమాణాలను సాధించడం ఉపాధ్యాయులపై ఆధారపడి వుందని, ఆకర్షణ తమిళ భవనాలు, ప్రయోగశాలలు, గ్రంథాలయాలకన్నా ఉన్నత విద్యావంతులు, విద్యా నేపథ్యంగల అనర్హత విద్యారంగంలో ఉన్నత ప్రమాణాల సాధనకు మిక్కిలి ఉపయోగకరమని ఉపరాష్ట్రపతి డా॥ జకీర్ హుస్సేన్ నేడిక్కడ అన్నారు.

అహమ్మద్‌నగర్ విద్యాసంస్థ 76 వ వార్షికోత్సవ సందర్భంలో ఏర్పాటు చేయబడిన బహిరంగసభలో డా॥ జకీర్ హుస్సేన్ ప్రసంగించారు.

గొప్ప వంతెనలు, విశాల సమిపార్శ్వనలో పటిష్ఠులైనవారు ఉపాధ్యాయులుగా రాణించగలరని చెప్పలేము. ఉపాధ్యాయుడుగా రాణించాలంటే విద్యార్థులపట్ల ప్రేమాభిమానాలు దాలా అవసరం అని ఆయన అన్నారు.



(జనయుగం బొమ్మల్లో)

లీగ్‌తో పొత్తులేకుండా కేరళలో ఐక్యసంఘటన అసాధ్యమట!

కమ్యూనిస్టు పార్టీ తీర్మానంపై శ్రీ నంబూద్రిపాద్ వ్యాఖ్య

కోయంబత్తూరు, డిసెంబరు 28

ముస్లిమ్‌లీగ్‌తో ఎన్నికల పొత్తుకు అవకాశం లేకపోయినట్లయితే కేరళలో వామపక్ష ఐక్య సంఘటన ఏర్పడడం అనేది ఉండదు అని, పోటీ కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ ఇ యమ్. యస్. నంబూద్రిపాద్ గత రాత్రి ఇక్కడ తేల్చేశారు.

కేరళలో మధ్యంతర ఎన్నికల్లో పోటీ చేసేందుకు బలమయిన వామపక్ష ఐక్య సంఘటనను ఏర్పరచేందుకు కమ్యూనిస్టుపార్టీ నిర్ణయించుకున్నదని భారత కమ్యూనిస్టు పార్టీ సప్తమ మహాసభచేసిన తీర్మానంపై వ్యాఖ్యానిస్తూ ఆయన పై విషయం తేల్చేశారు. వామపక్ష ఐక్యసంఘటన ఏర్పాటుకు ఇంతవరకు అవరోధంగాఉన్న ఆసంగతి సమస్యకు ఈ తీర్మానంపరిష్కారాన్ని చూపనలేదని, ఆయన కోయంబత్తూరులో పత్రికావిలేకరులతో ప్రసంగిస్తూ వ్యాఖ్యానించారు.

"కమ్యూనిస్టుపార్టీ, ముస్లింలీగ్‌లు బలవరచే ఇండిపెండెంట్ అభ్యర్థులను నిలబెట్టడమనే సంఘటన ఏర్పడడం అనేది ఉండదన్నమాటే" అని ఆయన వివరించారు.

మహారాష్ట్ర శాసన మండలి సభ్యుని ఆకస్మిక మృతి

బొంబాయి, డిసెంబరు 28

మహారాష్ట్ర శాసనమండలి సభ్యుడు శ్రీ యమ్. వరేకర్ గతరాత్రి గుండెపోటువల్ల మరణించారు, ఆయన వయస్సు 58 సంవత్సరాలు.

నేడాయన అంత్యక్రియలకు మహారాష్ట్ర ఆరోగ్యమంత్రి శాసనమండలి డిప్యూటీ స్పీకర్ శ్రీ వి. యన్ దేశాయి బొంబాయి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ వి. తిలీజీ తదితరులు హాజరయ్యారు.

జనవరి 2 న తేలిపోతుందట

కోయంబత్తూరు, డిసెంబరు 27

కేరళలో జరిగే ఎన్నికలలో వామపక్షం ఐక్యసంఘటన ఏర్పడేదీ లేనిదీ జనవరి 2 వ తేదీన క్విలన్‌లో జరిగే సమావేశంలో తేలిపోతుందని పోటీ కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ ఇ యమ్. యస్. నంబూద్రిపాద్ వైశ్యాఖ్య చేయడానికి ముందు ఒక ప్రకటనచేస్తూ తెలిపారు.

ఎన్నికలలో విజయం సాధించడానికి వామపక్షం ఐక్యసంఘటన ఏర్పడడం, ఆ ఐక్య సంఘటన సంయుక్త సోషలిస్టుపార్టీతోను, ముస్లింలీగ్‌తోను ఎన్నికల సర్దుబాట్లు చేసుకొనడం అవసరమని తాను భావిస్తున్నట్టు ఆయన తెలిపారు.

నల్లవారిపట్ల జాతివివక్ష

మానవహక్కుల సంఘం హెచ్చరిక

న్యూయార్క్, డిసెంబరు 28

నీగ్రో ప్రయాణీకులను తమ టాక్సీలలో తీసుకుపోవడానికి డ్రైవర్లు అభ్యంతరం చెప్పడం తగదని స్థానిక మానవ హక్కుల సంఘం నిన్న ఒక ప్రకటన చేసింది. తెల్లజాతి టాక్సీ డ్రైవర్ల సంస్థ యీ మధ్యనే "నల్లవారిని తమ కార్లలో తీసుకొని వెళ్ళలన్నా, వారి పేరల గుండా వెళ్ళాలన్నా తమకు భయంగా వుంటున్నద"ని ఒక ప్రకటన చేసింది.

అల్జీరియాలో జరిపర్యాల కారణంగా ముగ్గురు చనిపోయారని, 20 మంది గాయపడ్డారని అల్జీర్స్ రేడియో ప్రకటించింది.

ధనుష్కోటి వద్ద 800 మంది మరణం

ఒక గ్రామం పూర్తిగా సముద్రం పాలైందని మద్రాసు శాసనసభ్యుని ప్రకటన

మద్రాసు, డిసెంబరు 27

మొన్న బుధవారంనాడు సంభవించిన తుఫాను వీభత్సంలో, రైలు ప్రమాదంతో సహా, ధనుష్కోటి వద్ద 800 మంది మరణించారని అనధికార వర్గాల ద్వారా తెలుస్తున్నది.

ధనుష్కోటివద్ద జలదిగ్బంధంలో చిక్కుకొని విరాశయులైన తుఫాను బాధితులలో ఇంకను మిగిలిన సుమారు 500 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించటం రేపటితో పూర్తి అవుతుంది.

రామేశ్వర వద్ద, ధనుష్కోటివద్ద సముద్ర జలాలమధ్య చిక్కుకొన్న సుమారు మూడువేల మందిని, మగ్గర్, శారద నౌకలు మండపంవద్ద ఏర్పాటుజేసిన శిబిరాలకు తరలిస్తున్నవి. దీని ఇంతవరకు 1,00 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించాయి.

మగ్గర్‌నౌక కామన్ నేడిక్కడికి పంపించిన ఒక వార్తలో ధనుష్కోటి నుండి ఇంకను సుమారు 500 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించవలసి వుందని, ఈ తరలింపు కార్యక్రమం రేపటితో పూర్తికావచ్చునని తెలిపారు.

భారత నౌక 'గురదా' ఇంతవరకు 530 మందిని రక్షించి, సురక్షిత ప్రాంతాలకు చేర్చినట్లు ఇక్కడకు వర్తమానం అందింది.

ఈ సహాయ కార్యక్రమాలలో పాల్గొనటానికి మద్రాసునుండి మరొక నౌక వెళ్ళటం జరిగింది.

ధనుష్కోటివద్ద జలదిగ్బంధంలో చిక్కుకొన్న సుమారు మూడువేలమందిలో మరణించగా మిగిలినవారిలో చాలా హెచ్చుమందిని పాంబన్ వద్దకు తరలించారు. మరికొందరిని పడవలలో మండపంవద్ద ఏర్పాటు జేసిన శిబిరాలకు చేర్చారు. పాంబన్ వద్దకు చేర్చిన వారిని నౌకలలో మండపంవద్దకు తరలిస్తారు.

హెలికాప్టర్లద్వారా వైద్య సహాయాన్ని, మందులను, మందినీటిని, ఆహార పదార్థాలను సప్లయిచేస్తున్నారు.

మదురై నుండి 30 మంది వైద్యులు ధనుష్కోటికి వెళ్ళారు. ఇంతవరకు ఇక్కడి అంటువ్యాధులు మాత్రం పోకినట్లు సూచనలు లేవు.

గాలులు కొంత తీవ్రంగా వీస్తున్న కారణంగా తరలింపు కార్యక్రమంలో పాల్గొంటున్న నౌకలకు కొద్దిగా ఇబ్బందిగా వుందని, కాని పరిస్థితి పూర్తి అదుపులో వుందని తెలుస్తున్నది.

తుఫాను వీభత్సానికి గురయిన రామేశ్వరం దీవిని పర్యవేక్షించటానికి కేంద్ర ఆర్థికశాఖ మంత్రి శ్రీ కృష్ణమాచారి నేటి మధ్యాహ్నం ఢిల్లీనుండి ఇక్కడకు వచ్చారు. రేపటి ఉదయం ఇక్కడనుండి విమానంలో మదురైవెళ్ళి అక్కడి నుండి హెలికాప్టర్‌లో బయల్దేరి రామేశ్వరం దీవిపై పర్యటించి అక్కడ తుఫానుకు గురైన ప్రాంతాలను పరిశీలిస్తారు.

వీరితో మద్రాసు విమానాశ్రయంలో తుఫానుకు గురయిన ప్రాంతాలకు కేంద్రంచేయదగు సహాయం విషయమై చర్చించగా, తుఫాను వీభత్సానికి గురయిన ప్రాంతానికి చేయదగు సహాయాన్ని నిర్ణయించే ముందు ఆ ప్రాంతాన్ని తాను పరిశీలించాలని, కావలసిన సహాయాన్ని కేంద్రం అందిస్తుందని శ్రీ కృష్ణమాచారి అన్నారు.

ఇంతవరకు మద్రాసు ప్రభుత్వానికి విరాళాలద్వారా 1,05,000 రూపాయలు అందాయి. 'బొంబాయిప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు తుఫాను బాధితుల సహాయార్థం ఐదువేల రూపాయిలను విరాళంగా పంపారు.

రామేశ్వరంవద్ద సంభవించిన తుఫాను వీభత్సంలో మరణించడమో లేక జాడ తెలియకుండా ఉప్పెనలో కొట్టుకొని పోవడమో జరిగిన వారి యొక్క మొట్టమొదటి లిస్టును, అధికార పూర్వకంగా పోలీసు డిప్యూటీ ఇన్‌స్పెక్టరు జనరల్ నేడిక్కడ విడుదల చేశారు.

ఈ లిస్టులో అధికార్లు వారి కుటుంబాలకు చెందిన వారియొక్క 48 మంది పేర్లు, ఇతరుల 57 పేర్లు గలవు.

ధనుష్కోటి వద్ద ప్రసిద్ధ స్నానాలరేవు బస చేసుకొని పాంబన్ బుధవారం నాటి తుఫానులో పూర్తిగా దెబ్బతింది. అక్కడ 41 మంది మరణించటమో, జాడ తెలియకుండా పోవటమో ఉప్పెనలో కొట్టుకు పోవటమో, జరిగింది.

ఈవాళ ప్రకటించిన లిస్టులోని వారందరు దక్షిణ ప్రాంత భారతీయులేఅని తెలుస్తున్నది.

ధనుష్కోటివద్ద 800 మంది మృతి

మొన్న బుధవారంనాడు సంభవించిన తుఫాను వీభత్సంలో రైలు ప్రమాదంలో మరణించినవారితోసహా ధనుష్కోటివద్ద 800 వరకు మరణించారని రామేశ్వరంద్వీపంలో పర్యటించివచ్చిన శ్రీ ఆర్. వి. స్వామినాథన్ (ఎం. ఎల్. ఏ.) మదురైలో నేడు మాట్లాడుతూ తెలిపారు.

బుధవారంనాటి ఉప్పెనలో పాంబన్ రేవ్వే వంతెన సముద్రంలో కొట్టుకొని పోయింది. ఆ సమయంలో ఆ వంతెనపై పోతున్న రైలుకూడా దానిలో ప్రయాణం జేస్తున్న ప్రయాణీకులతోసహా సముద్రం పాలయింది

దీనిలో సుమారు 300 మంది ప్రయాణం జేస్తున్నారని వీరు తెలిపారు.

గ్రామం మొత్తం సముద్రంపాలు 300 మంది మరణం

ధనుష్కోటికి సమీపంలోగల ఒక

(మిగతా 5 వ పేజీలో)

1500 మంది సింహళం జాలర్ల మృతదేహాలు

ధనుష్కోటి తీరానికి కొట్టుకొని పోయాయని సింహళం అధికారుల ప్రకటన

కొలంబో, డిసెంబరు 27

బుధవారంనాడు సంభవించిన తుఫాను వీభత్సంలో అనువులు బాసి ధనుష్కోటి తీరానికి 1500 మంది జాలర్ల మృతదేహాలు కొట్టుకొని పోయాయని సింహళ ప్రభుత్వ అధికారవర్గాలు తెలియజేస్తున్నాయి.

అయితే వీరిలో సింహళ దేశస్తులు ఎందరనే విషయం స్పష్టంగా చెప్పలేమని మృతదేహాలను గుర్తు పట్టటానికి అధికారులను పంపిస్తున్నామని వీరు చెప్పారు.

ఈ తుఫానులో సింహళ దేశం లోని ఒక జాఫ్నా జిల్లాలోనే కనీసం 300 మంది జాలర్లు మరణించటం, 5000 ఇళ్ళు పూర్తిగా నేలమట్టం కావటం జరిగింది.

జాఫ్నా సమీపంలోగల మేలిడ్ లో నివసించేవారందరూ మొత్తంగా సముద్రంలో మునిగిపోయి వుండవచ్చునని వారిజాడ తెలియటంలేదని ఇక్కడకు చేరినవార్తలు తెలుపుతున్నాయి.

మన్నార్ ప్రాంతానికి మిగతా సింహళ దేశంతోగల సంబంధాలన్నీ పూర్తిగా తెగిపోయాయి.

ఇక్కడి చిక్కుబడిన తుఫాను బాధితులకు ఆహార పదార్థాలను మంచి నీటిని విమానాల ద్వారా సప్లయి చేస్తున్నారు. ఈ సహాయ కార్యక్రమాలకు నౌకలనుకూడా ఉపయోగిస్తున్నారు.

తుఫాను వీభత్సంలో ఎందరు గాయపడింది ఇంతవరకు ఇచ్చితమైన వివరాలు తెలియలేదని, మరణించినవారు వెయ్యిమందికి పైగా వుంటారని కొలంబో పత్రికలు ప్రకటించాయి.

జాలర్ల మృతదేహాలతో సింహళానికి పడవలరాక

ఉప్పెనలో అనువులుబాసి, ధనుష్కోటి తీరానికి కొట్టుకొని పోయిన వారిలో వందమంది సింహళం జాలర్ల మృతదేహాలను తీసుకొని, కొన్ని పడవలు సింహళ తీరానికి నేడు చేరాయి.

తుఫానుకు గురైన ప్రాంతాలలో సహాయ కార్యక్రమాలు చురుకుగా సాగుతున్నాయి.

ఆహారపదార్థాలను, మందులను, మంచినీటిని తీసుకొని 'గజదాహం' అనే మరొక నౌక మన్నార్ ప్రాంతానికి బయల్దేరింది. మిగతా దేశంతో సంబంధంలేని ఈ మన్నార్ ప్రాంతంలోని తుఫాను బాధితులకు విమానాల ద్వారా పైనుండి ఆహార పదార్థాలను అందజేస్తున్నారు.

అక్కో, డిసెంబర్ 28

గర్వాల్‌జిల్లాలోని గుప్కాల్ సమీపంలో నిన్న ఒక ప్రయాణీకుల బస్సు ప్రమాదానికి గురైంది. ఆ బస్సుయోర్డు ఏదుగుండి ప్రమాదవశాత్తు ప్రక్కనేవున్న ఒక పెద్ద అగడ్తలోకి దొర్లిపోయింది.

పార్టీ కేంద్ర కార్యవర్గంలో ఆంధ్ర ప్రతినిధులు

శ్రీ నీలం రాజశేఖరరెడ్డి

శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ

కమ్యూనిస్టు పార్టీ కొత్త కార్యవర్గం

బొంబాయి, డిసెంబరు 27

భారత కమ్యూనిస్టుపార్టీ కొత్త, జాతీయసమితి నిన్న 25 మంది సభ్యులతో కూడిన కేంద్ర కార్యవర్గాన్ని ఎన్నుకొన్నది.

కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షి, కార్యదర్శులుగా శ్రీయుతులు డాంగే, రాజేశ్వరరావుగార్లను, కాకిడ్డరితోపాటు మరొక ఏడుగురు సభ్యులతో కార్యదర్శి వర్గాన్ని జాతీయ సమితి ఎన్నుకొన్నదన్న వార్తను 'విశాలాంధ్ర' నిన్ననే ప్రకటించిన సంగతి పాఠకులకు విదితమే.

భారత కమ్యూనిస్టు పార్టీ కొత్త జాతీయ సమితి ఈ నెల 24, 25, 28 తేదీలలో బొంబాయిలో జరిగింది. పార్టీ కేంద్ర కార్యవర్గానికి ఎన్నికైన 25 మంది సభ్యులు:

సర్వశ్రీ ఎస్. ఏ. డాంగే, దండ్ర రాజేశ్వరరావు, జి. అధికారి, యమ్.ఎస్.గోవిందన్‌నాయర్, రమేష్‌చంద్ర, డాక్టరు తెడ్, ఎ. అహ్మద్, యోగేంద్రశర్మ, భూపేష్‌గుప్తా, నీలం రాజశేఖరరెడ్డి, కె. దామోదరన్, రామకృష్ణపాటి, శివానీసేన్, పణికోరా, అవతార్‌సింగ్ మల్‌హోత్రా, సోహన్‌సింగ్‌జోష్, హెచ్. కె. న్యాన్, ఎస్. జి. సర్దేశాయ్, ఎస్. కె. కృష్ణన్, తమ్మారెడ్డి సత్యనారాయణ, మనలి కందస్వామి, వానుదేవన్ నాయర్, ఇంద్రజిత్‌గుప్తా, ఇంద్రదీవ్ సిన్హా, కాళేశ్వర్‌కుర్రా, బి. కె. గుప్తా

వీరిలో అయిదు కొత్తగా కార్యవర్గానికి ఎన్నికైనారు.

చాంగ్ ముఠాపట్ల స్వతంత్ర, జనసంఘాల మోజు

న్యూఢిల్లీ, డిసెంబరు 27

చాంగ్-కై-షేక్ ప్రభుత్వాన్ని భారత ప్రభుత్వం ఇంకా గుర్తించనందుకు స్వతంత్ర పార్టీ, జనసంఘ పార్లమెంటు సభ్యులు కొందరు తమ విచారాన్ని వ్యక్తం చేశారు.

భారత ప్రభుత్వం 'తమ పాత తప్పును విచారాన్నీ అంటిపెట్టుకొని ఉన్నదని' పాకిస్థాన్‌తో దౌత్య సంబంధాలు నెలకొల్పుకోటానికి భారత ప్రభుత్వం నిరాకరిస్తున్నదని ఆక్షేపం వెలిబుచ్చుతూ శ్రీ దయాళ్‌బాబేల్, లాల్ జగన్ నారాయణ్‌లు ఒక ప్రకటన కావించారు.

నవచైనా-భారత వివాదంవల్ల తైవాన్ ప్రజలు ఎంతో 'సానుభూతిని' ఒలక పోస్తున్నారని, అట్టివారితో స్నేహసంబంధాలు ఏర్పరచుకోవడంలో భారత ప్రభుత్వం పెద్ద అడ్డంకిగా తయారైందని వీరు పత్రికలవారితో అన్నారు.

ఇటీవల తైవాన్ రాజధాని నగరమైన తైపేలో సమావేశమైన 23 నుండి 29 వరకు జరిగిన కమ్యూనిస్టు వ్యతిరేక ఆసియా వారుల 10 వ వార్షికసమావేశానికి హాజరైన భారతీయ ప్రతినిధివర్గంలోని ఆయిదుగురిలో వీరిద్దరు కూడా వున్నారు. వీరిద్దరితో పాటు, ఒరిస్సా స్వతంత్రపార్టీ శాసనసభ సభ్యుడు శ్రీ బి. కే. దేవ్, రిపబ్లిక్ హిందూమహాసభ కార్యదర్శి శ్రీ డి. దేశపాండే, కమ్యూనిస్టు వ్యతిరేక సంఘంలో భారతదేశ విభాగానికి స్థానికుడు, కన్వీనరు అయిన శ్రీ రామ్ స్వరూప్‌జాకూడా వున్నారు

కాలిఫోర్నియా వరదల్లో 44 గురు మరణం

సాన్‌ఫ్రాన్సిస్కో, డిసెంబరు 2

గత వారంలో వర్షమోత్తర అమెరికాలో వచ్చిన వరదల వారవరి కాలిఫోర్నియాలో 44 గురు మరణించారని, 17 వేల కుటుంబాలు నిర్వాసితులయ్యారని నేడొక అధికార ప్రకటన వెలువడింది.

వరదవల్ల కలిగినష్టం 10.000 లక్షల డాలర్లవరకూ ఉంటుందని అంచనా.

వరద సమయంలో మెరక ప్రాంతాలకు తరలిపోయిన కాలిఫోర్నియా నివాసులు తిరిగి ఇప్పుడు తమ ఇండ్లకువచ్చి చూచుకుంటే అక్కడ కొన్ని అవశేషాలు మాత్రమే మిగిలి వున్నాయి. ఒక లోయలో 20 ఇండ్లు అసలు అనవాలు లేకుండా పోయాయి.

అనేకరోడ్లు, వంతెనలు పెట్రోల్, విద్యుత్ స్థంభాలు కొట్టుకుపోయాయి.

ఇంకా 32 సైనిక హెలికాప్టర్లు వరద బాధితులకు ఆహారం, రగ్గులు, దుప్పట్లు, సప్లయిచేసేకార్యక్రమంలోనిమగ్నమైవున్నాయి

వరద బాధితుల సహాయ కార్యక్రమంలో పాల్గొంటున్న రెండు హెలికాప్టర్లు కూలి ఒక చోట 11 మంది మరణించారు.

ఇదిగాక నిన్న మరొకటి కాలిఫోర్నియా తీరాల్లో కూలింది.

విశాలాంధ్ర

అమెరికా కవ్వింపు చర్యలు

చైనా సముద్రతీరంలో అణ్వాయుధవాహక జలాంతర్గామిని పంపడంద్వారా అమెరికా ప్రాచ్య ఖండంలో ఉద్రిక్త వాతావరణాన్ని సృష్టించుతోంది ఈ జలాంతర్గామిక 16 మిసైలీలను అమర్చినట్లూ, 1800 మైళ్ళదూరం వరకు దెబ్బతీయగల శక్తి ఆ మిసైలీకి ఉన్నట్లూ అమెరికా రక్షణశాఖ ప్రతినిధి తెలియజేశాడు ఇంతేగాక, త్వరలో 2800 మైళ్ళ దూరాన ఉన్న వాటిపై దెబ్బతీసే పాటవంగల మిసైలీలను తర్వాత మాట్కుతామనికూడా ఆ ప్రతినిధి కుష్టం చేశాడు ఇలాంటివాటిని మరో ఆరింటిని పంపబోతున్నామని కూడా అతడు బయటపెట్టాడు.

అమెరికా ఇపుడీ నిర్ణయానికి ఎందుకు వచ్చిందో ఎలాంటివిపరణా ఆ పక్కనలో తన్నింపదు. ఆగ్నేయ ఆసియాలో ఉద్రిక్త పరిస్థితి నీ ప్రచ్ఛన్న యుద్ధవాతావరణాన్నీ సృష్టించడానికి అమెరికా చేసే ఈ కవ్వింపు చర్యలను ఏ స్వాతంత్ర్య ప్రియుడూ సహించబోడు.

అమెరికా ఇదివరకే దక్షిణ కొరియాలో, తైవాన్‌లో, జపాన్‌లో తన సేనలతో తిష్టవేసుకొని కూర్చుని ఉంది. ఈ దేశాలలో సైనిక కేంద్రాలను నిర్మించుకుని సిద్ధంగా వుంది. ఈ వారు అది దక్షిణవియత్నాంలో తన కీలుబొమ్మప్రభుత్వం ద్వారానూ, తాను ప్రత్యక్షంగా పాల్గొనీ అక్కడి స్వాతంత్ర్య ప్రజలపై హత్యాకాండ కొనసాగించు తున్నది. లావోస్, కాంబోడియాలలో జోక్యం కల్పించుకొని ఆ దేశ స్వాతంత్ర్యాలకు హాని కలిగిందుతోంది.

ఇటీవల టోంకిన్ సింధుశాఖలో చేసిన కవ్వింపు చర్యలను గమనించినా, హిందూ మహాసముద్రంలోకి గతంలో సప్తమ నౌకాదళం పంపిన విషయాన్ని చూసినా, అమెరికా సామ్రాజ్యవాద నిజ స్వభావం బట్ట బయలౌతోంది.

తమ స్వాతంత్ర్యాన్ని పరిపూర్ణం చేసుకోవాలని ప్రయత్నించే దేశాలలోను, తమ స్వాతంత్ర్యాన్ని పరిరక్షించుకోడానికి ప్రయత్నించుతున్న నూతన స్వతంత్ర దేశాలలోను అమెరికా అనవసరంగా జోక్యం కలుగచేసుకొంటున్నది. అక్కడ చిచ్చుపెట్టి, అంతర్యుద్ధాలను పురికొల్పి, అభివృద్ధి నిరోధకులకు అండగా తాను రంగంలోకి దిగి రాక్షస మారణ కాండకు రక్తపాతానికి కారకురాలౌతున్నది. దక్షిణ వియత్నామ్‌లో ఇన్నేండ్లుగా కోట్లకొలది డాలర్లు అర్పుపెట్టినా, తమ సైన్యాలను, విమానాలను రక్షణ పరికరాలను దింపినా అక్కడ రోజు రోజుకూ ఘోరపరాజయాలు పాలవుతున్నది అమెరికా బనా దీనినుండి గుణపాఠం నేర్చుకోవలేదు. పైగా అందించాలని కోరుతున్నాం.

భారత్‌లో కాశ్మీర్ విలీనీకరణ

పాకిస్తాన్ సవాలు చేస్తుందనిభుట్టో

కరాచీ, డిసెంబరు 27

కాశ్మీర్‌కు కూడా భారతదేశ అధ్యక్షుని అధికారాన్ని విస్తరింపచేస్తూ రాజ్యాంగాన్ని సవరించాలనే భారత ప్రభుత్వ నిర్ణయాన్ని పాకిస్తాన్ సవాలు చేస్తుందని విదేశాంగమంత్రి భుట్టో అన్నాడు.

ఇండియన్ యూనియన్‌లో జమ్ము కాశ్మీరును విలీనం చేసుకోవాలనే భారతదేశ ప్రయత్నాన్ని ప్రతిఘటించడానికి పాకిస్తాన్ దర్యాప్తు తీసుకుంటుందని అన్నాడు.

ఈ విషయంలో పాకిస్తాన్ ప్రభుత్వం ఏ దర్యాప్తు తీసుకున్నా అని జనవరి 2 వ తేదీన అధ్యక్ష ఎన్నికలు పూర్తయిన తర్వాతనే అని చెప్పాడు.

గత ఆరు సంవత్సరాలుగా పాకిస్తాన్‌లో మైనైన ప్రభుత్వం వుండటంవల్ల, స్వతంత్ర విదేశాంగ విధానాన్ని అనుసరించడం వల్ల, కాశ్మీర్ విషయంలో అనేక అనీయా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాల సామ్రాజ్యవాదాన్ని పాకిస్తాన్ పొందినదని అన్నాడు.

త్వరలోనే కాశ్మీర్ విషయంలో ఇంకా మంచి పరిణామాలు వస్తాయని చెప్పాడు.

లండన్‌లో జమైకా యువకుని హత్య

లండన్, డిసెంబరు 27

గురువు పండా పండగ సందర్భంగా జరిగిన కొట్లాటలో లండన్‌లో గత రాత్రి ఒక జమైకా యువకుని కొందరు శ్వేత జాతీయులు హత్య చేశారు.

పిచ్చెత్తినట్లు యుద్ధాన్ని ఇతర రంగాలకు విస్తరింప చేయాలని కయ్యానికి కాలు దువ్వే చర్యలను ప్రారంభించుతున్నది. ఉత్తర వియత్నామ్‌పై యుద్ధం విస్తరింప చేయాలనే అభ్యాట ప్రకటనలు ఇందులో భాగమే. ఇపుడు చైనా తీరంలో అణ్వాయుధ వాహక జలాంతర్గామిని పంపడం కూడ అందులో భాగమే.

అమెరికా పేనలు తిష్టవేసిన ప్రాంతాలలో వారి ఉన్మాద చర్యలు ఎంత పరాకాష్ఠకు పోతున్నాయో ఇటీవల జరిగిన రెండు ఘటనలను చెప్పితేచాలు. దక్షిణ వియత్నామ్ పరిహద్దులోని కాంబోడియా గ్రామం పైకి, హెలికాప్టర్లు, విమానాలతో అమెరికా, దక్షిణ వియత్నామ్ సేనలు దిగాయి కాంబోడియా సరిహద్దును అతిక్రమించడమే మహాపరాధం. కాగా ఈ సేనలు ఆ గ్రామాన్ని చుట్టుముట్టి ఆ ప్రజల దద్యోదకం కాజేశారు, "స్వతంత్ర ప్రపంచ" పరిరక్షణకు కంకణం కట్టుకొన్నామని చెప్పే అమెరికా పాలకుల ప్రగల్భాలకు ఏమాత్రం విలువ ఉంటుందో ఈ ఒక్క ఘటనే రుజువు పరుచుతూవుంది.

అమెరికా సైనికాధీనంలో ఉన్న ప్రాంతంలో ప్రవేశించారనే సాకుతో 34 మంది ఫిలిప్పీన్స్ ప్రజలను అమెరికా సైనికులు కాల్చి చంపారు. అందులో ఒక పద్నాలుగేండ్ల బాలుడు కూడా ఉన్నాడు.

పై మానిక స్థానంలోని అమెరికా పాతకాలపై ఎవరో బాంబు వేయనని ప్రయత్నించారని అమెరికా సైనికాధికారులు చెప్పే కటుకథను ఫిలిప్పీన్స్ పోలీసులాఖ ఖండించింది.

అమెరికా సాగించే ఈ అమానుష హత్యాకాండను నిరసించుతూ ఐదు వేలమంది ప్రజలు నిరసన తెలియచేశారు. పైనిక స్థావరాల ఒప్పందం పునరాలోచించాలనీ, అమెరికా రాయబారిని వెనక్కి పంపించాలనీ ఈ ప్రదర్శకులు కోరారంటే అమెరికా పట్ల వీరికెంత "సద్భావ" మున్నదో స్పష్టమౌతున్నది.

అమెరికా సామ్రాజ్యవాదులు ఎక్కడ అడుగుపెట్టినా అక్కడ శాంతి మృగ్యమవుతున్నది. ఆ దేశవాసులకు "శత్రువుల" నుండి రక్షణమాట అటుంచి "మిత్రులమనే అమెరికా సేనలనుండి రక్షణలేకుండా పోతున్నదని ఈ ఘటనలు రుజువు చేస్తున్నాయి. అమెరికా, బ్రిటన్‌ల నుండి అణు భక్షణాన్నో, అణుకవచాన్నో కోరే వారికి ఈ ఘటనలు హెచ్చరికగా ఉండగలవని భావిస్తున్నాం. చైనా సముద్ర తీరంలో అణ్వాయుధవాహక జలాంతర్గాములనుపంపే అమెరికా సామ్రాజ్యవాద చర్యలను శాంతి కాముక ప్రజలంతా గుణపాఠం నేర్చుకోవలేదు. పైగా అందించాలని కోరుతున్నాం.

అమెరికా సైనిక స్థావరాలలో జాతివివక్షా విధానం

వాషింగ్టన్, డిసెంబరు 28

అమెరికా పెదువల, జర్మనీ, తదితర దేశాలలో వున్న అమెరికా సైనిక స్థావరాలలో నీగ్రోలపట్ల వివక్షత చాలా ఎక్కువగా వుందని నివాసం. పౌర సౌకర్యాల విషయంలో ఈ దుస్థితి మరింత స్పష్టంగా కనపడుతున్నదని అధ్యయనం నియమించిన విచారణ కమిటీ తెలిపింది.

అమెరికా సైన్యంలో నీగ్రోలు సమాన హక్కులు విషయమై దర్యాప్తు జరిపిన ఈ కమిటీ తన నివేదికలో ఇంకా యిలా పేర్కొన్నది "ఈ స్థావరాల కమాండర్లు వెంటనే దర్యాప్తు తీసుకోవాలి. అవసరమయితే తీవ్ర చర్యలు తీసుకోవాలి".

"ఈ సైనిక స్థావరాలలోని హోటళ్ళు బోజనశాలలు, డాన్స్‌హాళ్లు, తదితర చోట్ల ఈ వివక్షత చాలా ఎక్కువగా వుంది. నీగ్రోలు వేరే హోటళ్ళకు పోతున్నారు"

విదేశాలలోని అమెరికా సైనిక స్థావరాలలో పని అధికారులు ఒక రకమయిన "మాలవల్లి" విధానాన్ని అనుసరిస్తున్నారు. దీనివల్ల మన సైనికుల వైఖరి ఎలా వుంటుందో వూహించవచ్చు."

కేరళ ఎన్నికలలో ప్రచారానికి గడువు తక్కువగా వుంటుంది

కోయంబత్తూర్, డిసెంబరు 27

ఎన్నికల కమిషనర్ ప్రకటించిన తేదీ లనుబట్టి చూస్తే కేరళ ఎన్నికలలో ప్రచారం చేసుకొనడానికి వున్నవ్యవధి చాలా తక్కువగా వున్నదని కాంగ్రెస్ పార్టీ భావిస్తున్నదని శ్రీ కామరాజ్ నాడార్ నే దిక్కడ పత్రికలవారితో అన్నాడు.

జనవరి 10 వ తేదీ వరకూ తమలో చాలామంది దూరాపూర్ మహాసభ కార్యక్రమంలోనే వుండిపోతామని అన్నాడు.

కేరళ ఎన్నికల నామినేషన్లకు డిసెంబరి గడువు జనవరి 18 నామినేషన్ల ఉపసంహరణ గడువు 28 వ తేదీతో పూర్తవుతుంది. నామినేషన్ల పరిశీలన 21 వ తేదీతో అయిపోతుంది. పోలింగు ఫిబ్రవరి 15 వ తేదీతో ముగుస్తుంది.

జనవరిలో ప్రధాని శాస్త్రి, కాంగ్రెస్ కేంద్ర నాయకులు కేరళలో పర్యటిస్తారని అయన అన్నారు.

రాష్ట్రంలోని యాత్రా స్థలాలు

కర్నూలు, డిసెంబరు 27

సమాచార కేంద్రాలు ప్రభుత్వ కార్యకలాపాలపై సమాచారాన్ని ప్రకటించడమే కాకుండా ఏనోడ యాత్రికులకు అనకీదాయకమయిన వివరాలను కూడా ప్రకటిస్తూ ఉంటాయని రాష్ట్ర కార్మికరవాణా శాఖామంత్రి శ్రీ బి. గుడిమూర్తి నే దిక్కడ అన్నాడు.

అజంతా, ఎల్లోరా గుహాలాంటి ప్రసిద్ధ యాత్రా స్థలాలు ఆంధ్ర రాష్ట్రంలో లేకపోయినప్పటికీ, తిరుపతి, శ్రీశైలం, నాగార్జున సాగర్ లాంటి ప్రసిద్ధ తీర్థయాత్రా కేంద్రాలు మన రాష్ట్రంలో ఉన్నాయని ఆయన నే దిక్కడ కర్నూలులో సమాచార కేంద్రానికి ప్రారంభోత్సవం గావిస్తూ అన్నాడు.

ప్రతిసంవత్సరమూ ఇవి యాత్రికులనుగణనీయంగా ఆకర్షిస్తున్నాయన్నాడు.

'కేరళలో దాన్యం లెవీ కూడదు'

శ్రీ థామస్ అభిప్రాయం

ఎర్నాకులం, డిసెంబరు 28

కేరళవంటి కొరత రాష్ట్రంలో ధాన్యం, బియ్యం లెవీ వద్దని తనకు బొత్తిగా గిట్టదం లేదని, కేంద్రమంత్రి శ్రీ ఎ. ఎమ్. థామస్ నే దిక్కడ ఒకపత్రికలో చెప్పాడు.

రాష్ట్రంలో యిప్పుడున్న పద్ధతికి బదులు పద్ధబద్ధ రేషనింగ్ ప్రవేశ పెట్టడం అవసరమని తాను భావిస్తున్నట్లు ఆయన చెప్పాడు

శ్రీ థామస్ యిటీవలివరకూ కేంద్ర ఆహార శాఖ సహాయ ఉపమంత్రిగా వుండేవాడు.

రాష్ట్రంలోని యాత్రా స్థలాలు

కర్నూలు, డిసెంబరు 27

సమాచార కేంద్రాలు ప్రభుత్వ కార్యకలాపాలపై సమాచారాన్ని ప్రకటించడమే కాకుండా ఏనోడ యాత్రికులకు అసౌకర్యమయిన వివరాలను కూడా ప్రకటిస్తూ ఉంటాయని రాష్ట్ర కార్మికరవాణా శాఖామంత్రి శ్రీ బి. గుడిమూర్తి నే దిక్కడ అన్నాడు.

అజంతా, ఎల్లోరా గుహాలాంటి ప్రసిద్ధ యాత్రా స్థలాలు ఆంధ్ర రాష్ట్రంలో లేకపోయినప్పటికీ, తిరుపతి, శ్రీశైలం, నాగార్జున సాగర్ లాంటి ప్రసిద్ధ తీర్థయాత్రా కేంద్రాలు మన రాష్ట్రంలో ఉన్నాయని ఆయన నే దిక్కడ కర్నూలులో సమాచార కేంద్రానికి ప్రారంభోత్సవం గావిస్తూ అన్నాడు.

ప్రతిసంవత్సరమూ ఇవి యాత్రికులనుగణనీయంగా ఆకర్షిస్తున్నాయన్నాడు.

'కేరళలో దాన్యం లెవీ కూడదు'

శ్రీ థామస్ అభిప్రాయం

ఎర్నాకులం, డిసెంబరు 28

కేరళవంటి కొరత రాష్ట్రంలో దాన్యం, బియ్యం లెవీ వద్దని తనకు బొత్తిగా గిట్టదం లేదని, కేంద్రమంత్రి శ్రీ ఎ. ఎమ్. థామస్ నే దిక్కడ ఒకపత్రికలో చెప్పాడు.

రాష్ట్రంలో యిప్పుడున్న పద్ధతికి బదులు పద్ధబద్ధ రేషనింగ్ ప్రవేశ పెట్టడం అవసరమని తాను భావిస్తున్నట్లు ఆయన చెప్పాడు

శ్రీ థామస్ యిటీవలివరకూ కేంద్ర ఆహార శాఖ సహాయ ఉపమంత్రిగా వుండేవాడు.

వరద నివారణ పథకాలు

గుంటూరుజిల్లాస్వతంత్రపార్టీ అభ్యర్థన

గుంటూరు, డిసెంబరు 27

గుంటూరుజిల్లా స్వతంత్రపార్టీ తరపున, వరద నివారణ నిపుణుల సంఘానికి ఒక మెమొరాండం సమర్పించాడు. ఈ నిపుణుల సంఘం యిటీవలనే ఆంధ్ర కోస్తాజిల్లాల్లో పర్యటించింది.

గుంటూరుజిల్లాలోని తుంగభద్ర డ్రెయిన్‌కు విశాలం చేయాలనీ, జిల్లాలోని మరికొన్ని వరదకాలువలనుకూడా వెడల్పుచేసి, నీరు పారే అవకాశం కల్పించాలని కోరారు.

కాంబోడియా రాజ్యాధినేత నరోదమ్ సిహనౌక్ నేడిక్కడ కాంబోడియా 18 వ జాతీయ మహాసభను ప్రారంభిస్తూ అన్నాడు.

ద. వియత్నామ్, థాయిలాండ్ దేశాలు కాంబోడియాపై కవ్వింపు చర్యలకు దిగుతున్నాయని, అమెరికా ఉత్తర వియత్నామ్‌కి దారి తీసే చర్యలని తలపెట్టుచున్నదని నరోదమ్ సిహనౌక్ విమర్శించాడు.

భారతీయ విశ్వవిద్యాలయాల్లో ఇస్లాం పరిశోధనలకు సంపూర్ణ అవకాశాలు ఇవ్వాలని ఉస్మానియా విశ్వవిద్యాలయానికి చెందిన శ్రీ సయ్యద్ అబ్దుల్ లతీఫ్ కోరారు.

'మా అణ్వాస్త్ర వ్యతిరేక విధానం మారదు'

న్యూయార్క్ టెలివిజన్ గోష్ఠిలో శ్రీ స్వరణ్ సింగ్ ఉద్ఘాటన

న్యూయార్క్, డిసెంబరు 28

చైనా అణ్వస్త్రపరీక్ష జరిపినంత మాత్రాన అణుశక్తిని శాంతియుత ప్రయోజనాలకు మాత్రమే వినియోగించాలనే తన మూల విధానాన్ని భారతదేశం విసర్జించబోదు అని భారత విదేశాంగశాఖా మంత్రి సర్దార్ స్వరణ్ సింగ్ నిన్నటియక్కడ ఒక టెలివిజన్ గోష్ఠిలో చెప్పారు

చైనా అణ్వస్త్ర పరీక్షలు ప్రారంభించడం వల్ల, భారత్ శాంతి విధానాన్ని అనుసరించడం అసార్థం కావడంలేదా అని వ్యాఖ్యాత ఒకరు ఆయనను ప్రశ్నించారు.

"అణుబాంబు తయారు చేసుకోవాలనే ఆదురాటు లొంగి పోవడం సులభమే. అయితే, భారతదేశం తన ప్రకటిత విధానాలకే కట్టుబడి వుంటుందనే యావత్ప్రపంచమూ విశ్వసిస్తోంది. భారతదేశం భౌతికంగా యెంత బలిష్ఠమైన దేశమనేది అనవసరమైన సమస్య కానేకాదు. అణుశక్తి విషయంలో శాంతియుత విధానాన్ని అనుసరించడం అంత సులువైనదేమీ కాదు. అయినా భారతదేశం పరిణత అంతటినీ ఆకళింపు గావించుకుని నే యీ విధానాన్ని చేపట్టింది. దానిని అనుసరించి తీరుతుంది" అని శ్రీ స్వర్ణసింగ్ సమాధానం ఇచ్చాడు.

దెబ్బకు దెబ్బ అనే సిద్ధాంతం తప్పు

సర్వోదయ సభలో శ్రీ శాస్త్రి ప్రసంగం

వారణాసి, డిసెంబరు 29

దెబ్బకు దెబ్బ అనే సిద్ధాంతాన్ని ప్రచారం చేసేవాడు మన దేశంలో కొంద రున్నారనేది నిజం. అయితే, యిది మన సంప్రదాయాలకు పూర్తిగా అనుగుణమైనదే మనం యోచించుకొని తీరాలి అని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి నిన్న ఇక్కడ జరిగిన ఒక సర్వోదయ సభలో చెప్పాడు.

మహాత్మాగాంధీ బోధించిన శాంతి అహింసలను మనం విడనాడకూడదు అని ఆయన అన్నాడు.

మన దేశంలో అనేక నిర్మాణ కార్యక్రమ సంస్థలు పొదారణ ప్రజల సంక్షేమంకోసం పాటుపడుతున్నవి. సర్వసేవాసంఘం కూడా వీటిలో ఒకటి. అది రాజకీయ సంస్థకాదు. అయితే అది నిర్మాణ కార్యక్రమాల్లో ప్రభుత్వంతో సహకరిస్తున్నదనిలా ఆయనఅన్నాడు.

సర్వసేవా సంఘం అధ్యక్షుడు శ్రీ మన్ మోహన్‌చౌదరి, సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాష్ నారాయణ్ ప్రధానికి స్వాగత మిస్తూ ప్రసంగించాడు.

అణుబాంబుపై జనసంఘం నాయకుని మోజు

ఢిల్లీ, డిసెంబరు 28

చైనా మన దేశంపై జరిపిన దురాక్రమణ దృష్ట్యా రాజకీయంగానూ, సైనిక రీత్యాగూడా మనం అణుబాంబును తయారు చేసుకోవడం అనివార్యమైంది. అని జనసంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ దీనదయాళ్ ఉపాధ్యాయ నిన్న ఇక్కడ ఒక పత్రికాగోష్ఠిలో చెప్పాడు.

నైతిక కారణాలతోగానీ, డబ్బులేదనే సాకుతోగాని మనం అణుబాంబు తయారుచేసుకోకుండా వుండలేం. కృషి బడ్జెటు తగ్గించుకోవాలి. దేశరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి. మన దేశం స్వతంత్రంగా మనాలంటే అందుకు మూల్యం చెల్లించకతప్పదు. పాకిస్తాన్, చైనా ఉభయ దేశాలు మనపైన దురాక్రమణోద్దేశాలు కలిగివున్నవి. అందుకని మనం మన సైనిక శక్తిని పెంపొందించుకుని తీరాలి. అని ఆయన అన్నాడు.

కాశ్మీర్ సమస్యను ప్రస్తావించి, రాజ్యాంగంలోని 370 వ విధిని రద్దు చేయవలసి వస్తే, ఆ రాష్ట్ర ప్రతిపత్తివిషయంలో వున్న అనిశ్చిత స్థితిని తొలగించాలని ఆయన కోరాడు.

గణితశాస్త్ర బోధన ఆధునీకరణ

కర్నాటక విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుని అభిప్రాయం

ధార్వార్, డిసెంబరు 28

ఇతర అభివృద్ధిచెందిన దేశాలస్థాయికి చేయవలసేందుకు భారతదేశ విశ్వవిద్యాలయాల్లో గణితశాస్త్ర బోధనను ఆధునీకరణ కావించవలసిన అవసరాన్ని గురించి కర్నాటక విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు డా. డి. సి. పావెట్ నేడిక్కడ వివరించాడు.

భారతీయ గణితశాస్త్ర సంస్థ 13 వ మహాసభకు నిన్న డా. పావెట్ ప్రారంభోత్సవం చేశారు. గత 50 సంవత్సరాలలో గణితశాస్త్రంలో ప్రశంసనీయంగా అభివృద్ధి పొందిందనిలా అయితే భారతదేశంలో గణితశాస్త్ర బోధన చాలా అస్తవ్యస్తంగా వుందని ఆయన అన్నాడు.

ఈ సభకు అధ్యక్షత వహించిన డా. భట్నాగర్ ప్రసంగిస్తూ పడిపోతున్న విశ్వవిద్యాలయ విద్యా ప్రమాణాలను ఉన్నత స్థాయికి తీసుకొచ్చేందుకుగాను మొట్ట మొదటగా కళాశాలల్లో విద్యార్థుల ప్రవేశ సమయంలో కఠిన నిబంధనలు అమలు జరపాలని అన్నాడు.

అంతర్జాతీయ గుర్తింపునకు పోటీ పార్టీ ప్రయత్నాలు

బొంబాయి సభతో విఫలమైనాయని "బిల్జ్" వ్యాఖ్య

బొంబాయి, డిసెంబరు, 28

భారత కమ్యూనిస్టుపార్టీ 1964 మార్చిలో చీలిపోయి పోటీపార్టీని స్థాపించుకొన్నదాక అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమం గుర్తింపు పొందిగలదని పెట్టుకొన్న ఆశలు బొంబాయిలో ఇటీవల జరుగుతుగా జరిగిన కమ్యూనిస్టుపార్టీ సప్తమ మహాసభలలో పూర్తిగా భగ్నమైనాయని "బిల్జ్" పత్రిక నేడు తెలియజేసింది. మహాసభ గురించి "బిల్జ్" వ్యాఖ్యలో ఇలా ఈ ఎత్తుగా ఉంది.

"సోవియట్ కమ్యూనిస్టుపార్టీతో సహా దేశాల కమ్యూనిస్టుపార్టీల ప్రతినిధులు సోవియట్ పార్టీ కార్యదర్శి పోనమరోవ్‌తో సహా ఈ మహాసభకు హాజరై చైనా కమ్యూనిస్టు పార్టీ నాయకుల వీరిక సిద్ధాంతాలను", విభేదాలలో వారి అనుగుణాలలో నడుస్తున్న విప్లవకర్యలను విస్తృతంగా ఖండించారు. దీనితో, భారతదేశంలోని పోటీపార్టీ నాయకులు తమదే నిజమైన కమ్యూనిస్టుపార్టీ అని అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమానికి గుర్తింపు చేయడానికి పెట్టుకొన్న ఆశలు అడియాశలైనాయి.

కేరళ పార్టీలో అవిచారం 3 లక్షల మందితో జరిగిన బహిరంగసభ భారత గ్రామీణ వర్గాన్ని సంఘటిత పర్చగల శక్తి భారత కమ్యూనిస్టుపార్టీదేనని మరింత స్పష్టంగా రుజువుచేసింది.

ఈ విధంగా భారత కమ్యూనిస్టుపార్టీ సప్తమ మహాసభ అటు ఒక నూతన పథంలో యిటు అంతర్జాతీయ శాంతి సాధన లక్ష్యాన్ని ఇటు భారత జాతీయ లక్ష్యసాధన త్రయోజనాలైన ఆర్థిక పురోభివృద్ధి, ప్రజా స్వామ్యం, సోషలిజంలో జతపరిచింది."

1963 సంవత్సరంలో అమెరికా ఎగుమతులు

వాషింగ్టన్, డిసెంబరు 27

1963 ఆర్థిక సంవత్సరంలో అమెరికాలోని ప్రైవేటు ఎగుమతి వ్యాపార సంస్థలు చేసిన వ్యాపారం 50,000 లక్షల డాలర్లుకని వాణిజ్య శాఖ నేడు ప్రకటించింది.

ఈ సంవత్సరంలో మొత్తం అమెరికా ఎగుమతుల విలువ 188 000 లక్షల డాలర్లు.

ఈ ఎగుమతులలో 37 శాతం మూలధనమే యుక్కాడు. మిగతా 78 శాతంలో 40 శాతం సగం తయారయిన వస్తువులు, 38 శాతం పూర్తిగా తయారయిన వస్తువులు వున్నాయి.

నిరాహార దీక్ష కొనసాగింపు

శ్రీ యాగ్నిక్ నిర్ణయం

అహ్మదాబాద్, డిసెంబరు 27

జనవరి మొదటి తేదీ అనంతరంగూడా తమ నిరాహారవ్రతం కొనసాగగలదని, పార్లమెంటు సభ్యుడు శ్రీ ఇందులాల్ యాగ్నిక్ నే దిక్కడ పత్రికల వారితో చెప్పాడు.

రాష్ట్రంలో ఆహార సంక్షోభానికీ, ప్రభుత్వ విధానాలకు నిరసనగా ఆయన దీక్ష ప్రారంభించి యిప్పటికి మూడు రోజులైంది. జనవరి మొదటి తేదీతో దీక్ష విరమించాలని ముందుగా అనుకున్నాడు.

ప్రభుత్వం ఆహార ధాన్యాల సేకరణలో వ్యస్తంగా వున్న ఆరాదక విధానాలను విడనాడాలి ఆహారధాన్యాల అభావ్యత్తెలాంగరణ తగ్గించేటందుకు గట్టి చర్యలు తీసుకోవాలి. అని ఆయన కోరాడు.

వర్తకులు వ్యవస్థంగా తంబోళ్ళను అమలు జరిపాలని గూడా ఆయన విజ్ఞప్తి చేశాడు.

"నిరాహారదీక్షకు ఉపక్రమించే ముందు నేను, ప్రధానికోసూ, కేంద్ర ఆహారమంత్రి తోనూ గూడా ఆహార విధానాల గురించి చర్చించాను. ఈ సమస్యను పరిష్కరించే విషయంలో వారి కెలాంటి విద్వేష విధానం వున్నట్లు కన్పించలేదు ఆహార సమస్యను పరిష్కరించే తరంలో రాష్ట్ర ప్రభుత్వమూ, కేంద్రమూ గూడా విపలమవుతున్నవి ప్రభుత్వ అసమర్థత బహిర్గతమవుతున్నట్లు కన్పిస్తున్నది" అని ఆయన అన్నాడు.

ప్రభుత్వ పరిశీలన ప్రధాననిర్వాహకులగోష్ఠి

కేంద్ర వాణిజ్యశాఖా మంత్రిచే ప్రారంభం

న్యూఢిల్లీ, డిసెంబరు 27

ఒకేవిధమైనశక్తి కార్యక్రమాలను నిర్వహించే ప్రభుత్వ పరిశీలనను ఒకే పెద్ద సంస్థగా చేయడంవలన "బాధ్యత" లోపిస్తుందని కేంద్ర వాణిజ్యశాఖమంత్రి శ్రీ మనూభాయ్ షా నేడిక్కడ అన్నాడు.

గతంలో ఒకే విధమయిన కార్యక్రమాలను నిర్వహించే ప్రభుత్వ పారిశ్రామిక సంస్థలను అంటే, హిందూస్థాన్ ఉక్కు పరిశ్రమ, ఎరువుల కార్పొరేషన్, భారీఇంజనీరింగు కార్పొరేషన్, భారీ విద్యుత్‌పరికరాల ఫ్యాక్టరీలు మొదలయిన వానిని కలిపి ఒకే పెద్ద సంస్థగా ఏర్పాటుచేయాలనే ఆలోచనవున్నదని మంత్రి అన్నాడు.

ఈ విధంగా పెద సంస్థను ఏర్పాటు చేయడంవల్ల కొనుగోలు, అమ్మకం, సాంకేతిక రంగంలో అభివృద్ధి పొంది పటం సాధ్యమై నప్పటికీ కొన్ని ప్రమాదాలుకూడా ఉన్నాయని అన్నాడు

ప్రభుత్వ పరిశీలన ఆర్థిక సంబంధాలు ప్రధాన తిరస్కారాధికారుల గోష్ఠికి కేంద్ర వాణిజ్య శాఖామంత్రి ప్రారంభోత్సవం చేశారు.

విధి నిర్వహణలో, ప్రభుత్వ వివిధ పరిశ్రమల మధ్య ఉత్పత్తిలో సక్రమంగా పోటీ పడడంలో యీ కంపెనీలు విడివిడిగా వుంటేనే మంచి పరిణామాలు వస్తాయని మంత్రి అన్నాడు.

ప్రభుత్వ పరిశీలన నిర్వహణను పటిష్టం చేసేందుకు అవసరం గింత వలసిన మార్పులు, సర్దుబాటులపై చర్చలు జరిపేందుకు ప్రభుత్వ పరిశీలన సంస్థ ఈ గోష్ఠిని ఏర్పాటు చేసింది.

మంచి ఉద్యోగాలు ఆశచూపి బ్రిటన్‌లోభారతకార్మికులనుండి లంచాలరూపంలో దోపిడి

"ది ప్యూపుల్" పత్రిక వెల్లడి

లండన్, డిశంబరు 27

బ్రిటన్‌లో మంచి ఉద్యోగాలు చూపించుతామని భారతీయులు, పాకిస్తాని జాతీయులయిన కార్మికుల నుండి కొందరు విపరీతంగా లంచాలు గుంజుతున్నారని "దిప్యూపిల్" పత్రిక తెలుపుతోంది.

బ్రిటన్‌లోని కీలకమయిన పారిశ్రామిక కేంద్రాలలో భారతీయ, పాకిస్తాన్ జాతీయులైన కార్మికుల వద్ద తలా 15 పౌండ్లవరకు లంచంగా గుంజుతున్నారని ఆ పత్రిక ప్రకటించింది. కీలక కేంద్రాలలోపేక్షీయగావున్నకొందరు తమనికీ ఒడిగడుతున్నారని తెలుపుతూ ఆ పత్రిక మొదటిపేజీలో ప్రముఖంగా ఈవార్తను ప్రకటించింది.

ఈ దోపిడీకి గురయిన కార్మికులు ఇప్పుడు ఈ విషయాన్ని ప్రేదియానియన్లకు పార్లమెంటు సభ్యులకు ఫిర్యాదులు చేస్తున్నారు.

అనేక ఫిర్యాదులు తమవద్దకు వస్తున్న దృష్ట్యా ఈ విషయమై దర్యాప్తు జరపమని కార్మికమంత్రిని కోరడానికి పలువురు పార్లమెంటు సభ్యులు నిశ్చయించుకున్నారు.

లండన్, ఇంగ్లీషు మిడ్ లాండ్స్‌లో ఈ వ్యాపారం మంచి జోరుగావుందని ఆ పత్రిక తెలిపింది.

రోమ్‌లో ఎక్కువ పన్ను చెల్లించాల్సిన వారిలో సినీతార

రోమ్, డిసెంబరు 27

రోమ్‌లో ఎక్కువ పన్ను చెల్లించవలసిన వారిలో సినీతార బోనియాలో రెన్ రాంక్స్ మూడవవ్యక్తి అయినట్లు అధికారులు అందనాలు వెల్లడిస్తున్నాయి.

రోమ్‌లో అందరికన్నా ఎక్కువపన్నును చెల్లించవలసిన 'మనత' కౌంటెస్ ప్రెడో (ప్యూమినినో విమానాశ్రయాన్ని నిర్మించిన వ్యక్తి)కి వచ్చిందిఅయిన పై 50 కోట్లు లైర్లపై ఆదాయంపై పన్ను విధించబడింది ఆయన మాత్రం 5 కోట్ల లైర్లనే తన ఆదాయంగా చూపిస్తాడు.

ఎక్కువ పన్ను చెల్లించవలసిన వారిలో రెండవవ్యక్తి కౌంట్ ఆలెగ్జా డ్రోటారోనియా తయవసకు 37 కోట్ల 60 లక్షల లైర్ల ఆదాయంపై పన్ను విధించబడింది తయిన 3 కోట్ల ఆదాయం మాత్రమే తనకు కలదని ప్రకటించాడు.

ఇక ఈ సినీతారకు 35 కోట్ల ఆదాయంపై పన్ను విధించబడింది. ఈమె తనకు ఎక్కువగా పన్నువిధించారని అప్పీలు చేయనున్నదట. దాదాపుంది సినీతారలు ఈ విధంగానే ప్రభుత్వ పన్ను విధింపును సవాలుచేస్తూ అప్పీళ్ళు చేయనున్నట్లు తెలుస్తున్నది.

గృహ నిర్మాణ పథకాలకు మద్రాసు రాష్ట్ర ప్రభుత్వానికి జీవితబీమా కార్పొరేషన్ 1[illegible] కూడాలు ఋణంగా యిచ్చింది.

పార్లమెంటుహక్కులకు నిర్దిష్ట నిర్వచనం

అత్యావసరమని అఖిలభారత పత్రికాసంపాదకుల మహాసభ తీర్మానం

గౌహతి, డిసెంబరు 27

పార్లమెంటు, రాష్ట్ర శాసనసభల హక్కులు అధికారాలు, సౌకర్యాలు ఏమిటో ఖచ్చితంగా నిర్వచించాలని కోరుతూ అఖిలభారత పత్రికా సంపాదకుల మహాసభ నేడొక తీర్మానం చేసింది.

ఈ విషయమై సంపాదకుల మహాసభ తరపున లోకసభ స్పీకర్ వద్దకు రాయబారం వెళ్ళాలని నిర్ణయించింది.

దేశంలో పత్రికలు స్వతంత్రంగా పని చేయడానికి పార్లమెంటు అధికారాలు, హక్కులు ఏమిటో ఖచ్చితంగా నిర్వచించడం అవసరమని మహాసభ గట్టిగా అభిప్రాయపడుతున్నదని ఆ తీర్మాన పేర్కొన్నది. పత్రికలకు, శాసనసభలకు మధ్య సత్సంబంధాలు వుండాలన్నా ఇది అవసరమని పేర్కొన్నది.

యు.పి. శాసన సభకు ఖుహెల్

నాల్గవ ప్రణాళికలో శిశు సంరక్షణ కార్యక్రమాలు

కేంద్ర సంక్షేమ బోర్డు ప్రతిపాదనలు: మహిళాసంఘాల తక్షణ కర్తవ్యం

నాల్గవ ప్రణాళికలో శిశుసంరక్షణకార్యక్రమాలనుగురించి కేంద్ర సాంఘిక సంక్షేమ బోర్డు ప్రణాళికా సంఘానికి కొన్ని ప్రతిపాదనలు చేసింది. ప్రయోగిక దర్యగా ఈ కార్యక్రమాలను తలపెట్టడంగాక, నేటి దేశ అవసరాల దృష్ట్యా విస్తృత ప్రాతిపదికపై ఈ శిశుసంరక్షణ కేంద్రాలను స్థాపించడం అవసరం. అందుకు మహిళలు, మహిళాసంఘాలు ఇప్పటినుండి తగు ఆందోళన చేయవలసిన అవసరం ఉంది.

నాల్గవ పంచవర్ష ప్రణాళికలో శిశు, కుటుంబ సంక్షేమ కార్యక్రమాలకు రు 33 కోట్లు అచ్చు పెట్టాలని కేంద్ర సంక్షేమబోర్డు ప్రణాళికా సంఘానికి సూచించింది. (గత వారం మహిళాభ్యుదయంలో వివరాలు ప్రకటించాం.)

వారి మూదనల ప్రకారం భారతదేశంలో ఉన్న 5000 కమ్యూనిటీ డెవలప్‌మెంట్ బ్లాకు లలోను రెండు కుటుంబ సంక్షేమ సంఘాలు, రెండు శిశు సంక్షేమ సంఘాలు నెలకొల్పుతారు.

నాల్గవ ప్రణాళికాకాలంలో దేశం మొత్తం మీద కోటల, పూర్వుల కాలంలో గ్రామాలలో 100 శిశుసంరక్షణ కేంద్రాలను (క్రెచేస్) నెలకొల్పుతారు.

మరో 100 క్రెచేలను ఉద్యోగాలలో, వృత్తులలో ఉన్న మహిళల బిడ్డలకోసం పట్టణ ప్రాంతాలలో నెలకొల్పుతారు.

అంతేకాక వృత్తులలో, ఉద్యోగాలలో ఉన్న తల్లుల బిడ్డలను వగటిపూట మాత్రమే చూడటానికి శిశుకేంద్రాలను నెలకొల్పుతారు.

ఇవన్నీ ప్రయోగాత్మకంగా మాత్రమే నెలకొల్పాలని కేంద్ర సంక్షేమబోర్డు మూదన.

ఇవిగాక ఏర్పాటు అదనపు తయారీ కేంద్రాలను ప్రోత్సహించడానికి గ్రాంట్లు ఇవ్వాలనికూడా సూచించాయి.

పదివేలమంది నాలు సేవికలను, 10 వేలమంది గ్రామ సేవికలను, 5 వేలమంది ముఖ్య సేవికలను తాజా కొత్త శిశు, కుటుంబ సంక్షేమ పథకాల నిర్వహణకు తర్ఫీదు ఇస్తారు.

కేంద్ర సాంఘిక సంక్షేమబోర్డు సూచించిన ఈ కొత్త ప్రణాళిక పథకాలను మహిళా కోశం తప్పక బలపరుస్తారనడంలో సందేహం లేదు. వీటిని ప్రణాళికసంఘం ఆమోదించి నాల్గవ పంచవర్ష ప్రణాళికలో చేర్చాలనికూడా మహిళలు తప్పక బలపరుస్తారు.

కాని ఈనాడు దేశంలోఉన్న అవసరాలకు, ఈ పథకాలను కేవలం ప్రయోగ దృష్టితో నెలకొల్పే పథకాలకు పొత్తుపెట్టడం అన్నది సమస్య.

బ్లాకుకు రెండు కుటుంబ సంక్షేమ కేంద్రాలు, రెండు శిశు సంక్షేమ కేంద్రాలు నెలకొల్పి నాల్గవ ప్రణాళికలో అయిదుసంవత్సరాలు అవి ఎల్లాగ పనిచేస్తున్నాయో చూసి ఆ తరువాత వాటిని విస్తరించాలో లేదో ఆలోచిస్తారన్న మాట.

గత రెండుమూడు వారాలుగా మహిళోద్యమం పాఠకులు, నేడు గ్రామాలలో, పట్టణాలలో క్రెచేలను, నర్సరీలను స్థాపించవలసిన అవశ్యకత గురించి పలువురు సోదరీమణులు వెలిబుచ్చుతున్న అభిప్రాయాలను గమనించే ఉంటారు.

పట్టణాలలో స్త్రీల ఉద్యోగం చేస్తున్నక్రమే విద్యాలయం, కార్యాలయం, ఫ్యాక్టరీ తదితర బోట్లు, లేదా వారి నివాస ప్రాంతాలమధ్య వారి బిడ్డలను సంరక్షించడానికి శిశు సంరక్ష కేంద్రాలు నెలకొల్పాలనీ, ఆ విధంగా నెలకొల్పితే వారి బిడ్డలు సురక్షితంగా ఉంటారనే మనో స్థైర్యంతో తమతమ కార్యకలాపాలను నిర్వర్తించగల్గుతారనీ వారుతెలియజేస్తున్నారు.

గ్రామసీమలలో

అదే విధంగా గ్రామ సమితిలో పొలం పనుల సమయంలో వ్యవసాయ కార్మిక స్త్రీలు తమ తండ్రి బిడ్డలను, ఎడబిడ్డలను వదలి పొలాలకు వెళ్ళటానికి అనువుగా శిశు సంరక్షణ కేంద్రాలు నెలకొల్పాలని సోదరీమణులు తమ అభిప్రాయాలను తెలియజేస్తున్నారు.

ఇందుకు ఎక్కడికక్కడ ఎవరంతటవారు కృషి చేయాలన్న సూచనను కూడా కొందరు మహిళలు చేస్తే, అది అన్ని సందర్భాలలోను అదరణ పొర్యంకాదని సోదరీమణులు తెలియజేశారు.

ఈ విధంగా నేటి మారిన పరిస్థితులో స్త్రీలు తమ కర్తవ్యాలను నెరవేర్చాలంటే ఉద్యోగాలలో, వృత్తులలో పొలాల్లో ఫ్యాక్టరీలలో పనిచేసే స్త్రీలకు వారి బిడ్డల సంరక్షణ విషయం ఒక ప్రధాన సమస్యగా ఉందని వచ్చే తదే దాటుతున్నాయి.

ఈ విషయంలో ప్రధాన బాధ్యత ప్రభుత్వానిది. స్త్రీలకు రాజ్యాంగంలో సమానహక్కులు ఇచ్చామని చెప్పినంతమాత్రాన లాభం లేదు వారు పురుషులతో సమానంగా జాతీయసంపద సృష్టి చేసే కార్యక్రమంలో, దేశ పురోభివృద్ధికి కృషిచేసే కార్యక్రమంలో సమానంగా పాలొనడానికి అవకాశాలు కల్పించాలి. ఆ విధంగా చేయాలంటే స్త్రీలకు ఉన్న మాతృత్వ బాధ్యతకు అనుగుణ్యంగా వారికి ప్రత్యేక వసతులు కల్పించాలి. అలా కల్పించకు డా వారిని పురుషులతోపాటు సమానంగా ఉద్యోగాలను, వృత్తులను నిర్వహించాలని ఎన్ని ఉపన్యాసాలు చెప్పినా ఏమీ లాభం లేదు.

తడుపుతున్న స్త్రీలు ఉద్యోగాలు చేయడానికి వెనుకాడుతున్నారీ. చేస్తున్నవారు అనేక ఇబ్బందులు పాలవుతున్నారీ వారి మాతృత్వ బాధ్యతల నిర్వహణకు అనుగుణ్యమైన ప్రత్యేక వసతులను వారికి సమకూర్చక పోవటంవల్లనే.

అదేవిధంగా కార్మిక స్త్రీలు, పట్టణాలలో ఒక నివి (చేతి పనిక్రమాలు, గృహఆధారిత్తే దాలా వున్నాయి. ఉద్యోగాలు చేయవలసిన అవసరం ఉన్న వ్యవసాయ కార్మిక స్త్రీలు, ఫ్యాక్టరీలలో, పొలాల్లో పనిచేసే కుటుంబాలే వారి బిడ్డల సంగతి చూసే దిక్కులేక పడే అవస్థలు వర్ణనాతీతం. అదొక మహా కష్టాలగాథ.

ప్రభుత్వ బాధ్యత చట్టాలు చేయడం వరకేనా?

అందుచేత దేశంలో పగలాంగాఉన్న స్త్రీల సమస్యలను కృషి చేయడం అంటే హక్కులు కల్పిస్తూ ఆనర్హతలు తొలగిస్తూ చట్టాలు చేసినంత మాత్రాన సరిపోదు. వారి విద్యా, విజ్ఞానం అభివృద్ధికి, ఆ తరువాత వారు తమ జాతీయ పునర్నిర్మాణంలో తమ తంతు కర్తవ్య నిర్వహణకు వీలుగా తగు ప్రత్యేక కార్యక్రమాలు తీసుకోవాలి.

ఇప్పటికి మూడు పంచవర్ష ప్రణాళికలు గడిచాయి. నాల్గవ ప్రణాళిక రాబోతుంది. ఈ మూడు ప్రణాళికలలోను కేంద్ర సాంఘికసంక్షేమ బోర్డుద్వారా, మహిళాసంక్షేమ కార్యక్రమాలు కొన్ని తలపెట్టారు. అవుడు జరిపారు. ఇందులో చెప్పుకోదగినవి మహిళలకు చేతివృత్తుల శిక్షణ, సంక్షిప్త విద్యాశిక్షణ స్వచ్ఛంద సమితులకు ఆర్థిక సహాయం, మహిళాసంఘాల భవననిర్మాణం మున్నగునవి.

అయితే ఈ కార్యక్రమాలద్వారా, వృత్తి శిక్షణయిచ్చిన తరువాతఉద్యోగకల్పన, వృత్తి కల్పన విషయాల వరకు వచ్చి అక్కడ ఆగిపోతున్నాయి.

చేతి పరిశ్రమలు, గృహ పరిశ్రమలు నెలకొల్పడంగాని స్త్రీలకు ఉపాధిచూపించడం గాని ఈ సంక్షేమ సంఘాలు, బ్లాకులు తమ బాధ్యతగా పెట్టుకోడం లేదు. ఇదువరకు ఎవరంతటవారు తమ ఉపాధికోసం తంటాలు పడవలసి వస్తున్నదిగాని జాతీయార్థిక విధానంలో చేతిపరిశ్రమలను, గృహపరిశ్రమలను ఒక భాగంగా గుర్తించి పట్టణాలలో, పల్లెటూళ్ళలో అసంఖ్యాకంగాఉన్న స్త్రీ శక్తి నీ, కాలాన్ని వినియోగించి అటు వారికి పనులు చూపడం, ఇటు జాతీయ సంపదను అభివృద్ధి చేయడం ప్రారంభం కాలేదు. పేదికలను, ఉద్యోగులను తయారుచేసినంత మాత్రాన మహిళల సముద్ధరణ.

కేంద్ర సాంఘిక సంక్షేమ బోర్డు, రాష్ట్ర సంక్షేమ సంఘాలు ఇన్నాళ్ళుగా చేసినకృషిని ఒక్కసారి వెనుదిరిగి చూసుకుంటే అందులోని ఈ లోపం స్పష్టంగా కనిపిస్తుంది.

నేడే, ఇక శిశు సంక్షేమం సంగతి, అటవస్తువులు. ఆదస్థలాలు మున్నగు కార్యక్రమాలు పనుల్లోనే ఏటిబొట్టువలె అమలు జరుగుతున్నాయి. ముఖ్యంగా ప్రస్తుతాంశమైన శిశు సంరక్షణ కార్యక్రమాలు అసలు జేసేలేవు.

అందుచేత నాల్గవ ప్రణాళికలో ఈ క్రెచేలు, నర్సరీల కార్యక్రమాన్ని కేంద్ర సాంఘిక సంక్షేమబోర్డు తలపెట్టడం హర్షదాయకమే. అభినందించదగ్గ విషయమే.

బ్లాకుకు రెండు కుటుంబ సంక్షేమ కేంద్రాలు, రెండు శిశు సంక్షేమ కేంద్రాలు, పట్టణాలలో 100 క్రెచేలు పల్లెటూళ్ళలో పనిలోజులలో 100 క్రెచేలు ప్రయోగాత్మక దర్యగా తీసుకుంటామంటే, అసలు భారత దేశంలోని అన్ని పట్టణాలకు, అన్ని పల్లెటూళ్ళకు ఈ శిశుసంరక్షణ కార్యక్రమం అమలుజరగాలంటే బహుశా ఎన్ని వందల ప్రణాళికలు కావాలి? బహుశా ఒక శతాబ్దం పట్టవచ్చునేమో?

విస్తృత ప్రాతిపదిక అవసరం

అందుచేత నాల్గవ ప్రణాళికలో పరిమిత సంఖ్యలో ప్రాయోగిక పద్ధతిపైగాక తూ శిశు సంరక్షణ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున పాగిచాలని నేటిసుంచీ స్త్రీలు ఆందోళన చేయడం అవసరం.

మహిళాసంఘం ఉన్న ప్రతి గ్రామంలో పట్టణంలో, పట్టణాల్లోని పేటలలో ఇటువంటి శిశు సంరక్షణ కేంద్రాలను నెలకొల్పాలని వానిని నిర్వహించడానికి సంసిద్ధంగా వున్నామని అందుచేత ఈ పథకాన్ని ప్రాయోగిక పద్ధతిపైకాక విస్తృత ప్రాతిపదికపై నాల్గవ ప్రణాళికలో అమలు జరపాలని తెలియచేయాలి. అటు పభుత్వానికి ఇటు సంక్షేమ బోర్డుకు తీర్మానాలు, విజ్ఞాపనలు ఉత్తరాలు వ్రాయాలి.

గ్రామ సీమలలో మహిళా సంక్షేమ సంఘాల సహాయంతో పనులుజరుగుతున్న మహిళా సంఘాలున్నాయి. వారు వస్త్రాలు హెచ్.డి. కుట్టువని, సంగీత మున్నగు శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నారు. ఇవన్నీ ఉన్నత, మధ్య తరగతి కుటుంబాల వారికే ఎక్కువ ప్రయోజనకరం. పందలాది పేద, కార్మిక స్త్రీలకు వారి బిడలకు ప్రయోజనకరమైన కార్యక్రమాలు ఈనాడు ఏమీ సాగుతున్నాయి? వ్యవసాయ సమీప రోజుల్లో వారి బిడ్డలకు సంరక్షణ, సమయం లేని రోజుల్లో వారికి రోజుకు కనీసం రూపాయి, అర్ధ రూపాయైన దొరికేలట్లు ఏదో ఒక పని (చేతి పరిశ్రమలు, గృహఆధారిత్తే దాలా వున్నాయి. ఉద్యోగాలు చేయవలసిన అవసరం ఉన్న వ్యవసాయ కార్మిక స్త్రీలు, ఫ్యాక్టరీలలో, పొలాల్లో పనిచేసే కుటుంబాలే వారి బిడ్డల సంగతి చూసే దిక్కులేక పడే అవస్థలు వర్ణనాతీతం. అదొక మహా కష్టాలగాథ.

నర్సరీలను కట్టించి పరిపాలించడానికి కృషిచేయాలి అందుకు ఇప్పటినుండి తగు ఆందోళనచేసి ఆటుసంక్షేమ బోర్డుద్వారా, ఇటు పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్‌ల ద్వారా తగు గ్రాంట్లుపొందడానికి కృషిచేయాలి. ఇవివరకేవున్న అవకాశాలను వినియోగించుకోవడం, నూతనంగా తలపెడుతున్న పథకాలను విస్తృతమొనర్చేటట్లు చేయడం కోసం కృషి చేయాలి

ఇక పట్టణాలలో పనిచేసే ఉద్యోగినులు, ఉపాధ్యాయినులు, తమతమ పేటల్లో ఇటువంటి శిశుసంరక్షణ కేంద్రాలను నెలకొల్పుకోడానికి అందుకు కేంద్ర సంక్షేమబోర్డు ద్వారా, మున్సిపాలిటీల ద్వారా సహాయం పొందుటకు కృషిచేయాలి. ఇందుకు నాల్గవ ప్రణాళికలో ఎక్కువ అవకాశం కల్పించాలని ఇప్పటినుండి పథకాలు, సమావేశాలు జరిపి ఆందోళన చేయాలి.

సహాయం కొరకు ప్రభుత్వం మీద ఆందోళన చేయడం ఎంత అవసరమో ఒక కార్యక్రమాన్ని తలపెట్టి అందుకు ఆ ప్రాంతంలోని స్త్రీల సహకారం సంపాదించడానికి ఓపికతో కృషిచేయడమూ అంతే అవసరం. కోర్కెలుకు, ఆందోళనకు ఒక నిర్మాణాయకమైన స్వరూపం ఇచ్చినప్పుడే ఆ కోర్కెలు నిద్దించడం, ఆందోళన ఫలించడం సంభవం.

తమ తమ ప్రాంతాలలో శిశు సంక్షేమ కేంద్రాలను నెలకొల్పాలనుకునేవారు, అట్టి కార్యక్రమం తీసుకోవాలని అభిలషించేవారు సరిగ్రమలు కట్టించ తగ్గిశే అంతకంటే ఉత్తమ కృషి వేరే వుండబోదు అదుచేత ప్రతి గ్రామ మహిళా సంఘం, మహిళా సేవికురాండ్రు ఈ కార్యక్రమాన్ని అమలు జేయడానికి కృషిచేయాలి అందుకు ఇప్పటినుండి తగు ఆందోళనచేసి ఆటుసంక్షేమ బోర్డుద్వారా, ఇటు పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్‌ల ద్వారా తగు గ్రాంట్లుపొందడానికి కృషిచేయాలి. ఇవివరకేవున్న అవకాశాలను వినియోగించుకోవడం, నూతనంగా తలపెడుతున్న పథకాలను విస్తృతమొనర్చేటట్లు చేయడం కోసం కృషి చేయాలి

ఇక పట్టణాలలో పనిచేసే ఉద్యోగినులు, ఉపాధ్యాయినులు, తమతమ పేటల్లో ఇటువంటి శిశుసంరక్షణ కేంద్రాలను నెలకొల్పుకోడానికి అందుకు కేంద్ర సంక్షేమబోర్డు ద్వారా, మున్సిపాలిటీల ద్వారా సహాయం పొందుటకు కృషిచేయాలి. ఇందుకు నాల్గవ ప్రణాళికలో ఎక్కువ అవకాశం కల్పించాలని ఇప్పటినుండి పథకాలు, సమావేశాలు జరిపి ఆందోళన చేయాలి.

సహాయం కొరకు ప్రభుత్వం మీద ఆందోళన చేయడం ఎంత అవసరమో ఒక కార్యక్రమాన్ని తలపెట్టి అందుకు ఆ ప్రాంతంలోని స్త్రీల సహకారం సంపాదించడానికి ఓపికతో కృషిచేయడమూ అంతే అవసరం. కోర్కెలుకు, ఆందోళనకు ఒక నిర్మాణాయకమైన స్వరూపం ఇచ్చినప్పుడే ఆ కోర్కెలు నిద్దించడం, ఆందోళన ఫలించడం సంభవం.

తమ తమ ప్రాంతాలలో శిశు సంక్షేమ కేంద్రాలను నెలకొల్పాలనుకునేవారు, అట్టి కార్యక్రమం తీసుకోవాలని అభిలషించేవారు తమ సూచనలను, అభిప్రాయాలను "మహిళాభ్యుదయం"కి తెలియజేస్తే అటు ప్రభుత్వదృష్టికి, ఇటు మహిళాదృష్టికి తీసుకురావడానికి వీలవుతుందని ఆశిస్తున్నాం.

— హితైషి

'స్త్రీలు ముందుకువచ్చి దొంగ వ్యాపారుల ఆట కట్టించాలి'

మహిళా మహాసభ అధ్యక్షురాలి విజ్ఞప్తి

బెంగుళూరు, డిసెంబరు 27

మహిళలు తమంత తాముగా నిజా సంఘాలుగా ఏర్పడి దొంగ నిల్వదారులు, అధిక లాభార్జనాపరుల ఆట కట్టించేందుకు కృషిచేయాలని అఖిల భారత మహిళా మహాసభ అధ్యక్షురాలు శ్రీమతి జాజ్‌వాలా నేదిక్కడ విజ్ఞప్తి చేశారు.

మహిళా మహాసభ 33 వ వార్షిక సమావేశాన్ని ప్రారంభిస్తూ ఆమె ఇంకా ఇలా అన్నారు: "శరీరంలో పుట్టుకతో వ్యాధిలా ఈ దొంగ నిల్వదారులు, అధిక లాభార్జనాపరుల కార్యక్రమాలు తయారయ్యాయి. మనం జీవించాలంటే వీటిని నిర్దాక్షిణ్యంగా అణచివేయాలి."

ప్రణాళికలో ఆహారానికి అధికతర ప్రాధాన్య మివ్వాలని ఆమె డిమాండ్ చేశారు.

దేశంలోని పలుప్రాంతాలనుండి దాదాపు 250 మంది ప్రతినిధులు ఈ మహాసభకు హాజరైనారు.

కొయ్యలగూడెంలో కుటుంబ నియంత్రణ క్యాంపు

కొయ్యలగూడెం, డిసెంబరు 23

ఇప్పుడు ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్. ఎ. ఆనుకేశ్వరరావుగారి అధ్యక్షతన కుటుంబ నియంత్రణ ఆపరేషనులు చేశారు. ఇందులో డాక్టర్లు శ్రీ. గంగరాజు, రామిరెడ్డి యు. వి. నరసింహారెడ్డి, శ్రీ ఆదిరెడ్డి, శ్రీ. వి. కోటేశ్వరావు, సూర్యారావుగార్లు పాల్గొన్నారు. డాక్టర్ వి. నాగభూషణరావు (ఎం. ఎస్.) ఈ క్యాంపుకు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా పి. గంగయ్య (సమితి అధ్యక్షులు) అధ్యక్షతను సభ జరిగింది.



ఎస్. సి. పి విద్యార్థినులు "వైర్లెస్"లో శిక్షణ పొందుతున్నారు.

సాధారణ నర్సుకోర్సుకు కూడా పడవలసిన పాట్లు

వ్యవసాయరంగంలో సాగుతున్న అభివృద్ధి అన్ని రంగాలతోపాటు విద్యారంగములో గూడా సామాన్యుని దరిజేరుటలేదు. స్కూళ్ళలో సీట్లు సంపాదించడం కష్టం. స్కాలర్‌షిప్పులు పొందాలన్నా కిటెండేవన్లుతప్పవు. వృత్తివిద్య లలో సామాన్య ప్రజానీకంపాట్లు చెప్ప నవి లేదు. వాటిలో చేరాలంటే ఎన్నో అవస్థలు పడాలి. ఎంతమందినో అక్కడుంచాలి. ఇతరులపై ఆధారపడకుండా తనకుతానుగా చేరడం దుర్లభమవుతున్నది. తన దుస్థితికి తగ్గట్టుగా ఉన్న చదువును క్రిందకు తగ్గించుకున్నా ఆర్థికపరిస్థితులలో చదువుకో వ్యవస్థితాత్మకము చెప్పనవసి వస్తున్నది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వైద్యశాఖవారు 18 జిల్లా సహాయకనర్సు మంత్రసాని కోర్సులను యేర్పాటుచేసి నడుపుతూవున్నారు. దీనికి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రులు, హెడ్ క్వార్టర్సు ఆసుపత్రులను కేంద్రాలుగా తీసుకొన్నారు. జిల్లా చీఫ్ మెడికల్ ఆఫీసరు (హెల్త్) అధ్యక్షులుగా మరికొన్ని ఆసుపత్రులందు ఈ కేంద్రాలను విస్తరింపజేశారు వైద్య సహాయములేక కేవలం ప్రయోజకులు దాక్టర్లు నర్సులపై ఆధారపడవలసి వస్తున్నది గ్రామసీమలలో, కనీసం సరియైన మంత్రసాని కూడా దొరకక అవస్థలు, అపాయములు ఎదుర్కొనవలసి వస్తున్నది, ఈ శిక్షణా కేంద్రాలు ఏర్పాటుచేసి మంత్రసానులనుతయారుచేయడం సర్వత్రా హర్షింపతగ్గ విషయం. అన్నిటితోపాటు సామాన్యులు వీటియందు చేరాలన్నా యెన్నో చిక్కులు పడవలసి వస్తున్నవి.

1964 డిసెంబరు 5 వ తేదీలోపల సహాయకనర్సు మంత్రసాని కోర్సులో చేరదలచిన వారు దరఖాస్తులు పంపుకోవలసినదిగా ఆయా కేంద్రములవారు ప్రకటించి యున్నారు. 7 వ తరగతినందు ఉత్తీర్ణులై వుంటే చాలనన్నారు. శిక్షణాకాలం 2 సం॥రాలో నెలకు రు 50/-లు స్టయిపండు, ఉచితవసతి ఇస్తామని అన్నారు. ఆయా కేంద్రములలో, ప్రభుత్వమే ఏర్పాటు చేసి నడుపుతున్న హాస్టల్సునందే విధిగా వుండాలన్నారు. కనిష్టపక్షంలో మీసేవ చేయాలికి ఎంతో అవసరమన్నారు. అంతాపైకి బాగా కన్పిస్తూ వుంది. ప్రతివారు చేరాలనే ఆశక్తి రేకెత్తుతున్నాయి. పై వచ్చలో గుంటకఅన్న విషయం లోతుగా దిగి ప్రయత్నించే వారికి తెలుస్తుంది.

వాస్తవంగా యీ కోర్సుకు 7 వ తరగతి విద్య సరిపోదు. ప్రకటించినట్లుగా యెక్కడా 7 వ తరగతి వారిని తీసుకోలేదు. మన విద్యావిధానపు దుస్థితే అందుకు కారణమవుతూంది. 8 వ తరగతి ప్యాసు అయితే దాదాపున్నహాయ్యరు గ్రేడ్ టీచరు ట్రయినింగుకు యస్. యస్. యల్. సి. తప్పినవారు ప్రత్యక్షమౌతారు. సెకండరీగ్రేడ్ టీచరు ట్రయినింగుకు సి. యు. సి. వారు హాజరవుతారు. అర్హత దుస్థితికి, అందుబాటులోలేని చదువులు తోడుకాగా ప్రభుత్వములో పెట్టుకొన్న ఆశలు తల్లక్రిందులౌతూ వున్నాయి. తన దుస్థితిని బట్టి చదివిన చదువును తగ్గించుకొని తక్కువవాటికి ఎగబడితే పరిస్థితులు తప్పుతున్నాయి. మిగతా వాటితోపాటు యీ సహాయక నర్సు- మంత్రసాని కోర్సుకుహాజా యస్. యస్. యల్. సి. తప్పినవారు, ప్యాసు అయినవారు దరఖాస్తులు పంపడం అధికసంఖ్యలో జరిగింది.

యస్. యస్. యల్. సి. మొదటి సంవత్సరమే ప్యాసు అయి, మంచిమార్కులు తెచ్చుకొని నర్సు ట్రయినింగులో చేరే అభిలాషగల ఒక విద్యార్థిని విషాదగాథ వింటుంటే నడిపోడు సంవత్సరాల తర్వాత మనమెక్కడున్నామా యని ప్రశ్నించుకోవలసి వస్తున్నది. రాయలో నర్సుగా చేరాలని గత మూడు సంవత్సరములనుండి పడిన క్రమను ఆమెవెళ్ళబుచ్చింది. తన చదువును బట్టి యీసీటు అయినా దొరుకుతుందని, ఖర్చు పూర్తిచేసి రాయల్‌నర్సుకు పెళ్ళవచ్చునని ఆత్మసంతృప్తిని కనపరిచింది. ఆ అదృష్టవిద్యార్థికి యీ సీటుగూడా దొరుకుతుందనే గ్యారంటీగూడాలేదు. ఆ యా కేంద్రాలలో 15 నుండి 20 మందిని మాత్రమేతీసుకుంటాడు. వచ్చిన అప్లికేషన్లు వందల సంఖ్యలో వున్నాయి. ఒకేసారి సీటు దొరికినా ప్రవేశములోవున్న కష్టతర పద్ధతులవలన అందుచేర వీలు లేకుండాపోతుంది.

అభ్యర్థులనందరిని ఇంటర్వ్యూకు రమ్మని శ్రీముఖాలు పంపాడు. ఎవరి అర్హులు వారివే నన్నారు. పెద్దెట్టు అయిన అభ్యర్థులు వాళ్ళంతవాళ్లుగా విద్దంచేసుకోవలసిన వస్తువులు జాబితాను ఆశ్రీముఖంలో పొందువరచారు. ఆ జాబితానుచూచి యెంతోమంది నివ్వాహ, నిస్సహాయులను చూపారు. తామ అందుచేరే అవకాశాలే లేవనుకున్నారు. ఎందుకంటే భోజనానికి రూ. 40/ లు పుస్తకాలకు రూ.30/లు అడ్వాన్సు కట్టాలి ఆదాయిత ప్రకారం సుమారు రూ. 400 లు ప్రతివారికి కావలసివుంటున్నది. సంత్రసాని దడువులో ప్రవేశించాలంటే యీ మొత్తమును వారంరోజులలో అప్పుపెట్టగల కాహాత్తు యెంతమంది కుటుంబిని? చేరదలచిన వారు నిధ్యమ స్థితిలోనూ పేదువారను కుంటాం రూ 1200 లకు అన్ని హామీలతో వ్రాసి యివ్వాలట! స్టయిపండు యిచ్చే ప్రతివృత్తి విద్యకు దారు వ్రాసియిచ్చే ఎస్టతిపుంది, తగిన హామీలు చూపగల కాహాతురేక యెంతోమంది విద్యారంగమునకు వీ ద్యోగు ఇస్తున్నారు. వందల అప్పు చేయగల స్థితి వీలకు దారులు వ్రాయగల పరిస్థితులు అందరికి వున్న వనే తలంపు ప్రభుత్వాని కున్నట్లుంది. సామాన్యుని దుస్థితులూరవ్వ తెరా పరిశీలింపుంటే ఈలాంటి కాకట్టులుపెట్టే విధానము చేపట్టవుండేదికాదు.

నర్సు ట్రయినింగులకు ప్రభుత్వమే డ్రెస్సులు యివ్వవలసివుంది. అలా యిచ్చిన నాడే ప్రోత్సాహకరంగా ఎంతోమంది చేరగలుగుతారు. మొత్తంగా చూచి లక్షలవుతుందని అనవని చేయ విరమించినట్లుగా వుంది. ప్రభుత్వమే హాస్టల్సు నడుపుతూవుంది. భోజనానికి రూ 40 లు అడ్వాన్సులు తీసుకునే పరిస్థితి లెందుకు గట్టుతున్నాయో తెలియబలేదు. గుంటూరు జనరల్ ఆసుపత్రి వగైరా హాస్టల్సులు నందు వచ్చే స్టయిపండు రు 50 లలో రు32లు భోజనానికి మినహాయించుకొని మిగతా రు 18 లు విద్యార్థినుల కిస్తున్నారు. రెండు సంవత్సరములలోరు 432 లు యిస్తున్నారు. డ్రెస్సులు వగైరా ప్రభుత్వమే యిచ్చి ప్రతి నెలా స్టయిపండునుండి మినహాయింపు చేసుకోవచ్చు. అలా చేసినవారు ఒకేదఫా రు 400లు తరకు అప్పుకు బాదలుపడే పరిస్థితులు అభ్యర్థులకు వుండవు ఈలాంటి పద్ధతిని చేపట్టకపోతే పేద అభ్యర్థులు యిందులోచేరటం కష్టమవుతుంది.

ఈ ట్రయినింగు 2 సంవ॥ కాలములో రు 1200 లు ప్రభుత్వస్టయిపండుగా ఇస్తున్నది ట్రయినింగు పూర్తిఅయిన తర్వాతమంత్రసాని పనిని తప్పక చేస్తాననే హామీ యివ్వాలి అందుకు అచ్చే స్టయిపండుకు పెక్యూరిటీ సాధ్యేవను సర్టిఫికెట్టు యివ్వాలి. ఇలా హామీలు వ్రాసియిచ్చి తీరా వచ్చిన తర్వాత విరుద్యోగులుగా, యెవరి వ్యక్తులు వారే అనుకున్నవిస్తూ తిరిగేవాళ్లను చాలమందిని చూస్తున్నాం. ఏదబడుతైనా, ఏవ్వ త్తివిద్యకైనా నాతిరిసరదుపరి వుద్యోగాలు యిస్తానని హామీ యేనాడూ ప్రభుత్వం యిచ్చియుండలేదు పరిపాలకులు యివ్వలేని హామీలను పాలితులు యివ్వాలట! ఇదే తుర పోవడిస్థు తరహా ప్రజాస్వామ్యం!

ఈ ప్రభుత్వం అయా కేంద్రములకు కావలసిన నిధులను కేటాయించవలసిన అవసర మెంతోయుంది. ఆ నిధులనుండి స్టయిపండ్సు వచ్చువరకు భోజనాది కార్యక్రమములను నిర్వర్తించవచ్చు. డ్రెస్సులు, పుస్తకాలు వగైరాలకు వారిని మొత్తములను స్టయిపండ్సునుండి ప్రతి నెలా అమలు చేయవచ్చు కాకట్లు హామీలులేని విద్యాధికారము అమలు పరచవలసిన అగత్యమెంతోవుంది. అలా చేయనినాడు స్థిరాస్తులులేనివారు వీటియందుచేరు కష్టం అస్తులు లేనివారు చేరాలంటే మానాభిమానాలు కాకట్టు పెట్టవలసిన పరిస్థితులు ప్రభుత్వమే కల్పిస్తూవుంది ఈ మార్పులను అమలు జరిపినానాడే సామాన్యులు గూడా వీటియందు చేరవీలు గల్గుతుంది "అంగట్లో అన్నీ వున్నా అల్లుని నోట్లో శనిలాగ"తయారైయున్న యీ బాధ్యతను పత్వరమే తొలగించి జన సామాన్యమున కందుబాటులో వుండే పరిస్థితులను ప్రభుత్వం కల్పించవలసివుంది.

—మంచాల నరసింహారావు

పశ్చిమ గోదావరి జిల్లాలో మహిళా సంఘాల సమాఖ్య

ఏర్పరుస్తూ పెనుగొండలో జరిగిన జిల్లా మహాసభ నిర్ణయం:

అధికధరలను అరికట్టాలని అభ్యర్థన

పశ్చిమ గోదావరిజిల్లా మహిళాసంఘాలసభ పెనుగొండలో ఈ నెల రెండవ వారంలో కేంద్ర సంక్షేమ బోర్డు అధ్యక్షురాలు శ్రీమతి దిగువమర్తి బుచ్చి కృష్ణమ్మగారి అధ్యక్షతను జరిగింది. సుప్రసిద్ధ రచయిత్రి శ్రీమతి ఓబుల కూరి లక్ష్మీకాంతమ్మ సభను ప్రారంభించారు.

జిల్లాలోని మహిళా సంఘాల ప్రతినిధులు సుమారు 150 మంది సభకు వచ్చారు. శ్రీమతి బుచ్చికృష్ణమ్మ ఎతాకాన్ని ఆవిష్కరించారు.

జిల్లా మహిళా సంఘాల సమాఖ్యను ఏర్పరచాలని అందుకు తగిన కార్యక్రమాన్ని తీసుకోవాలని సభలో నిర్ణయించారు. వివిధ జాబితాకాల ప్రతినిధులతో ఒక కమిటీని కూడా ఎన్నుకున్నారు.

మధ్యాహ్నం జరిగిన బహిరంగ సభకు 500 మంది స్త్రీలు వచ్చారు. పెనుగొండ మహిళాసంఘాధ్యక్షురాలు శ్రీమతి నూలి బుచ్చిరాజు స్వాగతం చెప్పారు. శ్రీమతులు ఓబుల కూరి లక్ష్మీకాంతమ్మ, బుచ్చి కృష్ణమ్మ, వంకాయల సరోజినీదేవి, కస్తూరిబాయి, గోపరాజు సీతాదేవి తదితరులు మహిళా సంఘాల కార్యక్రమం గురించి మాట్లాడారు.

ప్రసాని నెహ్రూ, డాక్టర్ అబ్దుల్‌మాంధార్లమృతుకి సంతాపం వెలిబుచ్చుతూ తీర్మానించారు.

ఆహార అధిక ధరలను అరికట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోవాలనీ, మిగులు ఆహార ధాన్యాలను మాత్రమే రాష్ట్రంనుండి ఎగుమతి చేయాలనీకోరుతూ పెనుమంట్ర పంచాయతీసమితి ముఖ్యసేవిక కుమారి బ్రహ్మావతి ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సభవారు ఆమోదించారు.

పెనుగొండ హైస్కూలు విద్యార్థినులు "స్త్రీలకు ప్రత్యేకము" అను నాటికను, పండిత విట్లూపు మహిళా సంఘ బాలికలు "నృత్యము"ను ప్రదర్శించారు.

పెనుగొండ మహిళాసంఘ కార్యదర్శి శ్రీమతి జ్వాది లక్ష్మీనరసాయమ్మ వందన సమర్పణతో సభ ముగిసింది.

ఇదే సందర్భంలో పెనుగొండ మహిళా సంఘ వార్షికోత్సవంగూడా జరిగింది.

(శీ వ కాలం తరువాయి)

ఒకతల్లిగూడా అయింది.

వీటన్న

రేడియో

బుధవారం, డిసెంబరు 30
శక 1886 ★ ఫుష్య 8

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉదయం: 6.30 సుప్రభాతం, ప్రసార విశేషాలు, తిరుప్పావై, వ్రతవిధి; 6.40 అం. వా: 6.45 భక్తిరంజని; 6.55 సూక్తిముక్తావళి; 7.00 శె. వా: 7.15 కదంబం, 7.30 చిత్రపు సత్యాదేవి; 8.00 అం. వా: 8.15 హై. రిలే; 8.30 హై. వలె; 9.00 సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికులకు; 1.00 హై. రిలే; 1.30 లలితసంగీతం; 1.40 హిం. వా: 1.50 శె. వా: 2.00 సమాప్తి.

సాయంత్రం: 6.00 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాం. వా: 6.15 వ్రస్తుతాంశం; 6.20 గ్రామస్థులకు; 7.00 శె. వా: 7.15 గ్రామస్థులకు; 7.30 మ. రిలే; 8.55 వ్రస్తుతాంశం; 9.00 అం. వా: 9.15 అంగ్లమున; 9.25 విశాఖ సంగీతం; 9.30 ది. రిలే; 9.45 మ. రిలే; 10.30 అం. వా: 10.35 11.00 సమాప్తి – జన గణ మన.

హైద్రాబాద్ – ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉదయం: 6.30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ; 6.40 అం. వా: 6.45 భక్తిరంజని; ప్రయాగ రంగదాస కీర్తనలు; 6.55 సూక్తిముక్తావళి; డమ్మపదు; 7.00 శె. వా: 7.15 సంకీర్తనం; 7.30 మధుర మణి అయ్యర్; 7.45 బయార్; 8.00 అం. వా: 8.15 లలితసంగీతం; 8.30 తమిళిన్; 9.00 సమాప్తి.

మధ్యాహ్నం: 11.45 ఉన్నత పాఠశాలకు (ఉర్దూ); 12.15 హై. ది. రిలే; 12.30 ది. రిలే; 1.00 మహిళాసమాజం; 1.30 వీణ; 1.40 హిం. వా: 1.50 శె. వా: 2.00 కన్నడ శ్రోతలకు; 2.10 ఉ. వా: 2.20 ఎస్. ఎస్. రతన్ అంకర్; 2.30 సమాప్తి.

సాయంత్రం: 6.00 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాం. వా: 6.15 వ్రస్తుతాంశము; 6.20 హై. ది. వలె; 7.00 శె. వా: 7.15 హై. ది. వలె; 8.55 వ్రస్తుతాంశం; 9.00 అం. వా: 9.15 ఉ. వా: 9.30 రి. రిలే; 9.45 హై. ది. వలె; 10.30 అం. వా: 10.35 హై. ది. వలె; 11.00 సమాప్తి – జన గణ మన.

హైద్రాబాద్ – బి

కడప

265.1 మీ (1130 కిలోసై)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)

సాయంత్రం 6.00 నుండి రాత్రి 9.30 వరకు

39.42 మీ (7555 కిలోసై)
(హైదరాబాద్ మాత్రమే)

ఉదయం: 6.30 హై. ఎ వలె; 7.45 సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై.)

6.00 హై. ఎ వలె; 9.00 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)
(హైదరాబాద్ మాత్రమే)

మధ్యాహ్నం: 11.45 తమిళిన్; 12.30 హై. ఎ వలె; 1.30 ఎస్. పి. వసంత కోకిలం; 1.40 హై. ఎ వలె; 2.01 వాద్య వైవిధ్యం; 2.30 సమాప్తి.

సాయంత్రం: 6.00 హై. ఎ వలె; 6.20 గ్రామస్థులకు; 7.00 శె. వా: 7.15 గ్రామస్థులకు; 7.30 వంగిశోత్సవం; 8.55 హై. ఎ. వలె; 9.15 చెన్నుకోయ్గ వార్తలు; 9.30 హై. ఎ వలె. 9.45 వంగిశోత్సవం; 10.30 హై. ఎ వలె; 10.35 వంగిశోత్సవం; 11.00 సమాప్తి – జన గణ మన.

మద్రాస్ – బి

211.3 మీ (1420 కిలోసై)

60.98 మీ (4920 కిలోసై)

ఉదయం: 6.40 అం. వా: 6.45 మంగళ గానం; 7.00 శె. వా: 7.15 వాద్యగోష్ఠి; 7.30 అయ్యంగార్ కృష్ణన్; 8.00 అం. వా: 8.15 సమాప్తి.

211.3 మీ (1420 కిలోసై)

41.90 మీ (7160 కిలోసై)

12.30 సమాప్తి.

మధ్యాహ్నం: 12.00 కార్మికుల కార్యక్రమం; 12.30 సమాప్తి.

1.00 కదంబం; 1.30 అం. వా: 1.40 గీత మంజరి; 1.50 శె. వా: 2.00 సమాప్తి.

సాయంత్రం: 6.30 పాశ్చాత్య సంగీతం; 8.00 అం. వా: 8.05 ప్రాంతీయ శెయిదిగళ్; 8.30 రాజావరణ సూచన, స్థానిక ప్రకటనలు; వాణిజ్య వార్తలు; అంగ్లం; 8.30 కార్యక్రమ వివరణ – తమిళం; 8.35 వంగిశోత్సవం (మద్రాస్ నగరంలో జరిగిన వంగీత కచేరీల మంది కొన్నిముక్తాలు); 7.00 శె. వా: 7.15 వంగిశోత్సవం (మద్రాస్ నగరంలో జరిగిన వంగీతకచేరీలమంది కొన్ని ముక్తాలు); 8.55 వ్రస్తుతాంశం; 9.00 అం. వా. 9.15 అంగ్లమున; 9.30 ది. రిలే; 9.45 పాశ్చాత్య సంగీతం; 10.30 అం. వా: 10.35 ప్రసార సమాప్తి – జన గణ మన.

అయుబ్‌ఖాన్‌కు వ్యతిరేకంగా ప్రజలు ఇది కరకే తీర్పు చెప్పారని పాకిస్తాన్ ఎన్నికల పై వ్యాఖ్యానిస్తూ జమాత్-ఇ-ఇస్లామి పార్టీ అధ్యక్షుడు మౌలానా అబుల్‌అలాయిమాదూద్ ప్రకటించాడు.

సముద్రపు నీటినుండి మంచినీరు

భూమిపై భాగంలో 70 శాతం సముద్రాలతోనే నిండివుందని అందరికీ తెలిసిన విషయమే. కాని భూమిమీద కావలసినంత మంచినీరులేదు. దక్షిణకొరియా దేశాలు నీరులేని ప్రాంతాలలోను ఎడారులలోను వున్నాయి. అక్కడి వారంతా ఆ ప్రాంతంలో వుండేమంచి నీటి మీద మాత్రమే ఆధారపడి వుండవలసి వస్తోంది.

కాని యీ "మంచినీటి దాహం" వున్నది ఒక్క ఎడారులలోనేకాదు. పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన చాలా దేశాలను కూడా నే డీ సమస్య ఎదుర్కొంటూంది. అమెరికన్ ప్రతినిధుల సభలో ఒక కమిటీ నమర్పించిన వివేదికలో 1870 నాటికి అమెరికాలో మంచినీటి కొరత ఏర్పడవచ్చునని చెప్పబడింది. ఆ నివేదికలో చాలా ఆసక్తిదాయకమైన విషయాలు తెలియజేయబడ్డాయి. 1940 లో ఆ దేశంలో వాడుకనేదానికంటే రోజుకు 412000 మిలియనుటన్లు అదనంగా వుండేవి. కాని 1960 నాటికి పరిస్థితి మారిపోయింది, రోజుకి 80,000 మిలియను టన్ల మంచినీటికొరత ఏర్పడింది.

ప్రపంచంలో నీరులేక ఎండిపోయిన భూభాగం అత్యధికం హెక్టార్లుంది. ఉదాహరణకు అటువంటి ప్రాంతాలలో ఒకటి మధ్యఆసియాలోని కారాకుమ్ ఎడారి.

నీరులేకపోవడంవల్ల గతంలో అది ప్రాణరహితమైన ప్రదేశంగా వుండేది. ఇప్పుడు సోవియట్‌యూనియన్ అక్కడ పెద్దనందకాలువ లను తవ్వి కార్యక్రమంతీసుకుంది. ఎడారుల మధ్యలో కాలువలుతవ్వబడుతున్నాయి. నదులు, పూట కాలాలు ఉపయోగించబడుతున్నాయి. అయినప్పటికి ఆ నీటివనరులు చాలవు. అదే సమయంలో అక్కడికి దగ్గరలోనే సముద్రాలున్నాయి. ఆ సముద్రపు నీటిని వినియోగించుకోవడం ఎలాగా అని ప్రజలు చాలా కాలంగా ఆలోచిస్తున్నారు.

ప్రారంభం జరిగింది

ఎప్పుడో 1881లోనే రష్యన్ ఇంజనీర్లు కాస్పియన్ సముద్రతీరంలో క్రాస్నొవోడస్క్ అనేచోట దేశపు మొదటిబొట్ట మంచినీటి బట్టీని నెలకొల్పారు. తరువాత అటువంటి బట్టీలే బాకూలోను, తదితర పట్టణాలలోను అందనాలు తెలుస్తున్నాయి.

వసింకల కిలోవాట్ల రియాక్టరు రోజుకి 2 లక్షల కిలోవాట్ల విద్యుచ్ఛక్తినీ. అదే సమయములో 2 లక్షల ఘనపు మీటర్ల మంచి నీటిని కూడ సప్లయి చేయగలదు.

ఈ మంచినీటిని బట్టీ, యంత్రాల సహాయం గించే రియాక్టర్లు ఫాస్ట్‌బ్రీడర్ రకం రియాక్టర్లు అయితే ఉత్తమమైనవి. వాటిలోవున్న లాటు యురేనియం – 235 ను ఉపయోగించుకో దానికి వీలుపడటమేగాక. అది సమయంలో అది యురేనియం- 233 ఐసోటోపుగా మారుతుంది. ఈ ఐసోటోపియం అనే అణు ఇంధనాన్ని కూడా ప్రోగుచేస్తుంది. ఈ ప్లూటోనియమను అ రియాక్టరుకే తిరిగి ఇంధనంగా ఉపయోగించవచ్చు. దీనివల్ల మంచి నీరు చౌకగా లభిస్తుంది.

ఈ మంచినీటిని యంత్రాల సహాయమైన యురేనియమను కూడా ఉపయోగించగలవు సామాన్యంగా, అణుశక్తిగా నముద్రపునీటిని మంచి నీటిగా చేసే శక్తివంతమైన బట్టీ యంత్రాలను పారిశ్రామిక నగరాలకు మంచి నీటిని సప్లయి చేయడం కోసం నిర్మించడంలో అధిగమించదగిన కష్టాలేవి లేవు.

కాలం గడచిన కొద్దీ, యీ భూమిమీద సముద్ర తీరాలలోను, ఉప్పునీటి సరస్సులవద్ద ఇలాంటి ముఖ్యమైన మంచినీటిబట్టీ యంత్రాలు లేకుండా నివసించడం కష్టమైపోతుంది. ఎడారులు పద్నాలి చెట్లతో నిండిన యీ మహాదాళయం కోసం, శాంతి కోసం, అభ్యుదయం కోసం, వివిధ దేశాలలోని శాస్త్రజ్ఞులు తమ ప్రయోగశాలల్లో నిరంతరం కృషిచేస్తున్నారు.

చౌఎన్‌లై నివేదికపై చైనా పార్లమెంటు చర్చ ప్రారంభం

హాంగ్‌కాంగ్, డిసెంబరు 27

చైనా ప్రభుత్వ కృషిని గురించి ప్రధాని చౌ ఎన్ లై సమర్పించిన నివేదికపై మూడు రోజుల గ్రూపు చర్చలు జరిగిన తదనంతరం నిన్న పార్లమెంటులో చర్చ ప్రారంభమైనదని నవచైనా వార్తాసంస్థ నేడు ప్రకటించింది.

ఈ నివేదికపై మాట్లాడిన అనుగుణ సభ్యులు నివేదికను పూర్తిగా బలపరుస్తూ మాట్లాడారని ఈ వార్తా సంస్థ ప్రకటించింది.

భీమా ఉద్యోగులకు వైద్య సౌకర్య పథకం

కరువుభత్యం హెచ్చింపు

బొంబాయి, డిసెంబరు 27

జీవితభీమా కార్పొరేషన్ ఉద్యోగులకు వచ్చేఏటినుండి వైద్యసౌకర్య పథకం ప్రవేశ పెడ్తారు.

అఖిలభారత జీవితభీమా ఉద్యోగుల సంఘానికీ, కార్పొరేషన్‌కూ మధ్య జరిగిన ఒప్పందం వలికంగా ఈ వైద్య సౌకర్య పథకాన్ని ప్రవేశ పెడుతున్నారు

ఈ పథకంక్రింద జీవిత భీమా ఉద్యోగుల కుటుంబాలకు వైద్యానికి అయ్యే ఖర్చులను సంవత్సరానికి 50 రూపాయలు చెల్లిస్తాడు.

ఈ ఒప్పందం క్రింద కార్పొరేషన్ ఉద్యోగుల కరువు భత్యం కూడా హెచ్చిస్తాడు. గుమాస్తాలకు, సూపర్‌వైజర్ సిబ్బందికి దాని మూలవేతనంలో 6 శాతం. సబ్బార్డినేట్ సిబ్బందికి, 8 శాతం కరువుభత్యం పెరుగుతుంది.

ఈ ఒప్పందంపై ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీ రతన్‌సింగ్ జీవితభీమా కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ చైర్మెన్ శ్రీ డి. యస్. మెహతా నిన్న సంతకాలుచేశారని ఉద్యోగుల సంఘం చేసిన పత్రికా ప్రకటన బట్టి తెలుస్తున్నది.

నికరీపును ప్రతి పూర్తి సంవత్సరానికి ఒక మాసం ఇవ్వడానికి కార్పొరేషన్‌వారు అంగీకరించారు. ఈ నికరీపు ఉద్యోగిమొత్తం సర్వీసులో 16 నెలలకు మించరాదు. ఉద్యోగ విరమణ వయస్సు 60 సంవత్సరాలు.

ఉద్యోగ సంఘాల మహాసభకు, సంఘం పనిమీద వెళ్ళేవారికి సంవత్సరానికి 9 రోజుల ప్రత్యేక సెలవు మంజూరు చేస్తారు. ఈ ఒప్పందం రెండేండ్లపాటు అమలులో ఉంటుంది.

నాగార్జున సంస్కృతి సభలో శ్రీ అమరేంద్ర ప్రసంగం

విజయపురి, డిసెంబరు 24

నాగార్జున సారస్వత సాంస్కృతిక సమితి సమావేశం శ్రీ జి. సుబ్బారావు (అక్కొంట్సు ఆఫీసరు) అధ్యక్షతను 20వ తేదీన జరిగింది.

సమితి కార్యదర్శి శ్రీ యస్. కె. నరసింహారావు అతిథులకు స్వాగత వచనాలు పలికారు. శ్రీ ఆర్. వి. విద్యాసాగర్ (అడ్వొకేట్, హైదరాబాద్) "మన రాజ్యాంగము – దాని భవిష్యత్తు" అనే విషయాన్ని గురించి ఉపన్యసించిన తర్వాత శ్రీ అమరేంద్ర 'సాహిత్యం – సౌరభం" అను విషయం మీద ప్రసంగిస్తూ ఇలా అన్నాడు, "సాహిత్యం, సంస్కృతి, జీవితానికి అవసరాన్ని సాధిస్తాయి. సార్వజనీనమైనవి. విశ్వ శ్రేయస్సును కాంక్షించేదీ నిజమైన సాహిత్యం. సానుభూతి, దయార్ద్రత, మానవహృదయ ప్రకటనం సాహిత్య సారనాదు. జీవిత ప్రతిబింబమే సాహిత్యం, చీకటి, వెలుగులు, మంచి చెడ్డలు, తెలుపు, నలుపులు సాహితీ ప్రపంచంలో ప్రతిబింబిస్తాయి."

శ్రీశ్రీ, జాషువా, వేమన, మిట్టపల్లి మొదలయిన ప్రఖ్యాత కవుల కావ్యాల నుండి శ్రీ అమరేంద్ర గేయగానం చేశారు.

సంయుక్త కార్యదర్శి శ్రీ వై. సత్యనారాయణ వందన సమర్పణ చేశారు.



బళ్ళారిలో ఇటీవల జరిగిన పాలదిగుంపరి పోటీలలో శ్రీ జి. ఎం. గాడిగారి అవుకు. 7 టిన్లు, 100 గ్రాముల పాలు యిచ్చినందుకుగాను, ప్రథమ బహుమతి వచ్చింది.

ఉన్నితన్ కమిటీ సిఫార్సులత్రోసివేతకు గ్రామోద్యోగుల హర్షం

తాడేపల్లిగూడెం, డిసెంబరు 26

ఉన్నితన్ కమిటీ సంఘాలను త్రోసివేసినందుకు ప్రభుత్వంవారిని కొనియాడుతూ, అదనపు పనికి, అదనపు భత్యం మివ్వవలెననీ, మునిసిపల్ ఎన్నికలలో గ్రామోద్యోగులు పోటీచేయుటకు అనుమతింపవలెననీ, తరచు రెవిన్యూ ఉన్నతాధికారులు, గ్రామరాజకీయులు శ్రీవర్యరాలకు గురికాకుండామాదాలం కోరుతూ ఇక్కడ జరిగిన ఆంధ్రరాష్ట్ర గ్రామోద్యోగ సంఘ రజతోత్సవ సభలో తీర్మానించారు.

ఆంధ్రరాష్ట్ర గ్రామోద్యోగుల సంఘ రజతోత్సవ మహాసభలు స్థానిక సినిమాహాలు శ్రీ కృష్ణా టాలాకీ టాకీసులో ఆంధ్రప్రదేశ్ రెవిన్యూశాఖ మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డిగారి అధ్యక్షతన జరిగింది. రాష్ట్ర సంఘ అధ్యక్షుడు శ్రీ కొడుమిల్లి వీరభద్రరావు, పశ్చిమ గోదావరిజిల్లా సర్పంచ్ అధ్యక్షులైన శ్రీ వి. శె. డి. వి. సత్యనారాయణరాజుగారలకు సన్మానం జరిపారు. సభకు సుమారు రెండువేలమంది హాజరైనారు.

కేంద్రకార్మికశాఖ మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య, రాష్ట్ర కానసభ్యులైన శ్రీ బావిలాల గోపాలకృష్ణయ్య తదితరులు పంపించిన శుభ సందేశములని రాష్ట్రసంఘ కార్యదర్శి శ్రీ బుద్ధవరపు వెంకట రత్నం తదితరులు, పశ్చిమ గోదావరిజిల్లా కానసభ్య, కానసమితి సభ్యులు సభలో పాల్గొని గ్రామోద్యోగులకు సలహా యిస్తూ మాట్లాడారు.

ప్రధాని నెహ్రూ, శ్రీ ద్వారం వెంకటస్వామి నాయుడుగారల మృతికి సంతాపము తెలియజేశారు.

సభను ప్రారంభిస్తూ పబ్లిక్‌వర్క్స్‌శాఖ మంత్రి శ్రీ ఎ. వి. సుబ్బారెడ్డిగారు గ్రామోద్యోగులమధ్య రైతాంగం మధ్య అహర్నిశలు సత్సంబంధ బాంధవ్యములు పుండాలన్నారు. ఇలాగాక గ్రామములలోని ఒక కక్షకు కార్యకర్త వహించి మరొకక్షలోని పేద రైతాంగమును బాధించేవారుగా గ్రామోద్యోగులు మారకుండా జాగ్రత్తవహించ వలె నన్నారు. నిరు పేదరైతుల అభ్యున్నతే దేశమునకు సంపదలకు పుష్టియన్నారు.

అధ్యక్షులు, రెవిన్యూ మంత్రి అయిన శ్రీ రామచంద్రారెడ్డిగారు మాట్లాడుతూ గ్రామోద్యోగులు మూడు సంఘములుగా సర్కారు, తిలాగాణా, రాయలసీమగా విడిపోవుట సంఘశ్రేయస్సుకు, ప్రభుత్వానికి ఇబ్బందికరమైన దన్నారు.

వారసత్వపుహక్కు కావలెననుట వాస్తవ పరిస్థితులలో దేశ కాలానుగుణ్యముగా లేదన్నారు. అర్థికంగా వెనుకబడ్డదేశము ఎదువటి దేశాభ్యుదయ ప్రణాళికలను అమలు పరచటం లేదు కావున గ్రామోద్యోగులు, తమహక్కుల కోసం పోరాడేటపుడు తమ బాధ్యతలనుకూడా వారు మరువరాదన్నారు.

ఇప్పటికి పన్నుల బకాయిలు ఐదు కోట్లు గలవనీ, అందు పశ్చిమ గోదావరి జిల్లా బకాయి 50 లక్షలనీ తెలిపారు. వారసత్వ విషయమై ప్రస్తావించి జాగీర్లు ఎస్టేట్లు రద్దయినపే కాలానుగుణము వారసత్వ హక్కులు రద్దు అగుటకూడా సహజమన్నారు. ప్రస్తుతమున్న మూడువాస్తు సంపదులు పెద్ద రేవనుగా ఏర్పడుట అత్యవసరమని సలహా యిచ్చారు.

చెకోస్లొవాకియాలో పాలు, గుడ్లు, మాంసం ఉత్పత్తి

చెకోస్లొవాకియాలో ప్రతిరోజూ వ్యవసాయసంస్థలు కొనుగోలు సంస్థలకు 50 లక్షల గుడ్లు, 70 లక్షల లీటర్లపాలు, 20 లక్షల కిలోగ్రాముల మాంసం అమ్ముతాయి. దీనిని 365తో హెచ్చవేస్తే సాలుసంఖ్య వస్తుంది. వ్యవసాయరంగం ప్రతిఏటా కొనుగోలు సంస్థలకు 15 లక్షల టన్నుల ధాన్యం. 70 లక్షల టన్నుల బంగాళాదుంపలు ఇస్తుంది.

అనేక ఇతర దేశాలతో పోల్చితే ఈ ఉత్పత్తి అధికమే; కాని చెకోస్లొవాకియా, తన అర్థికాభివృద్ధికి శాంతియుత పోటీకి పెట్టిన లక్ష్యంతో పోల్చితే ఎక్కువకాదు.

గడచిన పదేళ్ళలో, మాంసం కొనుగోలు 50 శాతం, కోళ్ళ కొనుగోలు 500 శాతం, గుడ్ల కొనుగోలు 100 శాతం పెరిగింది.

మిలాన్ వీనర్

ప్రజల జీవన ప్రమాణం పెరిగింది. ద్వితీయ ప్రపంచ యుద్ధానికి పూర్వ పరిస్థితితో పోల్చితే యీ ఆహార పదార్థాల సగటువాడకం రెండింతలయింది.

ప్రజలకు అధికంగా ఆహార పదార్థాలను సప్లయి చేయాలంటే వ్యవసాయ దినుసుల ప్రొక్యూర్‌మెంటు (కొనుగోలు) పద్ధతిలో మరగాలి. ద్వితీయ ప్రపంచ యుద్ధానికి పూర్వం పెట్టుబడిదారీ చెకోస్లొవాకియాలో ప్రైవేటు వ్యాపారులు వ్యవసాయ దినుసులను కొని, మార్కెట్‌లో అమ్ముతూ మంచి లాభాలు గడించేవారు. ధరలు పెంచేవారు, రైతులకు మాత్రం సరియైన ధరముట్టేదికాదు. ఈ దారి వదలేక చిన్నరైతులు సహకార సంఘాలు నెలకొల్పుకుని వాటిద్వారా తమ వ్యవసాయ దినుసులను అమ్ముకునేవారు. అయితే పెద్ద భూస్వాములు యీ సంఘాలను తమ అదుపులోకి తెచ్చుకుని వాటిని తమ స్వప్రయోజనానికి వినియోగించుకున్నారు.

1945 లో చెకోస్లొవాకియా విముక్తి పొందాక వ్యవసాయ సంస్కరణలు అమలు జరగడంతోటాటు ప్రభుత్వ కొనుగోలు సంస్థలు నెలకొల్పబడ్డాయి. క్రమంగా గ్రామాలలో సహకార వ్యవసాయోత్పత్తి సంఘాలు ఏర్పడ్డాయి. ప్రస్తుతం అవి, ప్రభుత్వ క్షేత్రాలూ వ్యవసాయోత్పత్తిని సాగిస్తున్నాయి.

చెకోస్లొవాకియాలో కేంద్ర కొనుగోలుసంస్థ దేశ మంతటాగల తన శాఖలద్వారా వ్యవసాయ దినుసులను కొంటుంది. ఈ శాఖలకు, ప్రాంతీయ సర్వీసులు, ఉత్పత్తి పరిశ్రమలు, ఆహారం నిలవచేసే కర్మాగారాలు వున్నాయి. కేంద్ర కొనుగోలు సంస్థ అధిక భాగం ఆహార దినుసులను కొనడమే కాకుండా, వ్యవసాయ రంగానికి, పారిశ్రామికంగా తయారయిన వస్త్రాగారం తదితర ముఖ్యమైన వస్తువులను సరఫరా కూడా చేస్తుంది.

కేంద్ర కొనుగోలుసంస్థ మాంసం, గుడ్లు, బంగాళాదుంపలు, మాసెగింజలు, గడ్డి, ఉన్ని తదితర ముఖ్యమైన వస్తువులను కొంటుంది. పాలు, పందదారదుంపలకంటే కొన్ని వస్తువులను ఆ యా ఫ్యాక్టరీలే కొంటాయి. పప్పు, కాయగూరలు కొనేందుకు ఒక ప్రత్యేకసంస్థ వున్నది. అది తిరిగి వాటిని కొనుగోలు దారులకు అమ్ముతుంది

అయితే వ్యవసాయ పదార్థాలను కొనే సంస్థలన్నీ కేంద్ర కొనుగోలు సంస్థకు లోబడే వుంటాయి. అది కొనుగోలు కార్యకలాపాలపై పర్యవేక్షణ జరుపుతూ రైతుల శ్రేయస్సు, సమాజశ్రేయస్సు కాపాడే నిబంధనలన్నీ పాటింపబడేటట్లు చూస్తుంది.

చెకోస్లొవాకియాలో రైతులు తమ వ్యవసాయ దినుసులు పట్టణాలలోని మార్కెట్లలో కొనుగోలు దారులకు అమ్ముకోవచ్చునుకూడా. వ్యవసాయ సహకార సంఘ సభ్యులు తమకు గల చిన్న స్వంత పొలాలలో వందే దినుసులను యీ విధంగా అమ్ముతారు. వ్యవసాయ సహకార సంఘాలు, ప్రభుత్వ కొనుగోలు సంస్థలకు తమ ఒప్పందాల ప్రకారం దినుసులను అమ్మవేశాక, మిగిలిన పనులను బయట అమ్ముకుంటాయి. సాధారణంగా పప్పు, కాయగూరలు, కోళ్ళు, గుడ్లు, మసాలాదినుసులను ఈ విధంగా అమ్ముతూ వుంటారు.

ప్రభుత్వ కొనుగోలు సంస్థలు ప్రతిఏటా ఆకురాలు కాలంలో, వ్యవసాయ సహకార సంస్థలలో ఒక ఏడాది కాలానికి సరుకుల కొనుగోలుకు ఒప్పందాలు చేసుకుంటాయి. ఈ ఒప్పందాలలో, ఏ ఏ రకాల దినుసులు ఎంతెంత ఎప్పుడు అమ్మాలో నిర్ణయించబడుతుంది. ధరలు తదితర షరతులన్నీ వాటిలో వుంటాయి కొనుగోలు సంస్థ, వ్యవసాయ సంస్థలకు నిత్యనాలు, ఎరువులు, చీడలను నిర్మూలించే పదార్థాలు మొదలైనవి సరఫరా చేయడం గురించి, తన నిపుణులను మంచి సలహా నివ్వడానికీకూడా ఒప్పందాలు చేసుకుంటుంది.

ఈ ఒప్పందాల ప్రాతిపదికపై వ్యవసాయ సహకార సంఘాలు తమ ఉత్పత్తినీ తమ సభ్యుల ఆదాయాలూ పెంచేటట్లు మారుతున్నాయి.

వ్యవసాయ సంస్థలకు పారిశ్రామికంగా తయారయిన వస్త్రాగారాన్ని సరఫరా చేయడం కొనుగోలు సంస్థల ప్రధాన కార్యకలాపాలలో ఒకటి. వ్యవసాయ క్షేత్రాలలో వస్త్రాగారం అత్యవసరమైనది. కాని అది నాణ్యమైనది కాదు. కాబట్టే కొనుగోలు సంస్థలు, ప్రోటీన్లు, క్రిమి సంహారక పదార్థాలు, విదుమిస్సలతో కూడిన వస్త్రాగారాన్ని ఫ్యాక్టరీలలో తయారుచేయించి సహకార క్షేత్రాలకూ, ప్రభుత్వ క్షేత్రాలకూ సప్లయిచేస్తాయి.

ఈ ప్రభుత్వ కొనుగోలు విధానం వలితంగా వ్యవసాయ, పారిశ్రామిక రంగాలు పరస్పర సహకారం నెరపుకుంటూ తమ ఉత్పత్తిని పెంచుకుంటూ సమాజానికి సేవ చేయగలుగుతున్నాయి.

జనవరి 10వ తేదీన దివి తాలూకా చెరుకు ఉత్పత్తిదారుల సభ

మోపిదేవి, డిసెంబరు 26

కృష్ణాజిల్లా, దివితాలూకాలో చెరుకు ఉత్పత్తిదార్ల మహాసభను జనవరి 10వ తేదీన వక్కలగడ్డలో జరపాలని, డాక్టర్ గద్దె వెంకట కృష్ణయ్యగారి అధ్యక్షతను 24వ తేదీన జరిగిన ఒక సమావేశంలో నిర్ణయించారు.

మహాసభకు సన్నాహాలు జరుపుటకు 11 మందితో సన్నాహక కమిటీని ఏర్పాటు చేశారు. ఈ మహాసభకు వ్యవసాయ శాఖా మంత్రిని, వ్యవసాయ శాఖ అధికారులను, రైతు సంఘ నాయకులు శ్రీ పై. వి. కృష్ణారావుగారిని, స్థానికశాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులు సమితి అధ్యక్షులను ఆహ్వానించారు. మహాసభ ఉత్పత్తిదార్లను ఎక్కువ మందిని సమీకరించాలని నిర్ణయించారు.

శ్రీ కూన అప్పలసూరి మృతి

కనిమెట్ల, డిసెంబరు 25

శ్రీకాకుళం జిల్లా పీపులుపేటతాలూకా కనిమెట్ల గ్రామ వాస్తవ్యుడు శ్రీ కూన అప్పలసూరి (65 సం॥) గారు ఈ నెల 20న రక్తగ్రహణివలన దివంగతులయారు.

వీరు 1934 నుండి కాంగ్రెసు ఉద్యమం మొదలైనదేస్తూ 1942 ఉద్యమములో పాల్గొని 3 మాసములు జైలుశిక్ష అనుభవించారు. రాజకీయ బాధితులకు ప్రభుత్వం యిచ్చిన సహాయం కూడా వీరి కందలేదు దీనికై జరిగిన కరస్పాండెన్సు బట్టులు వీరు దివంగతులయినకి అన్నుగా మారింది.

వీరి పెద్ద కుమారుడు శ్రీ నారాయణమూర్తి శ్రీకాకుళం తాలూకా కమ్యూనిస్టుకమిటీ సభ్యులు.

వారి కుటుంబమునకు సానుభూతి తెలియజేస్తూ శ్రీకాకుళం తాలూకా కమ్యూనిస్టు పార్టీ సందేశం పంపింది.

చిలకలూరిపేటలో నాటక, నాటిక పోటీలు

చిలకలూరిపేట, డిసెంబరు 26

శ్రీ అనుదోదయ కళావరిషత్‌వారి ఆధ్వర్యాన రాబోవు ఫిబ్రవరి 22 నుండి 28 వరకు రాష్ట్ర, రాష్ట్రేతర స్థాయిలో నాటక, నాటిక, ఏకపాత్రాభినయ పోటీలు నిర్వహించబడుతాయి. కాన పోటీలో పాల్గొను సమాజాలవారు 1965 జనవరి 20వ తేదీలోగా "మల్లెల బుద్ధయ్యనాయుడు, అనుదోదయ కళా పరిషత్, పందిరిపురం, చిలకలూరిపేట"కు వ్రాసి దరఖాస్తులను, వివరములను పొందవచ్చును.

సత్తెనపల్లిలో బాల్ బ్యాడ్మింటన్ పోటీలు

సత్తెనపల్లి, డిసెంబరు 24

గుంటూరు జిలా సత్తెనపల్లి పట్టణ రిక్షా డ్రైవర్ల సమావేశం డిసెంబరు 20న శ్రీ పరిచూరి వెంకటరెడ్డి అధ్యక్షతను జరిగింది యూనియన్ నిర్మాణానికి జరిగిన కృషినిగురించి కార్యదర్శి శ్రీ కె. వెంకటేశ్వర్లు చెప్పారు. శ్రీ పుచుంగాక వెంకటపతి, శ్రీ బావిలాల గోపాలకృష్ణయ్యగార్లు మాట్లాడారు.

పట్టణములోనున్న 70 మంది రిక్షా డ్రైవర్లలో 60 మంది తమయూనియన్‌లో సభ్యులుగా చేరాము. యూనియన్ మరికొన్నిచేయుటకు నిర్ణయించు కొన్నారు.

కొనుగోలు సంస్థల ప్రధాన కార్యకలాపాలలో ఒకటి. వ్యవసాయ క్షేత్రాలలో సభ్యగ్రామం అభివృద్ధిపరుచుట. కాని అది నాణ్యమైనది కాదు. కాబట్టే కొనుగోలు సంస్థలు, ప్రోటీన్లు, క్రిమి సంహారక పదార్థాలు, విదుమిస్సలతో కూడిన వస్త్రాగారాన్ని ఫ్యాక్టరీలలో తయారుచేయించి సహకార క్షేత్రాలకూ, ప్రభుత్వ క్షేత్రాలకూ సప్లయిచేస్తాయి.

ఈ ప్రభుత్వ కొనుగోలు విధానం వలితంగా వ్యవసాయ, పారిశ్రామిక రంగాలు పరస్పర సహకారం నెరపుకుంటూ తమ ఉత్పత్తిని పెంచుకుంటూ సమాజానికి సేవ చేయగలుగుతున్నాయి.

వ్యవసాయ సంస్థలకు పారిశ్రామికంగా తయారయిన వస్త్రాగారాన్ని సరఫరా చేయడం కొనుగోలు సంస్థల ప్రధాన కార్యకలాపాలలో ఒకటి. వ్యవసాయ క్షేత్రాలలో సభ్యగ్రామం అభివృద్ధిపరుచుట. కాని అది నాణ్యమైనది కాదు. కాబట్టే కొనుగోలు సంస్థలు, ప్రోటీన్లు, క్రిమి సంహారక పదార్థాలు, విదుమిస్సలతో కూడిన వస్త్రాగారాన్ని ఫ్యాక్టరీలలో తయారుచేయించి సహకార క్షేత్రాలకూ, ప్రభుత్వ క్షేత్రాలకూ సప్లయిచేస్తాయి.

ఈ ప్రభుత్వ కొనుగోలు విధానం వలితంగా వ్యవసాయ, పారిశ్రామిక రంగాలు పరస్పర సహకారం నెరపుకుంటూ తమ ఉత్పత్తిని పెంచుకుంటూ సమాజానికి సేవ చేయగలుగుతున్నాయి.

గోవాముఖ్యమంత్రి ఒకనెల జీతాన్నివామేశ్వరం తుఫాను బాధితులకు విరాళమిచ్చారు.

క్రీడలు

కోరుకొండ సైనికస్కూలు వారిచే పాటించని ప్రకటనలు

మహాశయా,

24-11-1963 వ తేదీని ఒక ఇంగ్లీషు పత్రికలో కోరుకొండ సైనికస్కూలు ప్రిన్స్‌పాల్ వారి లోపల విభాగమును చూచుటకు ఒక మేనేజరు కావలెనని ప్రకటించారు. వారు నిర్ణయించిన అర్హతలు 1 విశ్వవిద్యాలయం డిగ్రీ, 2. కాపీ వంశావళులను సమర్పించుట అనునవి.

నేను ఈ ప్రకటన చూచి తగిన అర్హతలు గలిగియుండుటచేత దరఖాస్తు పంపుకొన్నాను. నా అర్హతలు – ఆంధ్ర యూనివర్సిటీ ద్వితీయ శ్రేణిలో బి.కాం. పరీక్ష ప్యాసైతిని. హైదరాబాదులో మా బంధువుల హోటలు నందు ఒక సంవత్సరముపాటు మేనేజరుగా పనిచేశాను. నా ఎలెనే చాలమంది దరఖాస్తులను పంపుకొని వుండవచ్చును. కాని, ఒక సంవత్సరము బసవ్యతికినీ ఎవరినీ ఇంటర్వ్యూకి పిలుచుటగాని, ఉద్యోగ మిచ్చుటగాని జరిగియుండలేదు. నేను వ్యవసాయము కొనుకొందామని చూడగా విద్యార్థులకు బొత్తులేని ఒక వంటవానిని మెస్ మేనేజరుగా నియమించినట్లుగ్రహించాను.

సోషలిజంలో విశ్వాసం లేని కాంగ్రెసువాదులు

అభివృద్ధిఫలితాలు ప్రజలకు దక్కకపోవడానికి కారకులని శ్రీమతి పండిట్ విమర్శ

లక్నో, డిసెంబరు 26

సోషలిసు కార్యక్రమాన్ని అమలు జరపడానికి వాగ్దానాలైన కొంతమంది కాంగ్రెస్ వాదుల్లో సోషలిజంపట్ల విశ్వాసం లేకపోవడమే అభివృద్ధి ఫలితాలు సామాన్య ప్రజానీకానికి అందకుండా పోవడానికి ఒక కారణమని పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి విజయలక్ష్మి పండిట్ నేడిక్కడ చెప్పారు.

శ్రీమతి విజయలక్ష్మి నేడిక్కడ పట్టణ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ ఇలాటి పరిస్థితి ఏర్పడడానికి కాంగ్రెస్ కార్యకర్తలే బాధ్యులని, మార్గాన్ని నిర్దేశించి వెళ్ళిపోయిన నాయకులు కాదని అన్నారు.

కాంగ్రెస్‌వారిలో అత్యస్థయిర్యం, నాయకత్వపై నమ్మకం లేకపోవడమే ఈ లాంటి పరిస్థితి ఉత్పన్నమవడానికి కారణమని ఆమె పేర్కొంటూ తాజాలు హీనతలను బోర్డారి పోషణ పథకాల అమలుకు కృషి చేయవలసినదిగా ఆమె కాంగ్రెసు వారికి సలహా ఇచ్చారు.

కూడా తగాదాలతో కొట్టుకొనడానికి బదులు ప్రజలతో సంబంధాలను ఏర్పరచుకొని వారి సుఖశ్రేయోభివృద్ధికి కృషి చేయవలసినదిగా ఆమె ఉత్తర ప్రదేశ్ కాంగ్రెసు వారికి విజ్ఞప్తి చేశారు.

భారత దేశంలో మితిలేని దారిద్ర్యంవుండని ఇలాంటి శోచనీయ పరిస్థితిలో భారతజాతిని అనంతకాలం ఉండరాదని ఆమె అన్నారు.

దేశంలో ఆహార సమస్యను ప్రస్తావిస్తూ భారతదేశం వ్యవసాయక ఉత్పత్తి రంగంలో స్వయం సమృద్ధిని సాధించనందుకు, విదేశీ సహాయంపై ఆధారపడవలసి వచ్చినందుకు తన నిరాశను వ్యక్తంచేశారు. మనం అందినంతవరకు అప్పుతెచ్చుకొనే స్వభావాన్ని తెంపొందించుకొనడమే దీనికి కారణమని ఆమె విమర్శించారు.

తిండి పెట్టమని ప్రజానీకం ప్రభుత్వాన్ని అడగడంలో తప్పేమీలేదని ఆదేసమయంలో ప్రభుత్వంలో సహకరించి సంక్షేమాన్ని పరిరక్షించడానికి ప్రయత్నించడం వారి ధర్మమని ఆమె అన్నారు.

పారిస్ చర్చలు భగ్నం చేసిన అమెరికా సామ్రాజ్యవాదులు

లావోస్ మంత్రి విమర్శ

పారిస్ డిసెంబరు 27

అమెరికా సామ్రాజ్యవాదులూ, వారి వీజంట్లూ పారిస్‌లో జరిగిన లావోస్ త్రైపాక్షిక సంభాషణలను విచ్ఛిన్నం చేశారని లావోస్ సమాచార శాఖా మంత్రి సౌమివాంగ్ విచిత్ విమర్శించారు.

అమెరికావారి అడుగుజాడలను అనుసరించడానికి లావోస్ ప్రధాని సౌవన్నఫూమా తన తటస్థ విధానాన్ని విడనాడడంకూడా ఈ సంభాషణలు విఫలమవడానికి కారణమని ఆయన అన్నారు.

వాంగ్ విచిత్, మాస్కో, పెకింగ్, హనోయి మీదుగా లావోస్‌కు తిరిగి వచ్చేముందు నేడు ఇక్కడ ఒక పత్రికా ప్రకటన చేస్తూ పై విధంగా పేర్కొన్నారు.

లావోస్ సమస్యపై పారిస్‌లో జరిగే త్రైపాక్షిక సంభాషణలలో వాంగ్ విచిత్ విమోలా వోహ్వర్ పార్టీ ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహించారు.

ఆయన మాస్కో బయలుదేరి వెళ్ళడానికి ముందు నేడిక్కడ పత్రికా విలేకరులతో సంభాషిస్తూ తాను బయలుదేరి వెళ్ళడం సంభాషణలో పేచీ పరిష్కారం గాదని, అత్యవసరంగా లావోస్ వెళ్ళవలసివున్నదని అన్నారు.

రామగుండం నుండి దండకారణ్యానికి రైల్వేమార్గం

ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ముఖ్యమంత్రి ప్రకటన

కరీంనగర్, డిసెంబరు 27

రామగుండంనుంచి దండకారణ్యానికి రైల్వేలైను నిర్మించే ప్రతిపాదన ఒకటి ప్రభుత్వ పరిశీలనలో వుందని రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి నేడిక్కడ చెప్పారు.

రామగుండంవద్ద విద్యుత్ కేంద్ర నిర్మాణ ప్రతిపాదన కూడా ఉన్న విషయం పాఠకులకు విదితమే.

ఈ రెండు పథకాలు పూర్తియయితే బొగ్గు రవాణాకు, రామగుండం ప్రాంతం పారిశ్రామిక అభివృద్ధికి అవకాశాలు ఏర్పడతాయని ఆయన అన్నారు.

కరీంనగర్ జిల్లాలో రెండు రోజులపాటు ముఖ్యమంత్రి పర్యటించిన సందర్భంలో నేడిక్కడ ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ ఆయన పై విధంగా చెప్పారు.

వాస్తవ ప్రణాళికా కాలంలో సోదంపాడు ప్రాజెక్టు నిర్మాణం పూర్తికాగలదని ఆయన చెప్పారు.

గూడూరు వద్ద మంచినీటి వసతి పథకానికి ప్రారంభోత్సవం జరుపుతూ 1968 నాటికల్లా రాష్ట్రంలోని గ్రామాలన్నింటికి మంచినీటి సౌకర్యం కలిగించడానికి ప్రభుత్వం తలపెట్టి దన్నాడు.

అమెరికాలోని కాలిఫోర్నియా రాష్ట్రంలో సంభవించిన తతదలవల్ల 14 వేల మంది నిరాశ్రయులయ్యారు.

పోటీపార్టీ సభ్యులపై బొంబాయిమహాసభ ప్రభావం

ఐ.పి.ఏ. వార్తాసంస్థ వ్యాఖ్య

న్యూఢిల్లీ, డిసెంబరు 27

భారత కమ్యూనిస్టుపార్టీ పత్తమ మహాసభ బొంబాయిలో జరుగనుండగా, దాని ప్రభావం దేశం మొత్తం మీద పోటీ కమ్యూనిస్టుపార్టీ సభ్యులపై పడవచ్చునని ఐ.పి.ఏ. వార్తాసంస్థ విలేకరి వ్యాఖ్యానిస్తున్నాడు.

ఈ ప్రభావానికి తమవార్టీ సభ్యులు లోనుకాకుండా నివారించే మార్గాలను గురించి ఇన్నాళ్ళు తీసుకునే సంప్రదింపులు జరుపుతున్న పోటీ కమ్యూనిస్టువార్టీ పొలిట్ బ్యూరో దర్శించబోతున్నట్టు ఆ విలేకరి వివరిస్తున్నాడు.

ముఖ్యంగా విదేశాలనుంచి అంత అధిక సంఖ్యలో సోవర పార్టీల ప్రతినిధులు బొంబాయిలో జరిగిన కమ్యూనిస్టుపార్టీ పత్తమ మహాసభకు హాజరుకావడం పోటీ పార్టీ నాయకులకు ఆందోళన కలిగిస్తున్నదట.

పోటీకమ్యూనిస్టుపార్టీని ఇక విదేశాలలోని సోదరపార్టీలు గుర్తించే అవకాశం లేదని దీనినిబట్టి స్పష్టమవుతోందట్లు పోటీపార్టీ నాయకులు విస్తుయినికి వచ్చి నట్లేనని ఆ విలేకరి వ్యాఖ్యానిస్తున్నాడు.

పోటీ కమ్యూనిస్టుపార్టీ విదేశాలలోని కమ్యూనిస్టుపార్టీలకు రాసిన ఉత్తరాలు కపీపం తనకు ముట్టినట్లు తెలియకూనే వా అని సమాధానాలు వ్రాయలేదని, ఇది పోటీపార్టీ నాయకులకు మరీ చిన్నతనంగా వుందని ఆ విలేకరి పేర్కొంటున్నాడు.

రిపబ్లికన్ పార్టీ సత్యాగ్రహం

నాగపూర్, అమరావతి జిల్లాల్లో 365 మంది అరెస్టు

నాగపూర్, డిసెంబరు 27

నాగపూర్, అమరావతి జిల్లాలలో నేడు 365 మంది రిపబ్లికన్‌పార్టీ సత్యాగ్రహులను అరెస్టు చేశారు.

నాగపూర్‌లోని రాంటెక్, ఇదోరా ప్రాంతాలలో 2 వేల మందితో సత్యాగ్రహం జరిగింది. వీరిలో 50 మంది స్త్రీలతో సహా 170 మందిని అరెస్టుచేశారని రిపబ్లికన్‌పార్టీ నాగపూర్‌జిల్లా కార్యదర్శి తెలియజేశారు.

అమరావతిజిల్లాలో అమరావతి పట్టణం, దరియాపూర్, వరూడ్‌లలో పట్టణాలలో అరెస్టులు జరిగాయన్నాయి.

కర్నూలులో కార్మిక విద్యా పథకానికి ప్రారంభోత్సవం

కర్నూలు, డిసెంబరు 27

కార్మిక విద్యాపథకానికి రాష్ట్ర కార్మిక, రవాణాశాఖ మంత్రి శ్రీ వి వి గురుమూర్తి నిన్నయిక్కడ ప్రారంభోత్సవం చేశారు.

ఇటలీలో రాజకీయ సంక్షోభ సూచన

రోమ్, డిసెంబరు 27

ఇటలీ అధ్యక్ష పదవికి జరుగుతున్న ఎన్నికలలో ఏర్పడిన ప్రతిష్టంభన పెద్ద రాజకీయ సంక్షోభానికి దారితీసే సూచనలు కన్పిస్తున్నవి.

ఇటలీ అధ్యక్షుని ఎన్నుకోవడానికి ఇంత వరకు 19 సార్లు ఓటింగ్ జరిగింది. కాని ఏ అభ్యర్థికి గెలవడానికి అవసరమయిన కనీస ఓట్లు లభించ లేదు. 20 వ సారి ఓటింగ్ రేపు జరుగబోతున్నది.

ఇది ఇలాఉండగా ప్రస్తుతం ఇటలీని పాలిస్తున్న మిశ్రమ మంత్రివర్గంలో వైమనస్యాలు తీవ్రమైనట్టుకన్పిస్తున్నవి. క్రిస్టియన్ డెమొక్రటిక్ పార్టీకి చెందిన ప్రధాని మోరో నాయకత్వాన ఏర్పడిన మిశ్రమ మంత్రివర్గంలో బోవర్ డెమొక్రాట్స్, సోషలిస్టులు వున్నారు.

ఇటలీ అధ్యక్ష పదవికి జరిగిన 19 వ ఓటింగ్‌లో మోరో ప్రభుత్వంలోని ఉప ప్రధాని, సోషలిసు నాయకుడు సెల్బా వెన్నికి 377 ఓట్లు. మోరో ప్రభుత్వంలోని విదేశాంగ మంత్రి, బోవర్ డెమొక్రాటిక్ పార్టీ నాయకుడు పారగాట్‌కు 342 ఓట్లు లభించాయి. నెన్నిని కమ్యూనిస్టుపార్టీ, పారగాట్‌ను క్రిస్టియన్ డెమొక్రాటిక్‌పార్టీ బలపరుతున్నాయి.

ఇప్పుడు ఏర్పడిన ప్రతిష్టంభనవల్ల, మోరో నాయకత్వానగల మిశ్రమ ప్రభుత్వం పతనమయే ప్రమాదం లేకపోలేదు.

మిశ్రమ మంత్రివర్గం తరఫున పారగాట్‌ను బలపర్చడానికి ఉపప్రధాని, నెన్నీ పార్టీ మైన సోషలిస్టుపార్టీ, క్రిస్టియన్ డెమొక్రటిక్ పార్టీకి మొదట హామీనిచ్చింది. కాని, క్రిస్టియన్ డెమొక్రటిక్ పార్టీ మొదట్లో అందుకు ఒప్పుకోలేదు. కాని, ఆ పార్టీ యిప్పుడు పారగాట్‌ను బలపర్చుతున్నది. అయితే, ఇప్పుడు ఆయనను బలపర్చడానికి నెన్నీ సోషలిస్టుపార్టీ నిరాకరిస్తున్నది.

లెనిన్‌గ్రాడ్ ఫ్యాక్టరీ కార్మికుల ఫిర్యాదు

ప్రావ్దా పత్రిక సమర్థన

మాస్కో, డిసెంబరు 28

తమకు వారాంతపు శెలవుల్లేకుండా ఓవర్ టైమ్ చేయిస్తున్నారంటూ లెనిన్‌గ్రాడ్‌లోని ఒక ఫ్యాక్టరీ ఏటర్లు కొందరిచేత ఏర్పాటుపై దర్యాప్తుజరిపి, కార్మికులు ఆక్షేపణ వరైనదే నని, లెనిన్‌గ్రాడ్ 'ప్రావ్దా' విన్న వ్యాఖ్యానించింది.

ఫిలిప్పీన్సులో అమెరికా వారి హత్యాకాండ

5 వేల మంది నిరసన ప్రదర్శన

మనీలా, డిసెంబరు 27

అమెరికా సైనికాధీనంలో ఉన్న ప్రాంతంలో ప్రవేశించారనే కారణంగా అమెరికాపై విరుకులు ఫిలిప్పీన్స్ దేశీయులను చంపినందుకు నిరసనగా ఇక్కడికి 76 కిలోమీటర్ల దూరంలో ఉన్న అమెరికా వైమానిక స్థావరం ముందు 5 వేల మంది ప్రజానీకం పికెటింగ్ జరిపారు.

వీరందరూ ప్లేకార్డులు చేతబూని మూడు గంటల పాటు నిరసన ప్రదర్శనలు జరిపిన పిమ్మట శాంతియుతంగా వెళ్లిపోయారు.

ఇంతవరకూ ఇక్కడ అమెరికా వైమానికులు 34 మంది ఫిలిప్పీన్‌వారిని కాల్చి చంపారు. వీరిలో ఒక జాంబీ, మరో 14 ఏండ్ల పిల్లవాడు కూడా వున్నారు.

ఫిలిప్పీన్స్‌కువ్యతిరేకంగా ప్రచండమంటలా ఇక్కడ అమెరికా వైమానిక స్థావరం అధికారులు చేస్తున్న ప్రదారాన్ని ఈ ప్రదర్శకులు తీవ్రంగా నిరసించారు.

వైమానిక స్థావరంలోపల ఉన్న ఒక అమెరికా పాఠశాలపై బాంబులు వేయడానికి ఇష్టపడు ఫిలిప్పీన్సు వాడు ప్రయత్నించారని ఇక్కడ అమెరికా రాయబార కార్యాలయం వారు ఒక కట్టుకథను ప్రచారంలో పెట్టారు.

ఈ ప్రచారం సర్వాధికారమని ఫిలిప్పీన్స్ పోలీసులు ప్రకటించింది.

అమెరికా వైమానికులందరినీ తనిఖీ చేయాలని, వైమానిక స్థావరాలకు సంబంధించిన ఒప్పందంపై తిరిగి సంప్రతింపులు ప్రారంభించాలని, ఫిలిప్పీన్సులోని అమెరికా రాయబారిని మనిపేయాలని ప్రదర్శకులు డిమాండ్ చేశారు.

ఈ డిమాండ్ల పత్రాన్ని వారు అమెరికా అధ్యక్షుడికి, బ్రిటన్ ప్రధాన కార్యదర్శికి, ఫిలిప్పీన్సు అధ్యక్షుడికి సమర్పించారు.

వెల్కో యజమానులకు మైకేల్ జాన్ వకాల్తా

జమషెడ్‌పూర్, డిసెంబరు 28

వెల్కో కంపెనీ లాకౌట్ యే క్షణాన్నైనా యెత్తివేసి పనిలో పడవచ్చనీ, కార్మికులంతా వెంటనే తిరిగి పనుల్లోకి వెళ్ళాలనీ, వెల్కో వర్కర్స్ యూనియన్ (ఐ ఎన్. టి. యు సి) అధ్యక్షుడు మైకేల్ జాన్ నిన్న యిక్కడ ఒక సభలో కార్మికులకు హితవు చెప్పాడు.

కార్మికులు విస్తృత పరచిన రోజువారీ కంపెనీ అమలులో లైకాయింపు సమ్మె కొనసాగిస్తారు.

ఈ సమ్మెను అమలుపర్చి చెందిన ఒక గ్రూపు ప్రోత్సహించినదీ, కారణం గమనిక క్రమశిక్షణ నిధి ధనలను సాటిపడడానికిఅంగీకరించితే వెల్కో మేనేజిమెంటు లాకౌట్ ఉపసంహరణకు సిద్ధంగా వుందనీ, ఎవరెల్లోకి తిరిగి వెళ్ళే కార్మికులకు పూర్తి రక్షణ వుంటుందనీఆయన చెప్పారు.

దేశ రక్షణకు అవసరమైన కీలక వస్తువులను తయారు చేస్తున్న యీ పరిశ్రమలో బైకాయింపు సమ్మె పరిణామంగా రోజుకు రెండు లక్షల రూపాయల మేరకు ఉత్పత్తి నష్టమౌతున్నదని ఆయన అన్నాడు.

వెల్కో లాకౌట్ విరమణ

పాట్నా, డిసెంబరు 28

పన్నెండు రోజులపాటు సాగిన జంషెడ్‌పూర్‌లోని కారా యింజనీరింగ్, లోకోమోటివ్ సంస్థలాకౌట్, సమ్మె నేటితో ముగిశాయని అధికారికంగా నేడిక్కడ ఒక ప్రకటన వెలువడింది.

ఈరోజు ఉదయమే మొదటి షిఫ్టులో పని ప్రారంభమైనట్లు యీ ప్రకటన తెలియజేసింది.

మేనేజిమెంటు లాకౌట్‌నూ, కార్మికుల సమ్మెను పునఃసంహరించాలన్నదిగా రాష్ట్ర ప్రభుత్వం విన్న పాయత్నమే దేశరక్షణ దృష్ట్యా క్రింద ఉత్తర్వులు జారీచేసింది.

డిసెంబర్ 18 వ తేదీన యీ సంస్థలోని 14 వేలమంది కార్మికులు సమ్మె ప్రారంభించారు. కరువుభత్యం పెంచాలని, అక్రమంగా తొలగించిన కొందరు పనివారిని తిరిగి పనిలో పెట్టుకోవాలని, పూర్తికాలంపనిచేసే అనుభవజ్ఞులను రోజువారీ పనివారుగా మార్చివేయడం జరగరాదని డిమాండుచేశారు.

డిసెంబరు 18 వ తారీకున సమ్మె ప్రారంభమవడం కారణంగా కార్మికులు లైకాయింపు సమ్మె ప్రారంభించారు. మేనేజిమెంటు లాకౌట్ ప్రకటించింది.

తొలి వార్త

పాట్నా, డిసెంబరు 27

జంషెడ్‌పూర్‌లోని వెల్కో కంపెనీ లాకౌట్‌నూ, కార్మికుల సమ్మెను రెండింటినీ భారత రక్షణ నిబంధనల క్రింద నిషేధిస్తూ బీహారు ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది.

కరువుభత్యం పెంచాలని, 8 మాసాల్కితం పనినుండి తొలగించిన 9 మంది ఉద్యోగులను తిరిగి పనిలోకి తీసుకోవాలని, జీవితావసరమైన పదార్థాల సైన్ధవ సౌకర్యాన్ని కల్పించాలని డిమాండ్‌చేస్తూ ఈ కంపెనీ కార్మికులు ఈ నెల 16 తేదీనుండి సమ్మె ప్రారంభించారు. కార్మికుల న్యాయసమ్మతమైన కోర్కెలను పరిశీలించడానికి మారుగా వెల్కో కంపెనీ మేనేజిమెంటు ఈనెల 18 వ తేదీన లాకౌట్ ప్రకటించింది.

ప్రస్తుతం బీహార్ ప్రభుత్వం మేనేజిమెంటు లాకౌట్‌ను ఉపసంహరించాలని, కార్మికులు వెంటనే పనిలో ప్రవేశించాలని ఉత్తర్వు జారీ చేసింది.

ఈ కంపెనీ టాటా కంపెనీలో ఒకటి. ఇది రవాణా సౌకర్యాలనేగాక దేశ రక్షణకు అవసరమైన సామానులనుగూడా నిర్మిస్తున్నదని అందువల్ల ఈ ఉత్పత్తి దెబ్బ తగలకుండా ప్రభుత్వం ప్యాక్టరీలోపల మామూలు ఉత్పత్తి జరగడానికి, శాంతి భద్రతలు నెలకొనడానికి అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నదని అధికార ప్రతినిధి ఒకరు నేడిక్కడ చెప్పాడు. లాకౌట్‌ను, సమ్మెను నిరసించకపోవడానికి ప్రభుత్వకార్మిక శాఖ చేసిన ప్రయత్నాలు విఫలమైనాయనికూడా ఆ ప్రతినిధి చెప్పారు.

మలేషియాపట్ల ఇండోనీషియా విధానం

శాంతికి దోహదం చేయదని నేపాల్ రాజు ప్రకటన

కాట్మాండూ, డిసెంబరు 27

మలేషియా పట్ల ఇండోనీషియా అవలంబించుతున్న "ప్రతిపాదన" విధానం వలన ఏర్పడిన పరిస్థితి ప్రపంచ శాంతికి మేలు చేకూర్చదని, ఉభయదేశాల ప్రయోజనాల దృష్ట్యా, అలాగే ప్రపంచ శాంతి రక్షణ దృష్ట్యా ఉభయదేశాలు తమ మధ్య గల విభేదాలను సామరస్యంగా పరిష్కరించుకోవాలని తాము కోరుతున్నామని నేపాల్‌రాజు మహేంద్ర అన్నాడు.

నేపాల్‌లో కొత్తగా నియమింపబడిన మలేషియా రాయబారి నియామకం పత్రాలను అందుకుంటూ మహేంద్ర పైవిధంగా అన్నాడు.

అమెరికాలో పెచ్చు పెరిగే నిరుద్యోగం

వాషింగ్టన్, డిసెంబరు 27

వచ్చే ఏడాది అమెరికాలో ఇప్పటికంటె ఇంకా అధికంగా నిరుద్యోగం పెచ్చు పెరుగుతుందని, అమెరికా నేషనల్ ప్లానింగ్ అసోసియేషన్ నేటిరాత్రి ఇక్కడ ప్రకటించిన వార్షిక నివేదికలో పేర్కొన్నది.

వచ్చే ఏడాది నిరుద్యోగం ఈ ఏడాదికంటె 5.4 శాతమూ, దరలు 1.8 శాతమూ పెరగగలవనికూడా తెలిసింది.

1965 ద్వితీయార్ధ భాగంలో అమెరికా వాణిజ్యం మందగించే అవకాశం పరిణామంగా నిరుద్యోగం పెచ్చు పెరగగలదని ఈ నివేదిక తెలిసింది.

ఈ ప్లానింగ్ అసోసియేషన్ ప్రముఖ అమెరికా వాణిజ్యవేత్తలు, కార్మికసంఘాలు, ఇతర వృత్తులవారు అన్న ప్రముఖులు నస్థ, వచ్చే ఏడాది ఉత్పత్తి పెరుగుదలతోపాటు దరల పెరుగుదలకూడా అత్యధికంగా వుండగలదని, ఈ సంస్థ ప్రకటించింది.

ఈ పరిస్థితి నివారించేందుకు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్ట తలపెట్టినప్పుడు ఈ సంస్థ ప్రభుత్వాన్ని కోరింది.

ఐ.యన్.టి.యు.సి. కార్యవర్గ సభ

హైద్రాబాద్‌లో ప్రారంభం

హైదరాబాద్, డిసెంబరు 28

అఖిల భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కార్యవర్గం 79 వ సమావేశం నిన్న యిక్కడ పార్లమెంటు సభ్యుడు శ్రీ కాశీనాథ్ పాండే అధ్యక్షతన ప్రారంభమైంది.

మొత్తం 85 మంది సభ్యులలో 19 మంది మాత్రం హాజరైనారు.

డిసెంబరు 30 వ తేదీన జరిగే శ్రీ నందా బహిరంగ సమావేశాన్ని ప్రారంభించుతారు.

నాగపూర్ ఎంబాంకమెంట్‌లో కార్మిక విధానాలు గురించిన ఒక ముసాయిదా తీర్మానాన్ని నిన్న సభ్యులకు పంచారు.

17,78,744 మంది సభ్యులున్న 1912 యూనియనులు తమ సంస్థకు అనుబంధంగా ఉనివున్నాయని నిన్న సమావేశ ప్రతినిధులకు పత్రికలవారికి తెలియజేశారు.

తాడేపల్లిగూడెంలో హరికథా గోష్ఠి

సంగీత నాటక అకాడమీ ఆధ్వర్యాన

ఏలూరు, డిసెంబరు 27

రాష్ట్రసంగీతనాటక నాటక అకాడమీవారు యీనెలలోనే తాడేపల్లిగూడెంలో హరికథాగోష్ఠి యేర్పాటుచేస్తున్నారు.

శ్రీ అవధూత నారాయణదాసుగారి కథ ఆయిత్ పుట్టినం పండుగలో యీ గోష్ఠి యేర్పాటయింది.

ఈ సందర్భంలో 21 హరికథలు, 4 ప్రసంగాలు, మూడు ప్రదర్శనలూ, కథకుల మహాసభ ఒకటి వుంటుంది.

జనవరి 9 వ తేదీన జాతీయ 'దుర్దినం'

స్వర్ణకారులకు అఖిలభారత స్వర్ణకార సంఘం విజ్ఞప్తి

న్యూఢిల్లీ, డిసెంబరు 28

దేశవ్యాపితంగా స్వర్ణకారులంతా జనవరి 9 వ తేదీని జాతీయ దుర్దినంగా పాటించాలని అఖిల భారత స్వర్ణకార సంఘ కార్యదర్శి శ్రీ ఎనిరిగ్వాన్ నిన్న ఒక పత్రికా ప్రకటన చేశారు.

(1963 జనవరి 9 వ తేదీనే బంగారం కంట్రోలు ఉత్తర్వు అమల్లోకి వచ్చిన విషయం పాఠకు లెరిగినదే.)

స్వర్ణకారులంటే వడగల వర్తకులు, వడ్డాణకాదని, బంగారం పని వృత్తిగాచేసుకొని జీవించే కార్మికులని ఆయన ఈ ప్రకటనలో వివరించారు.

1963 జనవరి 9 వ తేదీన స్వర్ణకారులంతా నిరసనప్రదర్శనలు జరిపి ప్రభుత్వానికి మెమొరాండాలు అందజేయాలనిఆయనకోరారు.

ఈ వృత్తిని గృహపరిశ్రమగా పరిగణించి, జాతీయార్థిక వ్యవస్థలో అంతర్భాగంగా అభివృద్ధిపరచేందుకు తగుదర్యలుతీసుకోవాలనీ, బంగారం దిగుమతినీ, బంగారంతో తయారైన వస్తువుల అమ్మకాన్ని ప్రభుత్వమే నిర్వహించాలని ఆయన కోరాడు.

భీమవరం వర్తక సంఘ సమావేశం

భీమవరం, డిసెంబరు 27

భీమవరం కమిషన్ వర్తకుల సంఘం ఈనెల 22 వ తేదీన సమావేశమై 1965 సంవత్సరానికి ఈ దిగువవారిని అధ్యక్ష కార్యదర్శులుగా ఎన్నుకొన్నారు.

అధ్యక్షులుగా శ్రీ బొంకా శ్రీ రామమూర్తి, ఉపాధ్యక్షులుగా శ్రీ వంకాయల వీరభద్రయ్య, కార్యదర్శిగా కలిగట్ల నరసింహమూర్తి, కోశాధికారిగా శ్రీ చింతలపాటి రామరాజాగార్లను ఎన్నుకొన్నారు.

అమెరికా చిత్రాలపట్ల ఇండోనీషియ కేథలిక్ విద్యార్థిసంఘం మోజు

జకార్తా, డిసెంబరు 27

స్వర్గీయతన్నడీ జీవితానికిసంబంధించినఫిలిం ప్రదర్శనకు కమ్యూనిస్టు యువజన సంఘం సభ్యులు అంతరాయం కల్గించుతున్నందున వారిపై కఠినదర్యలు తీసుకోవాలని, ఇండోనీషియా కేథలిక్ విద్యార్థి సంఘం ప్రభుత్వాన్ని కోరింది.

కమ్యూనిస్టు యువజన సంఘాలు సాగిస్తున్న ఇటువంటి చట్టవ్యతిరేక దర్యలవల్ల దేశంలో అశాంతి ప్రబలుతున్నదనీ; ఈ పరిస్థితిని సహించరాదనీ కాథలిక్ విద్యార్థి సంఘం ప్రకటనలో వుంది.

ఈ సమస్యకు కారకులయినవారిపై తర్యతీసుకోవాలనికోరింది.

ఈ సంవత్సరం మొదటి నుండీ కమ్యూనిస్టుపార్టీ, దాని అనుబంధ సంస్థలు అమెరికా దేశపు చిత్రాల బహిష్కరణ ఉద్యమాన్ని జయప్రదంగా నిర్వహిస్తున్నాయి.

రాష్ట్రపతి ఢిల్లీరాక

న్యూఢిల్లీ, డిసెంబరు 27

రాష్ట్రపతి శ్రీ రాధాకృష్ణ రెండు రోజులపాటు బొంబాయి దర్శనమను ముగించుకొని నేడు సాయంత్రం ఢిల్లీ చేరారు.

రోగులకు ఇప్పటికన్నా మంచి చికిత్స కోసం వైద్యశాలలు మరింత ఎక్కువగా అవసరం అని ప్రధాని శాస్త్రి వారణాసిలో ప్రసంగిస్తూ అన్నారు.

అవినీతిని గురించి మాట్లాడడం అరిష్టదాయకమట

ప్రధాని శాస్త్రి ప్రసంగం

వారణాసి, డిసెంబరు 27

అవినీతిని గురించి అడేవనిగా మాట్లాడినందువల్ల, విమర్శించినందువల్ల, జాతిని నిరుత్సాహ నిస్పృహలలో ముంచెత్తినట్లు అవుతుందని, దేశంలోని వాతావరణాన్ని కలుషితం చేస్తుందని ప్రధానమంత్రి శ్రీ శాస్త్రి నేడిక్కడ అన్నారు.

అవినీతిని అరికట్టడానికి, లోపాలను తొలగించడానికి అన్ని ప్రయత్నాలూ చేయాలనికూడా ఆయన చెప్పారు.

వారణాసిలో ఎరిపర్ చేసిన సన్మానానికి ఆయన జవాబిస్తూ తన విషయంలో ప్రతిపత్తి నిర్వికారుడుగా చేయవలసిన బాధ్యత వుందన్నారు.

అభివృద్ధి పొందిన దేశాలు ఏవీ అవినీతికి అతీతంగా లేవని ఇటీవల తన విదేశ పర్యటన సందర్భంలో తెలుసుకున్నానని ఆయన అన్నారు. మొత్తంమీద సమాజం నుండి అవినీతిని బహిష్కరించడం సాధ్యంకాదనీ ప్రజల సహకారంతో, కృషితో దానిని ఎక్కువమేరకు తగ్గించ వచ్చునని ఆయన అన్నారు.

శాస్త్రి యింకా యిలా అన్నారు.

"విమర్శ చేయడం తప్పేమీకాదు. ప్రజాస్వామ్యం అభివృద్ధికి విమర్శలు అవసరం అయితే విమర్శ విమర్శకోసమే అనేదోరణి మంచిదికాదు.

"గ్రామీణప్రాంతాలను అభివృద్ధిచేయాల్సిన గురుతర కర్తవ్యం మనముందున్నది. మనకు ఎవలేని మానవశక్తి వుంది. సరియైనమార్గంలో ఆ శక్తిని వినియోగించుకోవాలి. గ్రామాభివృద్ధికి క్రమదాసం అనేది ఈ దృష్ట్యా ఒక మంచి పద్ధతి.

"స్థానిక పరిపాలనా వ్యవహారాలలో దేశంలోని ప్రతి పౌరుడూ తనవంతు కర్తవ్యాన్ని నిర్వహించాలి.

"స్థానిక పరిపాలనా వ్యవహారాలలో అనుభవం పొందటం ప్రజల వ్యక్తిత్వం పెరగడానికి దోహద చేస్తుంది.

"చిన్న తరహా పొదుపు ఉద్యమాన్ని ప్రజలలో బాగా ప్రచారం చేయాలి. దానివల్ల వివిధ రకాల చిన్న చిన్న అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు సమకూరుతాయి.

ఉప్పెన బీభత్సం

(1 వ పేజీ తరువాయి)

గ్రామంలో నివసిస్తున్న కుటుంబాలన్నీ మొత్తంగా ఉప్పెనలో సముద్రంలో కొట్టుకుపోవటం జరిగింది. ఇక్కడ నివసిస్తున్న 300 మందిలో ఒక్కడుకూడా మిగలలేదని, అందరూ మరణించటం జరిగిందని వీరు తెలిపారు.

తుఫాను సంభవించిన రాత్రి గస్తీ కర్యనిర్వహిస్తున్న ఇద్దరు రైల్వే ఉద్యోగులు, పాంబన్ రైల్వేవంతెన సముద్రంలో కొట్టుకొని పోవటాన్ని ప్రత్యేకంగానూహించి నేడు తెలిపారు.

తుఫానులో ఉప్పెనగా లేచిన కెరటం దారిమండి తమ్ము తాము రక్షించుకోవాలికి వంతెన ప్రేమును పట్టుకొని సన్నెండు గంటలు గడిపామని, తరువాత ఉదయవరవచ్చి రక్షించిందని వీరు చెప్పారు.

గోవా ముఖ్యమంత్రి శ్రీ బండోడ్కర్ తన నెల జీతాన్ని సుప్రసిద్ధ ముఖ్యమంత్రి ఏర్పాటు చేసిన తుఫాను బాధితుల సహాయనిధికి విరాళంగా పంపించాడు.

రామనాథపురం నుండి మండపం వరకు తుఫాను కారణంగా ఏర్పడిన రైల్వేగండ్లను దాగుచేసే కార్యక్రమం త్వరితంగా జరుగుతున్నదని, ఇది పూర్తిఅయేవరకు రామనాథపురం వరకు మాత్రమే రైళ్లు నడుస్తాయని దక్షిణమండలం రైల్వే ప్రధాన కార్యాలయం వారు నేడిక్కడ ఒక ప్రకటనలో తెలిపారు.

పాంబన్ రైల్వేవంతెన ఉప్పెనలో కొట్టుకుపోయిన కారణంగా మండపంనుండి ధనుష్కోటికి రైళ్ళరాకపోకలు నిరవధికంగా నిలిపివేస్తున్నట్లు ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

పాంబన్‌నుండి రామేశ్వరంవరకు రైళ్ళను నడపటం సాధ్యమైతే, దాటిమధ్య రైళ్ళ రాకపోకలను కొనసాగించటం జరుగుతుందని వివరించారు.

ధనుష్కోటివద్ద తరలింపు కార్యక్రమం పూర్తికావడ్డింది గాబట్టి, ఎక్స్‌ప్రెస్, రైల్వే అధికారులు నిమిత్తం అవసరమైనంత మంది సుమారు 75 మంది పోలీసులను అక్కడ వుంచటం జరుగుతుందని దక్షిణ ప్రాంత పోలీసు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఎస్. ఎమ్. దయాన్ నేడిక్కడ పత్రికా విలేకరులకు తెలిపారు.

ప్రస్తుతం వీరు మోకారిలోకు మాత్రమే వున్నందువల్ల అనేకమంది ప్రజలు ధనుష్కోటి నుండి రామేశ్వరానికి నడిచి వస్తున్నారని వీరు చెప్పారు.

పాంబన్ రైల్వేవంతెనలోపాటు సముద్రపు పాలయిన రైళ్లలో విలువయిన సరుకు వచ్చిన ఎనుమారు 50 మంది విద్యార్థులు గల్లంతయినారని, వారందరు సముద్రంలో కొట్టుకొని పోయారని వీరు తెలిపారు.

సింహళ దక్షిణతీరంలో మొన్న సంభవించిన ఉప్పెనలో మునిగిపోయి అనుమానిస్తున్న హారి మృతదేహాలు, సుమారు 1500 వరకు ధనుష్కోటి, పాంబన్ తీరానికి కొట్టుకొనివోవటం జరిగిందని కొలంబో పత్రికలలో ప్రకటితమైన వార్తలపై ప్రభుత్వాధికారి ఒకరు నేడిక్కడ ప్రస్తావిస్తూ, అనేక మృతదేహాలు అటువైపునుండి ధనుష్కోటి, పాంబన్ తీరానికి కొట్టుకుని రావటం చూశామని, కాని ఈ విధంగ

శ్రీ ఆదిభట్ల జయంత్యుత్సవాలు

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డిచే ప్రారంభం

తాడేపల్లిగూడెం, డిసెంబరు 27

శ్రీ ఆదిభట్లనారాయణదాసు కవిజయంతి, హరికథా స్తోత్రం నే డిచ్చట ప్రత్యేకంగా నిర్మించిన మందిరిలో, ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ అధ్యక్షులు శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డిచే ప్రారంభమైనది. రెవిన్యూ శాఖ మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డిగారు ఈ సభకు అధ్యక్షత వహించారు.

ఉత్సవ ప్రారంభకులు, ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల, విద్యుచ్ఛక్తిశాఖా మంత్రి శ్రీ ఆసెం చెంచుసుబ్బారెడ్డిగారు మాట్లాడుతూ, హరికథలు ప్రాచీన లలితకళలలో ఒక ముఖ్య భాగముగా విలసిల్లుచున్నవనీ, ఆంధ్ర హరికథా పితామహుడయిన శ్రీ ఆదిభట్లనారాయణదాసుగారు లలిత కళాంగమైన హరికథకు మనోజ్ఞముగా,సర్వాంగ సుందరముగా తీర్చిదిద్దిన మహామహునిని కోహాదు లర్పించారు.

ఉత్సవాలకు అధ్యక్షత వహించిన శ్రీ రామచంద్రారెడ్డి, శ్రీ నారాయణదాసు తైలవర్ణ చిత్రమును ఆవిష్కరించారు. శ్రీ సుబ్బారెడ్డిగారు, జ్యోతిని వెలిగించారు.

ఆంధ్ర రాజధాని నగరములకు విచ్చేసిన సోవియట్ యూనియన్ సాంస్కృతిక కళాకారులు, వారి సాంఘికాచారములను, రవీంద్ర భారతిలో ప్రదర్శించుచున్నారనీ, మన సాంఘికాచారములు కూడ, యీ హరికథలలాంటి కళలవలన ప్రస్ఫుటింపగల వన్నారు.

ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ పురుషోత్తమలాల్ కేడియా, ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ అధ్యక్షులు శ్రీ పసల సూర్యచంద్రరావుగార్లు ఉత్సవముల ప్రాధాన్యతను, సంగీత నాటక అకాడమీ కార్యకలాపములను, వివరించారు. ఉత్సవాధ్యక్షులైన శ్రీపాతూరి మధుసూదనరావుగారి అధ్యక్షోపన్యాసానంతరం, ఉత్సవాల కన్వీనర్ శ్రీ కె. వి. సుబ్బారావు, రాష్ట్ర ముఖ్యమంత్రి, తదితర రాష్ట్ర ప్రముఖులనుండి వచ్చిన అభినందన సందేశములను చదివారు. ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ కార్యదర్శి డాక్టర్ ఏ. యస్. ఆర్. అప్పారావుగారి వందన సమర్పణతో మొదటిసారి సభ ముగిసింది.

ఆల్జీరియా, ఈజిప్టులపై షోంబే ఆరోపణ

లియోపాల్డ్‌విల్లి, డిసెంబరు 27

కాంగో జాతీయ విముక్తి పైన్యానికు ఆల్జీరియా, ఈజిప్టు దేశాలు ఆయుధ సహాయం చేస్తున్నాయనీ, అలా చేయటం అంటే ఒక రకంగా కాంగోపై ఆ దేశాలు యుద్ధం ప్రకటించినట్లేనని కాంగో ప్రధాని షోంబే అరోపించారు.

ఐ. రా. వ. భద్రతాసంఘం అధ్యక్షునికి షోంబే ఒక లేఖ వ్రాస్తూ ఈ అరోపణ చేశారు.

29 న కలకత్తా రేవు సమ్మె

అనివార్య మౌతున్నదని శ్రీ కులకర్ణి ప్రకటన

బొంబాయి, డిసెంబరు 28

కలకత్తా సానిక డాక్ కార్మిక యూనియన్‌కూ, మేనేజిమెంటుకూ మధ్య జరుగుతున్న సంప్రతింపుల్లో ప్రతిష్టంభన యేర్పడింది. కాగా 29 వ తేదీనుండి కార్మికులు సమ్మె చేయడం అనివార్య మౌతున్నదని ఆల్ ఇండియా పోర్ట్ అండ్ డాక్ వర్కర్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ యస్. ఆర్. కులకర్ణి నిన్న యిక్కడ ప్రకటించారు.

ఈ ప్రతిష్టంభనకు పూర్తి బాధ్యత డాక్ మేనేజిమెంటుదే. ఆ రాష్ట్రప్రభుత్వానిదే నని ఆయన అన్నారు.

కేంద్ర ప్రభుత్వం యిప్పటికైనా నరైన పరిష్కారంకుదర్చగలదనేఆశాభావంతోకలకత్తా యూనియన్ నాయకులు నిగ్రహం చూపవలసినదిగా తాను సలహాయిస్తూ వచ్చానని శ్రీ కులకర్ణి చెప్పారు.

విజయవాడ వాణిజ్య మండలి

విజయవాడ, డిసెంబరు 28

విజయవాడ చాంబర్ అఫ్ కామర్స్ ఇండస్ట్రీస్ అధ్యక్షులుగా శ్రీ వల్లి పులుసు సుబ్బారావుగారు, ఉపాధ్యక్షులుగా గ్రంధి లక్ష్మణస్వామిగారు ఎన్నికయ్యారు. వీరి గౌరవార్థం శ్రీ గొల్ల పానకాలరావుగారు నేటి ఉదయం శేవిటి పండు ఏర్పాటు చేశారు. ఆ సందర్భంలో జరిగిన సభకు శ్రీ కొమ్మ రావూరి సత్యనారాయణగారు అధ్యక్షత వహించారు.

గోవాలో పెద్ద నౌకా స్థావరం యేర్పాటు

ప్రభుత్వ యోచనలో వుందని శ్రీ థామస్ వెల్లడి

ఎర్నాకుళం, డిసెంబరు 28

గోవాను ఒక పెద్ద యుద్ధనౌకా స్థావరంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం అనేక పథకాలను తలపెట్టిందని, రక్షణ సామగ్రిగాళా మంత్రి శ్రీ ఏ. యమ్. థామస్ నే డిక్కడ ఒక పత్రికాగోష్ఠిలో చెప్పారు.

చిన్నచిన్న పడవల నిర్మాణానికి ఓడలు మరమ్మత్తులకూ పనిచేయగలుగున్న అక్కడి షిప్‌యార్డును విస్తరించి అభివృద్ధిచేయ తలపెట్టబడింది. ఈ షిప్‌యార్డు విస్తరణకు మంచి అవకాశం వుంది. పోర్చుగీసు వారు గోవా విడిచిపోకూ దానిని చాలాభాగం చెడగొట్టి పోయారు, అని ఆయన వివరించారు.

దేశరక్షణకు సంబంధించిన ప్రణాళికలో మన నౌకా బలం అదునికీకరణ విషయం కూడా తగు శ్రద్ధ తీసుకోబడుతున్నది. అని ఆయన చెప్పారు.

ఒక విలేకరి అడిగిన ప్రశ్నకు జవాబుగా ఆయన, "రక్షణ అవసరాలకోసం ఒకజలాంతర్గామిని సంపాదించాలని నిర్ణయమైంది. సోవియట్ యూనియనూ, అమెరికా ఇలాంటి జలాంతర్గామి నిస్తామని ప్రతిపాదించాయి అయితే యింతవరకు యేదేశానికీ అర్డరు ఇవ్వడం జరగలేదు" అని చెప్పారు.

దీని కొనుగోలుకు యే దేశంమీది రుణం లభిస్తే, ఆ దేశం నుండే తెప్పించుకోవడం జరుగుతుందన్నారు.

శ్రీ థామస్ ఈ రోజే గోవానుండి ఇక్కడకు వచ్చారు.

ఈ రోజు సాయంత్రం ఇరింజాలమ్ అనే చోట ఒక పాలికల కేంద్రాని కి ఆయన ప్రారంభోత్సవం చేస్తారు.

రాష్ట్రంలో ఆరు రోజులపాటు పర్యటించి తదుపరి ఢిల్లీ వెళ్తారు.

గృహ నిర్మాణాల రాష్ట్రమంత్రుల సమావేశం

న్యూఢిల్లీ, డిసెంబరు 27

మధ్యరకం ఆదాయాలుండేవారికి గృహ నిర్మాణాలకు అప్పుగా ఇచ్చే మొత్తాన్ని 20 వేలనుండి 30 వేలకు పెంచాలనే ప్రతిపాదనను డిసెంబరు 29 నుండి చండీఘర్‌లో ప్రారంభమయ్యే రాష్ట్ర గృహ నిర్మాణాల మంత్రుల సమావేశ లో చర్చిస్తారు. ఈ సమావేశం మూడు రోజులపాటు జరుగుతుంది.

గృహ నిర్మాణ సామగ్రి ధరలు, కూలి రేట్లు పెరిగిన కారణంగా రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ప్రతిపాదనను గురించి ఆలోచిస్తున్నాయి.

ప్రస్తుతం అమలులోవున్న మధ్యరకం, తక్కువరకం ఆదాయాలవారికి విడివిడిగా ఉన్న గృహనిర్మాణ పథకాలను ఏకం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచిస్తున్నాయి క్రొత్తపథకం ప్రకారం ప్రతినెల 250 రూపాయలకు మించకుండా సంపాదించే వారికి ఈ పథకం క్రింద ఋణాలను పొందే అవకాశం ఏర్పడుతుంది. అయితే ఈ పథకానికై కేటాయించబడిన ధనంలో 75 శాతాన్ని నెలకు 500 రూపాయలవరకు సంపాదించే వారికి అప్పుగా ఇవ్వబడుతుంది.

జర్నలిస్టులు నిజాయితీతో వ్యవహరించాలి

డా॥ మొదలియార్ ప్రసంగం

బొంబాయి, డిసెంబరు 27

భారత ప్రజలకు వార్తల సందించడంలో నిజాయితీ కోసూ, పక్షపాత రహితంగానూ అర్నలిస్టులు వ్యవహరించ వలసిన అవసరం కలదని మద్రాసు విశ్వ విద్యాలయ ఉపాధ్యక్షులు డా. లక్ష్మణస్వామి మొదలియార్ నే డిక్కడ భారతీయ విద్యాభవన్ కళాశాల (అర్థ విజన్) ద్వితీయ వార్షిక స్నాత కోత్సవాల సందర్భంలో ప్రసంగిస్తూ అన్నారు.

పత్రికా ప్రపంచంపై ఎలాంటి రాజకీయ ప్రభావమైనా పడటం వాంఛనీయం కాద ని ఆయన అన్నారు.

మహాత్మాగాంధీని ఉత్తమ పాత్రికేయునిగా కాను పరిగణిస్తున్నానని, ఆయనకు విశ్వ సమయాలలో తన భావాలను, విమర్శనలను భయంలేకుండా వెల్లడి చేసేవారని డా. మొదలియార్ అన్నారు.

పదిలక్షలు విలువ చేసే దొంగసరకు పట్టివేత

సూరత్, డిసెంబరు 28

పదిలక్షల రూపాయలకు పైగా విలువచేసే దొంగ సరుకు రెండు ట్రక్కుల్లో రవాణా అవుతూండగా బల్సార్ సమీపంలో అధికారులు పట్టివేశారు. బట్టలు, టేపురికార్డర్లు,ట్రాన్సిస్టర్లు, రేడియోలూ, వాచీలు, సారాబుర్లూ వీటిలో ఉన్నాయి. బల్సార్‌నుండి బొంబాయికి ఈ సరుకు రవాణా అవుతుంది. ఈ సందర్భంలో ఏడుగురు అరెస్టయ్యారు.

అఖిల బెంగాల్ రాజకీయ మహాసభ

కలకత్తా, డిసెంబరు 27

92 సంవత్సరాల వృద్ధుడు తూర్పుబెంగాల్ ప్రముఖ విప్లవ నాయకుడు శ్రీ ఎస్. సి. దత్తర్కీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడంతో అఖిల భారత శాస్త్రీయ సమాజ మహాసభ నేడు 1965 సంవత్సరానికి నాగపూర్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ యల్. ఆర్. దేశం పాండేను అధ్యక్షునిగా ఎన్నుకున్నది.

డాక్టర్. కె. వి. రావు కాశీ విశ్వవిద్యాలయం,) డాక్టర్. యం. సి. సిన్హా (బిహార్) గార్లు ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు.

ప్రొఫెసర్ హరిమందిర్‌సింగ్ తిరిగి ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యాడు.

ఈ సారి మహాసభ మైసూరులో జరపాలని నిర్ణయించారు.

అల్లూరు గ్రామంలో ఆటల పోటీలు

అల్లూరు, డిసెంబరు 28

నెల్లూరు జిల్లాలోని అల్లూరు గ్రామంలో రామకృష్ణ హయ్యర్ సెకండరీ పాఠశాల గ్రౌండ్సులో వచ్చే జనవరి 10 నుండి ఆటల పోటీలు జరుగుతాయి.

ప్రవేశ రుసుం దిగు విధంగా ఉంటుంది.

వాలీబాల్ (6 మంది) 9 రూపాయలు. వాలీబాల్ (డబుల్స్) 5 రూపాయలు, బాడ్మింటన్ (5 మంది) 7 రూపాయలు, బాడ్మింటన్ డబుల్స్) 4 రూపాయలు.

ఈ పోటీలలో అందరికీ పాల్గొనే అవకాశం ఉన్నది. పోటీలలో గెలిచిన వారికి బహుమతు లివ్వబడుతాయి.

బెంగాల్ రాజకీయ కార్యకర్తల మహాసభ నే డిక్కడ ప్రారంభం అయ్యింది.

ప్రముఖ విప్లవ నాయకులున్న బెంగాల్ రాజకీయ కార్యకర్తల కమిటీ అధ్వర్యాన ఏర్పాటయిన ఈ మహాసభకు సుమారు 150 మంది ప్రతినిధులు హాజరయ్యారు.

అఖిల భారత బెంగాల్ మాజీ శాసనసభ్యులు శ్రీ చదువంద్రరాయ్ మహాసభకు అధ్యక్షత వహించారు.

అహింస సమస్యను పరిష్కరించటంలో ప్రభుత్వ వైఫల్యాన్ని అయన తూర్పార బట్టారు. ప్రస్తుత పరిస్థితిలో దొంగవిల్లలకు బ్లాక్ మార్కెట్టుకు వ్యతిరేకంగా, అంగీకారయోగ్యమయిన కనీస కార్యక్రమంలో అందరూ కలిసి పనిచేయటమే తక్షణ కర్తవ్యం అని ఆయన అన్నారు.

గౌహతివద్ద థర్మల్ కేంద్రం

గౌహతి, డిసెంబరు 27

గౌహతి సమీపంలోని నారాయణంజ థర్మల్ కేంద్రానికి శ్రీమతి ఇందిరాగాంధి నేడు దయం ప్రారంభోత్సవం జరిపారు.

ఒక కోటి 22 లక్షల ఖర్చుతో నిర్మించిన ఈ కేంద్రం 12.5 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తుంది. గౌహతినూనెకుద్ది కర్మాగారం ఉత్పత్తిచేసే శేషకరకండెన్‌సర్‌అయిల్‌తో ఈ కేంద్రం పనిచేస్తుంది.

అస్సాంఅభివృద్ధిపట్ల ప్రభుత్వ ఆసక్తి

కేంద్ర సమాచార శాఖ మంత్రి ప్రసంగం

శేషపూర్, డిసెంబరు 27

అస్సాం ఆర్థికంగా వెనుకబడినకారణంగా, ఆ ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం ఎక్కువ ప్రాముఖ్యతనిస్తుందని కేంద్ర సమాచారశాఖా మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నే డిక్కడ అన్నారు.

గౌహతిని సందర్శించి తిరిగి వస్తున్న ఇందిరాగాంధీకి ఇక్కడ పురప్రముఖ సంఘం పౌర సన్మానం ఏర్పాటు చేసింది.

నేఫా ప్రాంతంలోని కొండ జాతి ప్రజల ఆర్థిక, సాంఘిక వెనుకబడినతనాన్ని తొలగించేందుకు అస్సాం ప్రజలు కృషిచేయాలని ఆమె అన్నారు. ఆర్థిక, సాంఘిక రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ తమ సంస్కృతి, సాంప్రదాయాలు ప్రజలు రక్షించుకోవాలని ఆమె అన్నారు.

శ్రీ ఓమియెకుమార్‌దాస్ సభకు అధ్యక్షత వహించారు. మున్సిపల్ అధ్యక్షులు ఇందిరాగాంధీకి స్వాగత పత్రాన్ని సమర్పించారు.

భారతదేశానికి అణుబాంబులను నిర్మించాలనే ఆలోచనలేదని, దేశాపాత్రికామికాభివృద్ధికి సాంఘిక సమానతకు అణుశక్తిని ఉపయోగించటమే భారత ప్రభుత్వ విధానమని శ్రీమతి ఇందిరాగాంధీ ఇక్కడ 'నారీ శిల్ప సమితి' వద్ద ఏర్పాటు చేయబడిన సభలో ప్రసంగిస్తూ అన్నారు.

భారతదేశం. ఆర్థిక సంపత్తిని అభివృద్ధి చేసుకోవాలని, అభిలషిస్తున్నదని అందుకోసం మిత్రదేశాల నుండి సహాయాన్ని కోరుతున్నదని ఆమె చెప్పారు.

దేశసమస్యల పరిష్కారంలో మహిళల పాత్ర

శ్రీమతి ఇందిరాగాంధివివరణ

గౌహతి, డిసెంబరు 27

దేశం నేడెదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి, దేశాభ్యుదయానికి తోడ్పడటంలో మహిళలు ప్రముఖపాత్ర నిర్వహించవలసి వుంటుంది కేంద్ర సమాచారశాఖా మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నేడు అస్సాం కాంగ్రెస్ మహిళల మహాసభకు ప్రారంభోత్సవం చేస్తూ అన్నారు.

దేశం నేడు పెక్కు విధమ సమస్యలను ఎదుర్కొంటున్నది. అన్నింటిలోకి ప్రధానమైనది ఆహారకొరత, అధికధరల సమస్య. ఈ సమస్యల పరిష్కారం నిత్యంగృహంలో ఏర్పడే చిక్కులని పరిష్కరించడంలో మహిళలు ప్రధాన పాత్రను నిర్వహించ వలసివుంది. అని ఆమె చెప్పారు.

వల్లలకువెళ్ళి కాంగ్రెస్ సిద్ధాంతాలని బోధించడంద్వారా కాంగ్రెస్ సంస్థను పటిష్టం చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

అస్సాంప్రదేశ్ కాంగ్రెస్ కమిటీఅధ్యక్షులు శ్రీ శరత్‌చంద్రసింగ్ ఈ ప్రారంభోత్సవానికి అధ్యక్షత వహించారు.

హిందీవ్యాప్తి ఆవశ్యకత

దేశమంతటా హిందీభాషను వ్యాపింపజేయాలని శ్రీమతి ఇందిరాగాంధి అన్నారు భారతదేశం విశాలమైనదేశం తమదేశ ప్రజలలో ఒకే భావలో తమ అభిప్రాయాలను భారత ప్రజలు వెల్లడి చేయలేని పరిస్థితి దారుణకరమైనది.

అయితే ఇంగ్లీషు భాషను పూర్తిగా భారతదేశంలో లేకుండా చేయాలని తాను అభిప్రాయపడటం లేదని శ్రీమతి ఇందిరాగాంధి అన్నారు. ఇంగ్లీషు దాదాపు భాష అని, దాని అవసరం ఎంతైనా వుంది అని ఆమె చెప్పారు.

భారత దేశంలో ఒక జాతీయ భాషను అభివృద్ధిచేయవలసిన అవసరం వుందని, అందుకు దేశ ప్రజలందరూ సులభంగా అర్థంచేసుకోటానికి వీలైన హిందీ భాషకు జాతీయ భాష స్థానాన్నివ్వటం సమంజసమని ఆమె చెప్పారు. హిందీభాషను జాతీయభాషగా అభివృద్ధిచేయటం వల్ల జాతీయ సమైక్యతకూడా పాదింప బడగలదని ఆమె అన్నారు.

దేశంలో ప్రజలందరూ మూడు భాషలను, మాతృభాష, హిందీ, ఇంగ్లీషులలో అధ్యయనంచేయాలని ఆమె అన్నారు.

నాల్గవ ప్రణాళికలో 8 బొగ్గుశుద్ధి కర్మాగారాలు

కలకత్తా, డిసెంబరు 27

నాల్గవ ప్రణాళికా కాలంలో దేశంలో ఎనిమిది బొగ్గుశుద్ధి కేంద్రాలనుఏర్పాటు చేయాలనిజాతీయబొగ్గుగనుల అభివృద్ధి కార్పొరేషన్ పథకాలు వేస్తున్నది.

ఈ శుద్ధి కర్మాగారాలలో పెక్కింటి బిహారులో నెలకొల్పుతారు.

ఈ శుద్ధి కర్మాగారాల నుండి లభ్యమయ్యే వాయువులతో కొన్ని రసాయనాలు ఉత్పత్తి చేయడానికి వీలుగా బీహార్‌లోని రాంచీలో ఒక రసాయనిక పరిశ్రమను స్థాపించుతారు.

ఆహార విధానంపై విమర్శ అంతా వట్టి అల్లరిట : కామరాజ్ వింత వ్యాఖ్య

కోయంబత్తూరు, డిసెంబరు 27

ప్రభుత్వ ఆహార విధానంపై ప్రతిపక్షాలు చేసే విమర్శ అంతా ప్రచారంకోసంచేసే వట్టి అల్లరిఅని కామరాజ్‌నాడర్ నేడిక్కడొక బహిరంగ సభలో మాట్లాడుతూ అన్నారు.

వనికిరాని బియ్యాన్ని వినిమయదార్లకు అమ్ముతున్నారనే విమర్శను గురించి ప్రస్తావించి అందరికీ బియ్యం అందించాలనే తొందరలో దొరికిన ధాన్యాన్ని మిల్లు పట్టించటంవల్ల కొన్ని చెడుబియ్యం మార్కెట్టులోకి వస్తున్నాయని అన్నాడు.

ఇప్పుడు మంచి ధాన్యం దొరకకుండా పోయింది. అందువల్ల మంచి బియ్యం వస్తున్నాయని అన్నాడు.

పేద ప్రజల ప్రయోజనం దృష్ట్యా ధరలపై కంట్రోలు విధించటం జరిగిందని అన్నాడు.

ఆహార ధాన్యాలపై కంట్రోలు విధించకపోతే దేశంలో ఆకలి దాహం ఘోరమవుతుందని అన్నాడు.

ప్రభుత్వ ఆహార విధానాన్ని జయప్రదం చేయటంలో రైతులు, వ్యాపారులు, వినిమయదారులు సహకరించాలని కోరాడు.

ప్రభుత్వంద్వారానే మాంగనీస్ ఎగుమతి

బొంబాయి, డిసెంబరు 27

దేశంలో ఉత్పత్తయ్యే మాంగనీస్‌లో అత్యధికభాగాన్ని తన ఏజెన్సీద్వారానే ఎగుమతి చేయడానికి ప్రభుత్వ అధ్వర్యాన పనిచేసే ఖనిజ, లోహాల ఎగుమతి కార్పొరేషన్ నిర్ణయించింది

ఈ సంవత్సరం నుండి మాంగనీస్‌ను ప్రయివేటు వ్యక్తులు ద్వారా విదేశాలకు దిగుమతి చేయరాదని ప్రభుత్వం నిర్ణయించింది.

ఖనిజ, లోహాల ఎగుమతి కార్పొరేషన్ వస్తు మార్పిడి ప్రాతిపదికపై ఆ మెరికాకు 1,28,000 టన్నుల మాంగనీస్‌ను ఎగుమతి చేయడానికి ఈ సంవత్సరం ఒప్పందంకుదుర్చుకున్నది.

జపాన్, తదితర దేశాలకు ఈ కార్పొరేషన్‌ద్వారా 1963-64 ఆర్థిక సంవత్సరంలో మొత్తం 6,40,000 టన్నుల మాంగనీస్ ఎగుమతయ్యింది. ప్రైవేటు వ్యక్తులద్వారా 3 లక్షల టన్నులు ఎగుమతి జరిగింది.

విదేశాలకు మాంగనీస్ ఎగుమతి నిరాటంకంగా జరిగేటట్లు చూడటానికి ఈ కార్పొరేషన్ దేశంలోని గనుల యజమానులతో దీర్ఘకాల ఒప్పందాలు చేసుకుంటుంది. ముఖ్యంగా మాంగనీసు ప్రత్యక్షంలో ప్రధాన సంస్థ అయిన మాంగనీస్ ఓర్ (ఇండియా) లిమిటెడ్‌తో ఈ ఒప్పందం చేసుకుంటుంది.

ఎగుమతుల డిమాండ్‌ను తీర్చడానికి వీలుగా ఈ కంపెనీ స్వదేశంలోకి ఉక్కు పరిశ్రమలకు కావలసినవి ఏజెన్సీ నష్టములని కొంత తగ్గించుకుంటుంది

వైభవంగా కాశ్మీరుకూల ప్రాముఖ్యం దృష్ట్యా అక్కడ అధ్యక్ష పాలనను అమలు జరపాలని అఖిలభారత హిందూమహాసభ తీర్మానించింది.

మొజాంబిక్‌లో స్వాతంత్ర యోధులపై దమన కాండ

లిస్బన్, డిసెంబరు 27

పోర్చుగీసు వలసవాద ప్రాంతమయిన మొజాంబిక్‌లో అనేక మంది ప్రముఖ స్వాతంత్ర పోరాట యోధుల్ని పోర్చుగల్ పోలీసులు నిర్బంధించి, దేశద్రోహ నేరంక్రింద కేసులు బనాయిస్తున్నారు.

తెలుపు ఆయింట్‌మెంట్

బి-టెక్స్

తామర, దురద, కురుపులు, గజ్జి, మొటిమలు, పుండ్లు, చలలో చెయ్యి, కాలు పగుళ్లకు, జంతువుల దేహముమీద గాయములకు వాడినచో అతి తప్పక నయమగును

తయారీదారు: మోంగిలాల్ కార్పొరేట్, విజయవాడ

విజ్ఞులైన తల్లిదండ్రులు కుటుంబ నియంత్రణకై కాన్‌టాబ్

గర్భనిరోధక మరుగుమాత్రలనే వాడుతారు.

వాడకం అతి తేలిక, సమర్థమైనవి, చౌకగా చౌక.

ఇండియా ప్రభుత్వం అధికారపూర్వకంగా అనుమతించినవి.

వాడక విధానం వివరంగా పెట్టెలోపలి కాగితంలో పేర్కొనబడింది

స్మిత్, స్టాన్‌స్ట్రీట్ & కం., లిమిటెడ్

హైదరాబాద్ . విజయవాడ





ట్రాక్టర్ ఆయిల్ బాండ్ వాషబుల్ డిస్టెంపర్

• గోడలకు ఇటుక నిర్మిత, కాంక్రీట్ మరియు ఎస్ బెస్టస్ ఉపరితలములకు దివ్య మైనది.
• కడుగదగినది ..చాలా తక్కువ ఖర్చు.
• సుందరమైన దాదాపుగింపు
• బ్రష్‌తో పూయవచ్చు లేక రోలర్‌తో కోటింగ్ వేయవచ్చు.

ఏ ఉపరితలానికైనా రంగు వేయుటకు కావలసినవి ఏషియన్ పెయింట్స్

Alyer AP. 550-TEL

'అతివాద' పెడధోరణిగురించి లెనిన్ హెచ్చరిక

"అతివాద" కమ్యూనిజం: ఒక బాలారిష్టం

అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమ మహాధినేత, మహామహోపాధ్యాయులు, సోవియట్ రాజ్య నిర్మాత విరచించిన ఈ మౌలిక గ్రంథం ఆ రోజులలో అనేక మంది కమ్యూనిస్టులను పట్టుకు పీడిస్తున్న అతివాద, ఒంటెత్తు, దుస్సాహసిక ధోరణులను అతి విశదంగా దుయ్యబట్టింది. మార్క్సిస్టు వ్యూహాన్ని, ఎత్తుగడలను అది బహు చక్కగా వివరిస్తున్నది. వర్తమాన, సజీవ ప్రాధాన్యం కలిగిన గ్రంథం అది.

పేజీలు: 160 వెల: రు. 0-60. పోస్టేజి అదనం

ప్రతులకు:

విశాలాంధ్ర ప్రచురణాలయం, విజయవాడ-4.

విశాలాంధ్ర బుక్ హౌస్, సుల్తాన్ బజారు - హైదరాబాద్.

మెండరు నోటీసు

మంగళగిరి గవర్నమెంటు టి. బి. ఆస్పత్రికి 1965 ఏప్రిల్ 1 వ తేదీనుంచి 1966 మార్చి 31 వరకు ఆహార దినుసులు, మరియు ఇతర ఆస్పత్రి వస్తువులు సప్లయి చేయటానికి దూస్లిస్టులో సీల్డు టెండర్లు పై ఆస్పత్రి సూపరింటెండెంటుగారిచే 4-1-1965 పోయే వారము మధ్యాహ్నం 2 గంటలవరకు తీసుకొనబడును.

టెండరు షరతులు కాపీలు, కావలసిన వస్తువుల పెద్దాలు, టెండరు ఫారములు దరఖాస్తుమీద పై ఆస్పత్రిలోనుండి పొందవచ్చును. రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా,మద్రాస్‌లోగాని, స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచిలోగాని, ఏ గవర్నమెంటు ట్రెజరీలోగాని ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు జమకు XXIII Medical Miscellaneous (Andhra Pradesh) హెడ్డుక్రింద రు. 5/- ఇ చెల్లించి నదరు టలాను ఒక్కొక్క దరఖాస్తుతో జతపరచి పంపవలెను. దిగువ తెలిపిన ప్రకారము ఒక్కొక్క గ్రూపుకు ఒక పెద్దా టెండరు ఫారముల సప్లయికి వేర్వేటాక్సుక్రింద 10 పై, నగదు చెల్లించవలెను.

గ్రూపులు :

1. ఆహార దినుసులు, నూనెలు.
2. పాలు, పెరుగు, వెన్న.
3. రొట్టె, బన్, బిస్కట్లు.
4. మాంసము, కోడిగ్రుడ్లు, కోళ్ళు, చేపలు వగైరా.
5. పండ్లు.
6. కూరగాయలు.
7. బొగ్గు, వంటచెరకు.

నోటు: 1. రుసుము రు. 5 లున్నూ, వేర్వేటాక్సున్నూ విడివిడిగా టెండరు ఫారములు కావలసిన పై గ్రూపులు ప్రతిఒక్కదానికి చెల్లించవలెను.

2. టెండరుదారులు వివిధ గ్రూపులలోని వస్తువుల పేర్లను ఒకే టెండరుఫారములో వ్రాయకూడదు ఒక్కొక్క గ్రూపుకు విడివిడి టెండరు ఫారములు వాడవలెను. ఈ నియమములు పాటించని యెడల వారి టెండర్లు నిరాకరింపబడవచ్చును. టెండరుఫారములు ఒక్కొక్క గ్రూపుకు దూస్లిస్టులో పంపవలెను. సింగిల్ కాపీగా పంపినయెడల అవి నిరాకరింపబడవచ్చును.

1-10-64 గాని, తరువాతగాని తహసీలుదారు సంతకముచేసిన సాల్వెన్సీ సర్టిఫికెట్ గాని, గెజిటెడ్ అధికారుచే ఆపెక్షు చేయబడిన పదరు అసలు కాపీగాని టెండరుతో జతపరచి పంపవలెను.

ఇన్‌కమ్‌టాక్సు పెరిఫికేషన్ సర్టిఫికేటు, వేర్వేటాక్సు క్లియరెన్సు సర్టిఫికేట్ విక్రేత ఫారములలో అయా అధికారులనుండి పొంది టెండరుతో జతపరచి పంపవలెను.

డా॥ సి. ఆర్. రాజగోపాలన్,

మానరింటెండెంటు,

గవర్నమెంటు టి. బి. హాస్పటల్, మంగళగిరి

ఇప్పుడు, సొగసైన కొత్త రూపులో!

ఎక్కడ లైఫ్‌బాయ్ వున్నదో అక్కడ ఆరోగ్యము వున్నది

స్వేచ్ఛగా! ఉల్లాసంగా! ఆరోగ్యంగా! వుంటాడు లైఫ్‌బాయ్‌తో స్నానానంతరం. లైఫ్‌బాయ్ మురికిరోగాలు క్రిములను కడిగివేస్తుంది. మిమ్మల్ని శుభ్రంగా హాయిగా ఆరోగ్యంగా, వుంచుతుంది! అందేగాక, లైఫ్‌బాయ్ పైగల కొత్త కాగితపు మూత ఎంత సొగసైనది! పట్టుకొనుటకు వాటమైన కొత్త ఆకారం గలది. మీ కోసమే ఇమ్మంటకుండింది. లైఫ్‌బాయ్ పట్టాను నేడే కొనండి!

హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్

బాధ్యతగల సంపాదకవర్గం: కాళ్ళగుడ్డ రాజగోపాలరావు (అధ్యక్షుడు) పీటుకూరు బలరామమూర్తి, తుమ్మల వెంకటరామయ్య, విశాలాంధ్ర విజ్ఞానసమితి కరస్పాండెంట్, ప్రింటర్, పబ్లిషర్ కాళ్ళగుడ్డ రాజగోపాలరావు, స్వతంత్ర అచ్చు ప్రెస్, విజయవాడ